జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




రంగారెడ్డి | ఆదివారం 23 ఫిబ్రవరి 2025 | సంపుటి : 15 | సంచిక : 175 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from: GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## గంజాయి రహిత రాష్ట్రంగా
# ఏపీని మారుస్తాం

- డీజీపీ హరీష్ కుమార్ గుప్తా
- ఏపీ ప్రభుత్వం గంజాయి రవాణాపై దృష్టి పెట్టిందని
- కోటి 87లక్షల 25 వేల విలువ కలిగిన గంజాయిని ధ్వంసం
- డ్రగ్స్ నివారణపై కొత్తగా ఈగల్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేశాం
- ఇంటర్ స్టేట్ గ్యాంగ్‌లపై నిఘా పెట్టాం

**ప్రజాజ్యోతి గుంటూరు**

గంజాయి రహిత రాష్ట్రంగా ఏపీని మారుస్తామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. ఏపీ ప్రభుత్వం గంజాయి రవాణాపై దృష్టి పెట్టిందని అన్నారు. కృష్ణా జిల్లాలోని 4 సబ్ డివిజన్లలో శనివారం గంజాయిని సీజ్ చేశారు. కోటి 87లక్షల 25 వేల విలువ కలిగిన గంజాయిని ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా మాట్లాడారు. డ్రగ్స్ నివారణపై కొత్తగా ఈగల్ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఇంటర్ స్టేట్ గ్యాంగ్‌లపై నిఘా పెట్టామని అన్నారు. ఒడిస్సా రాష్ట్రం నుంచి గంజాయి రవాణా అవుతుందని తెలిపారు. ఏపీలో గంజాయి సాగు పూర్తిగా నియంత్రణలోకి వచ్చిందని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా - మిగతా3లో

## మిర్చి రైతుల సమస్యలపై
# స్పెషల్ ఫోకస్

- మిర్చి ట్రేడర్స్ తో భేటీ...
- మిర్చి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- వారికి నైతిక స్థైర్యాన్ని ఇవ్వడంలో భాగంగా వర్తకులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం
- రైతులకు ట్రేడర్స్ ఇబ్బందులు కలిగించ వద్దు
- సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుంది




**ప్రజాజ్యోతి విజయవాడ**

అమరావతి, ఫిబ్రవరి 22: మిర్చి రైతులు, యార్డు ట్రేడర్లతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం సమావేశం నిర్వహించారు. మిర్చి రైతుల సమస్యలు, ప్రస్తుత మిర్చి ధరలపై ప్రధానంగా చర్చించనున్నారు. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ, సహచర మార్కెంటింగ్ శాఖ, పశుసంవర్ధక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గురుతు రాజశేఖర్, వ్యవసాయశాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ విజయ సునీత, వ్యవసాయశాఖకు సంబంధించి అధికారులు, ట్రేడర్లు సమావేశానికి హాజరయ్యారు. ముఖ్యంగా మిర్చి ధర గత కొంతకాలంగా తగ్గుతూ వస్తోంది. మిర్చి ధర నిర్ణయించాలని వైఎస్సార్సీపీ అధినేత జగన్ డిమాండ్ చేశారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రితో భేటీ అయి రాష్ట్రంలో మిర్చి రైతుల సమస్యలపై వివరించడం, దానిపై కేంద్రం వెంటనే స్పందించి రాష్ట్రంలో చిల్లి ధర పరిస్థితిపై స్పందించి.. కేంద్రం నుంచి సహాయం అందిస్తామని చెప్పడంతో ఈరోజు గుంటూరు - మిగతా3లో



## 3 రాష్ట్రాల్లో
## మోదీ పర్యటన

- మధ్యప్రదేశ్ బీహార్ అసోం రాష్ట్రాల్లో 23 నుంచి 25 వరకూ ఆయన పర్యటన
- మధ్యప్రదేశ్‌లో బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూషన్‌ను మోదీ శంకుస్థాపన
- 23వ తేదీన ఆయన మధ్యప్రదేశ్ ఛతర్‌పూర్ జిల్లాలో పర్యటిస్తారు.
- ప్రధాని 24వ తేదీ సాయంత్రం 6 గంటలకు గౌహతి చేరుకుంటారు

## గ్రూప్-2 అభ్యర్థుల
## ఆందోళన ఉధృతం..

- సీఎం డౌన్ డౌన్ అంటూ గ్రూప్-2 అభ్యర్థులు నినాదాలు
- రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా రాస్తారోకో
- రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్



## ప్రధాని మోదీ నాయకత్వంలో
## వికసిత భారత్- 2047

- సాకారం చేయటంలో కార్మికులది కీలకపాత్ర
- అన్ని రంగాల్లో ఆత్మనిర్భర్ భారత్ దిశగా శర వేగంగా అడుగులు వేసేందుకు కార్మికుల భాగస్వామ్యం చాలా అవసరం
- కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ




**ప్రజాజ్యోతి భువనేశ్వర్/ న్యూఢిల్లీ**

అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్ లో శనివారం జరిగిన భారతీయ మజ్దూర్ సంఘ్ ప్రతినిధుల (బీఎంఎస్) అనుబంధ పారిశ్రామిక విభాగానికి చెందిన పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ నేషనల్ కాన్ఫెడరేషన్ 15వ త్రైవార్షిక ప్రారంభోత్సవ సమావేశాలలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ - మిగతా3లో



## ఆ విషయంలో
## మాతో ఆటలొద్దు

- కేంద్రానికి కమల్‌హాసన్ వార్నింగ్
- 'తమిళులకు భాష చాలా ముఖ్యమైనది
- మాతో ఈ విషయంలో ఆటలొద్దు
- భాష కోసం ప్రాణాలు కూడా వదిలేశాం
- మా పిల్లలకు కూడా ఏ భాష కావాలో తెలుసు.

## రేపటి గ్రూప్-2 పరీక్ష
# వాయిదా వేయలేం

- ప్రభుత్వ లేఖకు బదులిచ్చిన ఏపీపీఎస్సీ
- ఏపీలో రేపు గ్రూప్-2 మెయిన్స్
- వాయిదా వేయాలంటున్న అభ్యర్థులు
- ఏపీపీఎస్సీకి లేఖ రాసిన రాష్ట్ర ప్రభుత్వం
- రేపటి పరీక్ష యథాతథంగా నిర్వహిస్తున్నామన్న ఏపీపీఎస్సీ




**ప్రజాజ్యోతి అమరావతి**

రాష్ట్రంలో రేపు (ఫిబ్రవరి 23) జరగాల్సిన గ్రూప్-2 మెయిన్స్ పరీక్షను అభ్యర్థుల ఆందోళలను దృష్టిలో ఉంచుకుని వాయిదా వేయాలని ఏపీ ప్రభుత్వం రాసిన లేఖకు ఏపీపీఎస్సీ బదులిచ్చింది. రేపటి పరీక్షను వాయిదా వేయలేమని స్పష్టం చేసింది. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున, గ్రాడ్యుయేట్లకు ప్రయోజనం కల్పించే నిర్ణయాలు తీసుకోలేమని ఏపీపీఎస్సీ స్పష్టం చేసింది. అందుకే రేపు జరగాల్సిన పరీక్షను షెడ్యూల్ ప్రకారమే యథాతథంగా నిర్వహిస్తున్నట్లు తెలిపింది. 2023లో గ్రూప్-2 పరీక్షల కోసం విడుదల చేసిన నోటిఫికేషన్ - మిగతా3లో

## ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలకు రంగం సిద్ధం

- ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలిసారి అసెంబ్లీ సమావేశం
- 25వ తేదీన లెఫ్టినెంట్ గవర్నర్ అసెంబ్లీలో ప్రసంగం
- ఇక 27వ తేదీ గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం చర్చ



## ప్రధాని మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2 గా
# ఆర్బీబీ మాజీ గవర్నర్

- ప్రధాని మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ2గా నియమించడానికి క్యాబినెట్ కమిటీ ఆమోద ముద్ర
- తాతా ఉత్తర్వులు ప్రకారం ప్రధాని మోదీ పదవీకాలంతో సమానంగా లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ శక్తికాంత్ దాస్ ఈ పదవిలో కొనసాగనున్నారు
- భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గవర్నర్‌గా సేవలందించిన శక్తికాంత్ దాస్..



# 3 రాష్ట్రాల్లో మోదీ పర్యటన

**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మూడు రోజుల పర్యటన ఆదివారం మొదలవుతుంది. మధ్యప్రదేశ్ బీహార్ అసోం రాష్ట్రాల్లో 23 నుంచి 25 వరకూ ఆయన పర్యటన సాగుతుంది. మధ్యప్రదేశ్‌లో బాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూషన్‌ను మోదీ శంకుస్థాపన చేస్తారు. ఇన్వెస్టర్స్ సమ్మిట్‌ను సోమవారంనాడు ప్రారంభిస్తారు. అసోంలో జుమోయిర్ బినాందిని కార్యక్రమంలో పాల్గొంటారు. అసోంలో టీ పరిశ్రమ, పారిశ్రామికీకరణ జరిగి 200 ఏళ్లు అయిన సందర్భంగా ఈ ఈవెంట్ నిర్వహిస్తున్నారు.

మధ్యప్రదేశ్‌లో..

పీఎం పర్యటన వివరాల ప్రకారం, 23వ తేదీన ఆయన మధ్యప్రదేశ్‌లి ఛాతర్‌పూర్ జిల్లాలో పర్యటిస్తారు. మధ్యహ్నాం 2 గంటలకు బాగేశ్వర్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌కు శంకుస్థాపన చేస్తారు. 24వ తేదీ ఉదయం 10 గంటలకు భోపాల్‌లో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌ను



ప్రారంభిస్తారు. 60 దేశాలకు చెందిన ప్రతినిధులు, వివిధ అంతర్జాతీయ సంస్థలకు సంబంధించిన అధికారులు, ఇండియాకు చెందిన 300 మందికి పైగా ప్రముఖ పారిశ్రామిక నేతలు తదితరులు ఈ సమ్మిట్‌లో పాల్గొంటారు.

**బీహార్‌లో...**

ప్రధాని 24వతేదీ ఉదయం 2.15 గంటలకు బీహార్‌లోని భాగల్‌పూర్ చేరుకుంటారు. పీఎం కిసాన్ స్కీమ్ 19వ ఇన్‌స్టాల్‌మెంట్‌ను విడుదల చేస్తారు. పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించడం, జాతికి అంకితం చేయడం చేస్తారు.

**అసోంలో..**

ప్రధాని 24వ తేదీ సాయంత్రం 6 గంటలకు గౌహతి చేరుకుంటారు. మెగా ఝుమోయిర్ 2025 ప్రోగ్రాంలో పాల్గొంటారు. 25వతేదీ ఉదయం 10.45 గంటలకు గౌహతిలో జరిగే అడ్వాంటేజ్ అసోం 2.0 ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమ్మిట్ 2025లో పాల్గొంటారు. ఈ సదస్సులో వివిధ అంతర్జాతీయ సంస్థలు, గ్లోబల్ లీడర్లు, పెట్టుబడిదారులు, విధాననిర్ణేతలు, పరిశ్రమ నిపుణులు, స్టార్టప్స్, విద్యార్థులు తదితరులు పాల్గొంటారు.

# ఆ విషయంలో మాతో ఆటలొద్దు

చెన్నై:తమిళులు భాష కోసం ప్రాణాలు వదిలారని, ఈ విషయంలో తమతో ఆటలొద్దని ప్రముఖ నటుడు మక్కల్ నీది మయ్యమ్ (ఎంఎన్ఎమ్) అధినేత కమల్‌హాసన్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎమ్ఎన్ఎమ్ పార్టీ 8వ వ్యవస్థాపక దినం సందర్భంగా కమలహాసన్ మాట్లాడారు. 'తమిళులకు భాష చాలా ముఖ్యమైనది. మాతో ఈ విషయంలో ఆటలొద్దు.భాష కోసం ప్రాణాలు కూడా వదిలేశాం.మా పిల్లలకు కూడా ఏ భాష కావాలో తెలుసు.ఏ భాష కావాలో ఎంపిక చేసుకునే జ్ఞానం వారికి ఉంది'అని పరోక్షంగా కేంద్రం తీసుకువచ్చిన నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ(ఎన్ఈపీ)ని ఉద్దేశించి కమల్ వ్యాఖ్యానించారు. తమిళనాడులో రెండు భాషల విధానం అమలులో ఉండగా



ఎన్ఈపీ కింద హిందీతో కలిపి మూడు భాషల విధానాన్ని అమలు చేయాలని కేంద్రం భావిస్తోంది. దీనిని అధికార డీఎంకే తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.ఎన్ఈపీ అమలు చేయకపోతే తమిళనాడుకు రావాల్సిన రూ.2152 కోట్ల సమగ్రశిక్షాఅభియాన్ నిధులు నిలిపివేస్తామని కేంద్ర మంత్రి ధర్మేంద్రప్రదాన్ ఇప్పటికే హెచ్చరించారు. ప్రదాన్ చేసిన వ్యాఖ్యలపై ఆందోళన వ్యక్తం చేస్తూ సీఎం స్టాలిన్ ఇప్పటికే ప్రధాని మోదీకి లేఖ కూడా రాశారు. ఈ లేఖపై ప్రదాన్ తిరిగి స్పందించారు. తమిళనాడు ప్రభుత్వం రాజకీయాలు వదిలేసి విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆలోచించాలని సూచించారు. ఈ విషయమై తాజాగా ప్రధాని మోదీ కూడా పరోక్షంగా స్పందించారు. దేశంలో భాషల పట్ల శత్రుత్వం సృష్టించొద్దని కోరారు.

# మళ్లీ దడ పుట్టిస్తున్న చైనా

**బీజింగ్ :** చైనా రూపొదించిన రోబో డాగ్, డ్రోన్ మధ్య పోరాట వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఇప్పుడు చైనా సైన్యం చేసిన విన్యాసాలు దానికి మరింత ఊతం ఇచ్చాయి. గురువారం(ఫిబ్రవరి20) చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (ఖఒం) న్యూక్లియర్, బయోలాజికల్ అండ్ కెమికల్ డిఫెన్స్ డ్రిల్‌లో లు, రోబోటిక్ డాగ్‌లను ప్రదర్శించారు. చైనా ఇప్పుడు ఇలాంటి రోబోటిక్ కుక్కలపై దృష్టి సారించింది. రక్షణ రంగంలో ముందుకు సాగడంతో పాటు సైన్యాన్ని బలోపేతం చేసే దిశగా దీనిని ఒక పెద్ద అడుగుగా అభివర్ణిస్తున్నారు.రోబోటిక్ డాగ్‌లు శత్రువులను ఎదుర్కోవడానికి వ్యూహాన్ని మెరుగుపరుస్తాయి. సైనికుల బలిదాన ప్రమాదాన్ని తగ్గిస్తాయి. గత సంవత్సరం కూడా, చైనా తన సైన్యంలో భాగమైన రోబోటిక్ కుక్క లక్షణాలను పరిచయం చేసింది. అవి ఎలా పనిచేస్తాయో తెలుసా, చైనీయులకు ఎన్ని రకాల రోబోటిక్ కుక్కలు ఉన్నాయి, చైనా, కంబోడియా మధ్య ఉమ్మడి సైనిక విన్యాసాల వీడియో విడుదలైంది. రోబో డాగ్ సామర్థ్యాలను వీడియోలో చూపించారు. సరళంగా చెప్పాలంటే, శత్రువుల ఇళ్లలోకి ప్రవేశించి వారిపై దాడి చేయగల సైనికులకు ప్రత్యామ్నాయంగా రోబోట్ కుక్కలను తయారు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. నష్టం జరిగితే తక్కువగా ఉంటుంది. చైనా ఇప్పుడు టెక్నాలజీ సహాయంతో తన సైన్యాన్ని బలోపేతం చేసుకుంటోంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన మానవరహిత వైమానిక వాహనాలు, రోబోట్ కుక్కలు దీనికి ఉదాహరణలు.చైనా రోబో కుక్కలు నడవగలవు. పరుగెత్తవచ్చు. దూకవచ్చు, అడుగడుగునా అడుగులు వేయవచ్చు. అవసరమైనప్పుడు దూకవచ్చు కూడా. అవి అస్సాల్ట్ రైఫిళ్లను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తారు. చైనా సైన్యంలో రెండు రకాల రోబో కుక్కలు ఉన్నాయి. మొదటి కుక్క మరింత శక్తివంతమైనది. దీనికి అస్సాల్ట్ రైఫిల్



అమర్చారు. 50 కిలోల బరువున్న ఈ కుక్క తన లక్ష్యాన్ని ట్రాక్ చేస్తున్నప్పుడు తన దిశను కూడా మార్చుకుంటుంది. దాని లక్ష్యం దాని స్థానాన్ని మారుస్తుందని అనుకుందాం. అప్పుడు అది తన స్థానాన్ని మార్చుకుంటూనే తన లక్ష్యాన్ని గురి చూస్తుంది. రెండవ రోబో కుక్క బరువు 15 కిలోలు. దీనిని శత్రువుపై నిఘా పెట్టడానికి, కొన్ని నిర్దిష్ట విషయాలను గుర్తించడానికి ఉపయోగించవచ్చు.ఈ రోబోటిక్ కుక్కలను చైనీస్ స్టార్టప్ కంపెనీ యూనిట్రీ రోబోటిక్స్ అభివృద్ధి చేసిందని అనేక మీడియా నివేదికలలో పేర్కొన్నారు. అయితే, ఆ కంపెనీ దానిని చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి సరఫరా చేయడానికి నిరాకరించింది. ఈ రోబోటిక్ కుక్కలను ఎక్కడి నుండి తీసుకువస్తున్నారో చైనా సైన్యం కూడా స్పష్టం చేయలేదు.గత సంవత్సరం గోల్డెన్ డ్రాగన్ 2024 వ్యాయామంలో కూడా వీటిని ప్రదర్శించారు. ఈ సైనిక విన్యాసాలను చైనా, కంబోడియా సంయుక్తంగా 2024 మే 16 నుండి 30 వరకు నిర్వహించాయి. ఈ శిక్షణలో, చైనా సైన్యం తన బలాన్ని ప్రదర్శించింది. భూమిపై, ఆకాశంలో తన ఆధునిక ఆయుధాలను మోహరించింది. ఇప్పుడు మరోసారి చైనా రోబోటిక్ కుక్క వార్తల్లో నిలిచింది. గత నెలలో వైరల్ అయిన ఒక వీడియోలో, కుక్క డ్రోన్‌ను లక్ష్యంగా చేసుకుని దాడి చేస్తున్నట్లు కనిపించింది. ఈ వీడియోపై నెటిజన్లు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు.

# లౌడ్ స్పీకర్ బ్యాన్ చేశారని..

ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో లౌడ్ స్పీకర్‌లను బ్యాన్ చేస్తూ స్థానిక అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఒక మౌలానా(మత పెద్ద) మసీదుపైకి ఎక్కి పెద్దగా అరుస్తూ, ముస్లిం సోదరులంతా నమాజ్‌కు రావాలని పిలుపునిచ్చారు. షాహీ జామా మసీదుపై జరిగిన ఈ ఉదంతానికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. కోర్టు తీర్పు అనంతరం సంభాల్‌లోని అన్ని ప్రార్థనా ?స్థలాలు, మత ప్రదేశాలలో లౌడ్ స్పీకర్ల వినియోగాన్ని అధికారులు నిషేధించారు. అయితే ఇప్పుడు వీటిని ఉల్లంఘించినందున పోలీసులు ఆ మసీదుకు చెందిన ముగ్గురు మతపెద్దలపై కేసు నమోదు చేశారు. సంభాల్‌లోని షాహీ జామా ఇమామ్ మసీదు గత కొన్నాళ్లుగా వివాదాల్లో ఉంది. ఈ మసీదు ఉన్న ప్రాంతంలో గతంలో కల్కి ఆలయం ఉండేందని ఒక న్యాయవాది కోర్టులో దావా వేశారు. ఈ నేపథ్యంలో స్థానిక కోర్టు ఈ మసీదు సర్వేకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ సర్వే రెండవ రోజున పెద్దసంఖ్యలో జనం మసీదు దగ్గరకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులకు జనానికి మధ్య వాగ్వాదం జరిగింది. పరిస్థితులను చక్కదిద్దేందుకు పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో నలుగురు మృతిచెందారు. 20 మంది పోలీసులతో పాటు పలువురు గాయపడ్డారు. నాటి నుంచి ఈ వివాదం రగులుతూనే ఉంది. ఇదే సమయంలో స్థానిక పరిపాలనా యంత్రాంగం అల్లర్లకు పాల్పడినవారిపై చర్యలు పట్టింది. సమాజ్‌వాదీ ఎంపీ బార్క్ కూడా ఈ వివాదాల్లో చిక్కుకున్నారు. ఇదిలావుండగా అక్రమ విద్యుత్ కనెక్షన్‌లను తొలగించేందుకు వెళ్ళిన



బృందం ఒక పురాతన ఆలయాన్ని కూడా కనుగొంది. ఆలయం చుట్టూ ఒక బావిని కూడా వారు చూశారు. దీని తరువాత సంభాల్‌లో అక్రమ నిర్మాణాల కూల్చివేత మొదలయ్యింది. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ జియావుర్ రెహమాన్ బార్క్ ఇంట్లో కొంత భాగం అక్రమ నిర్మాణం పరిధిలోకి వచ్చింది. దీంతో ఎంపీ ఇంటి మెట్లను సంబంధిత అధికారులు తొలగించారు.

## ప్రధాని మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2 గా ఆర్బీబీ మాజీ గవర్నర్



**న్యూఢిల్లీ:** ప్రధాని నరేంద్ర మోదీ ప్రిన్సిపల్ సెక్రటరీ-2గా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) మాజీ గవర్నర్ శక్తికాంత్ దాస్ నియమితులయ్యారు. శక్తికాంత్ దాస్.. ప్రధాని మోదీ ప్రిన్సిపల్ సెకట్రరీ2గా నియమించడానికి క్యాబినెట్ కమిటీ ఆమోద ముద్ర వేసింది., ఈ మేరకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ ట్రైనింగ్ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. తాతా ఉత్తర్వులు ప్రకారం ప్రధాని మోదీ పదవీకాలంతో సమానంగా లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకూ శక్తికాంత్ దాస్ ఈ పదవిలో కొనసాగనున్నారు. అయితే పికె మిశ్రా సెప్టెంబర్ 11, 2019 నుండి ప్రధానమంత్రికి ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్నారు. భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గవర్నర్ గా సేవలందించిన శక్తికాంత్ దాస్.. గతేడాది డిసెంబర్ రెండో వారంలో తన పదవికి వీడ్కోలు పలికారు.2018 నుంచి ఆయన ఆర్బీఐ గవర్నర్ గా ఉన్నారు. ఆర్బీఐ గవర్నర్ గా ఉర్జిత్ పటేల్ హఠాత్తుగా వైదొలిన క్రమంలో ఆ బాధ్యతల్ని శక్తికాంత్ దాస్ చేపట్టారు. 1980 తమిళనాడు క్యాడర్ కు ఐఏఎస్ అధికారి అయిన శక్తికాంత్ దాస్.. ఢిల్లీ సెయింట్ స్టెఫెన్స్ కాలేజ్ నుంచి మాస్టర్ డిగ్రీ చేశారు. అనంతరం బర్మింగమ్ యూనివర్శిటీ నుంచి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో పీజీ పూర్తి చేశారు. 2016లో మోదీ ప్రభుత్వం ' పెద్ద నోట్ల రద్దు' చేస్తూ నిర్ణయం తీసుకున్న సందర్భంలో ఆయన ఎకానామిక్ అఫైర్స్ సెక్రటరీగా ఉన్నారు.

## విరిగిన సీట్లో మంత్రి ప్రయాణంపై ఏఐని వివరణ కోరిన డీజీసీఏ



**న్యూఢిల్లీ:** భోపాల్ నుంచి ఢిల్లీకి ప్రయాణంలో తనకు విరిగిపోయిన సీటు కేటాయించారంటూ ఎయిర్ ఇండియా నిర్వాకంపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఆగ్రహం వ్యక్తం చేయడంపై సివిల్ ఏవియేషన్ రెగ్యులేటర్ డీజీసీఏ తక్షణ చర్యలకు దిగింది. వెంటనే వివరణ ఇవ్వాలని ఎయిరిండియాను ఆదేశించింది. దీనికిముందు, ఎయిరిండియా విమానంలో తనకు ఎదురైన అనుభవంపై సోషల్ మీడియాలో శివరాజ్ సింగ్ చౌహాన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తి డబ్బులు తీసుకుని అరకొర సౌకర్యాలు కల్పించడం ప్రయాణికులను మోసగించడమేనని అన్నారు. ఎయిరిండియా నిర్వహణ టాటా గ్రూప్ తీసుకున్న తర్వాత సేవలు మెరుగుపడాతాయని అనుకున్నానని, కానీ ఇది తన అపోహేనని అర్థమైందని అసహనం వ్యక్తం చేశారు. విమానం ఎక్కగానే తన సీటు విరిగి ఉండటం చూసి ఆశ్చర్యపోయానని అన్నారు. మరి కొన్ని సీట్లు కూడా సరిగా లేవని సిబ్బంది చెప్పారని, కొందరు తమ సీట్లలో కూర్చోవాలని ఆఫర్ చేశారని చెప్పారు. అయితే వారిని ఇబ్బంది పెట్టడం ఇష్టంలేక విరిగిపోయిన సీటులోనే గంటన్నర ప్రయాణం చేశామని వివరించారు. కేంద్ర మంత్రి ట్వీట్‌పై ఎయిర్‌లైన్స్ వెంటనే స్పందించింది. మంత్రికి కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు చెప్పింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరక్కుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపింది.

**రామ్మోహన్ నాయుడు స్పందన**

ఈ ఘటనపై పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు నాయుడు స్పందించారు. ఈ విషయమై ఎయిరిండియతో మాట్లాడామని, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించామని చెప్పారు. మావైపు నుంచి డీజీసీఏ సైతం తగిన చర్యలు తీసుకుంటోందన్నారు. మంత్రి శివరాజ్ సింగ్‌తో వ్యక్తిగతంగై మాట్లాడినట్టు చెప్పారు.

## ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలకు రంగం సిద్ధం..



**ఢిల్లీ:** ఢిల్లీ రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలిసారి అసెంబ్లీ సమావేశం కానుంది. ఈ నెల 24వ తేదీన అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఫిబ్రవరి 24,25,27 వ తేదీల్లో ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు జరుగనున్నాయి. 24వ తేదీన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారంతో పాటు, అదే తేదీ మధ్యాహ్నాం 2 గంటలకు స్పీకర్ ఎన్నిక జరుగనుంది. 25వ తేదీన లెఫ్టినెంట్ గవర్నర్ అసెంబ్లీలో ప్రసంగం ఉటుంది. ఇక 27వ తేదీ గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానం చర్చ జరుగనుంది. మరొకవైపు 25వ తేదీన ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ప్రభుత్వంలో పెండింగ్ లో ఉంచిన కాగ్ రిపోర్ట్ ను సైతం అసెంబ్లీలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది. 25, 27 తేదీల్లో కాగ్ రిపోర్ట్ పై చర్చించే అవకాశాలు కనబడుతున్నాయి. తాము అసెంబ్లీ తొలి సెషన్ లోనే కాగ్ రిపోర్ట్ ను అసెంబ్లీలో ప్రవేశపెడతామని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా ఇప్పటికే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కాగ్ రిపోర్ట్ ను అసెంబ్లీలో ప్రవేశపెట్టే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వ నిధులను గత పాలకు దుర్వినియోగం చేశారని, ఎక్సైజ్ పాలసీలో అవతవకలు జరిగాయని కాగ్ నివేదిక పేర్కొన్న తరుణంలో దానికి ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో ప్రతిపక్ష హోదాలో ఉన్న బీజేపీ.. కాగ్ నివేదికపై పదే పదే పట్టుబట్టింది. కానీ అది చివరకు అసెంబ్లీకి రాలేదు. దాంతో ప్రస్తుత బీజేపీ సర్కారు కాగ్ నివేదికను అసెంబ్లీ సాక్షిగా బహిర్గతం చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

# ప్రధాని మోదీ నాయకత్వంలో వికసిత భారత్- 2047

-మొదటిపేజీ తరువాయి

మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ కార్మికుల ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు వేసేందుకు ఈ - శ్రమ్ పోర్టల్ ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చి చేపట్టిన అవగాహన కార్యక్రమాలతో ఇప్పటి వరకు 30 కోట్ల మంది కార్మికులు తమ పేర్లను నమోదు చేసుకున్నారని అన్నారు. 70 ఏళ్లుగా శ్రామిక, కార్మికుల పక్షాన నిలబడుతూ వారి కోసం పనిచేస్తున్న ప్రపంచంలోనే అతిపెద్ద కార్మిక సంస్థ భారతీయ మజ్దూర్ సంఘ్ అని, బీఎంఎస్ వ్యవస్థాపకులు, ప్రచారక్ శ్రీ దత్తోపంత్ ను స్మరించుకున్నారు. భారత ప్రధాని మోదీ నాయకత్వంలో వికసిత భారత్ - 2047 కలను సాకారం చేసేలా అన్ని రంగాల్లో దేశాన్ని ఆత్మ నిర్భర్ భారత్ దిశగా శర వేగంగా అడుగులు వేసేందుకు కార్మికుల భాగస్వామ్యం అవసరమని అన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం నారీ శక్తిని బలోపేతం చేసేలా, ప్రసూతి చట్టాన్ని సవరించి, సెలవులను 12 వారాల నుంచి 20 వారాలకు పెంచినట్టు తెలిపారు. అలాగే కనీస వేతనాన్ని 10 వేల నుంచి 21 వేలకు పెంచి కార్మికులకు అండగా నిలిచామని, ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలను 12 వేల నుంచి 18 వేలకు పెంచామని అన్నారు. ఉద్యోగుల పెన్షన్ పథకాన్ని సవరించి కనీస పెన్షన్ నెలకు వెయ్యి రూపాయలకు, గ్రాట్యుటీ మొత్తాన్ని 2018 నుంచి 10 లక్షల నుంచి 20 లక్షలకు పెంచినట్టు శ్రీనివాస వర్మ తెలిపారు. ఈఎస్ఐ చందాదారులకు మరణ బీమా కవరేజ్ గరిష్ట పరిమితిని 3.6 లక్షల నుంచి 6 లక్షలకి పెంచి వారికి ప్రయోజనం చేకూర్చామని, అసంఘటిత రంగ కార్మికులకు ఈఎస్ఐ




ప్రయోజనాలను విస్తరింపజేశామని అన్నారు. మొన్నటి బడ్జెట్లో స్విగ్గి, జామోటోలో పని చేసే కార్మికులు కూడా ఈ - శ్రమ్ పోర్టల్లో నమోదు చేసుకునే అవకాశం కల్పించిన ఘనత తమకే దక్కిందని అన్నారు. మోదీ నిర్ణయంతో కోటి మందికి ప్రయోజనం చేకూరుతోందని అన్నారు. రానున్న రోజుల్లో కార్మికుల సంక్షేమానికి మరిన్ని సంస్కరణలు తీసుకొస్తామని, మజ్దూర్ సంఘ్ ప్రతినిధులు ఈ సమావేశం ద్వారా తమ దృష్టికి తీసుకువచ్చే తీర్మానాలను అధికారులతో స్టడీ చేసి సాధ్యమైనంత త్వరగా అమలు చేసేందుకు కృషి చేస్తానని, కార్మికులు తమ హక్కులతో పాటు బాధ్యతలను కూడా నెరవేర్చాలని కేంద్ర మంత్రి వర్మ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఆలిండియా బీఎంఎస్ ప్రెసిడెంట్ హరన్మయ్ పాండ్యా జీ, ఆల్ ఇండియా బీఎంఎస్ ప్రభారి పిఎస్ఈఎన్ఎస్ ఎస్.మల్లేశం జీ, ఆల్ ఇండియా బీఎంఎస్ కార్యదర్శి రామ్‌నాథ్ గణేశా జీ, పెద్ద సంఖ్యలో మజ్దూర్ సంఘ్ ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మిర్చి రైతుల సమస్యలపై స్పెషల్ ఫోకస్

-మొదటిపేజీ తరువాయి

మిర్చి యార్డు ట్రేడర్లు, మిర్రి కొనుగోలు చేసే వర్తకులతో సీఎం కీలక సమావేశం నిర్వహించారు.

ఏపీ నుంచి మిర్చి ఎగుమతి అయ్యే శ్రీలంక, మలేషియా, చైనా దేశాల్లో కూడా మిర్చిని సొంతంగా పండించడంతో మిర్చి ధర తగ్గిందని భావించినప్పటికీ అక్కడ పంట సరిగ్గా రాకపోవడంతో రానున్న రోజుల్లో మిర్చి ధర భారీగా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయాలన్నింటినీ ట్రేడర్స్‌కు వివరించడంతో పాటు, రైతులకు ట్రేడర్స్ ఇబ్బందులు కలిగించ వద్దని, సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తుందని సీఎం చెప్పనున్నట్లు తెలిస్తోంది. అయితే మిర్చి ధర నిర్ణయిస్తే ఆ ధరకే కొంటామని ట్రేడర్లు చెప్పే అవకాశం ఉన్నందున రైతులు నష్టపోకుండా ప్రభుత్వం అన్ని వైపుల నుంచి చర్యలు తీసుకుంటోంది. అటు ముఖ్యమంత్రి స్వయంగా ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వంతో చర్చించారు. అలాగే ఈరోజు ట్రేడర్లతో కూడా సీఎం భేటీ అవడంతో మిర్చి ధరల విషయంలో ఎటువంటి హెచ్చుతగ్గులు లేకుండా చూసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందని భావించవచ్చు.

ఏడాది రెండు లక్షల ఎకరాల వరకు కూడా మిర్చి పంటను తగ్గించి ప్రత్యామ్నాయ పంటలను వేశారు రైతులు. ఆ కొరత ఉన్నప్పటికీ గత ఏడాది నుంచి గోడౌన్‌లో ఉన్న మిర్చి అంతా కూడా అమ్ముడుపోయిన పరిస్థితి. ఏరోజు మిర్చి ఆరోజు కొనుగోలు జరుగుతోందని, మిర్చి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారికి నైతిక స్థైర్యాన్ని ఇవ్వడంలో భాగంగా వర్తకులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం నిర్వహించినట్లు సమాచారం.

చర్చల తర్వాత మార్కెట్ ధర-సాగు ఖర్చుకు మధ్య తేడాను మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం చెల్లించేందుకు కేంద్రం అంగీకరించింది. ఈ స్కీంలో సేకరించే సరుకు గరిష్ఠ పరిమితిని.. 25శాతం నుంచి 75 శాతం పెంచేందుకు ఒకే చెప్పింది. మిర్చిసాగు వ్యయాన్ని ఐకార్ నిర్ణయించిన 10వేల ధర స్థానంలో.. ఏపీ సర్కార్ ఖరారు చేసిన 11వేల 600ని పరిగణనలోకి తీసుకునేందుకు కేంద్రం సిద్ధమైంది. ఎగుమతులకు ఉన్న అడ్డంకులను తొలగించడంపై కేంద్రం ఫోకస్ చేసింది. ఢిల్లీ పర్యటనలో చంద్రబాబు చేసిన కీలక ప్రతిపాదనలకు స్పందించింది కేంద్ర ప్రభుత్వం. వ్యవసాయ మంత్రి చౌహాన్.. మిర్చి సమీక్షా సమావేశం ఏర్పాటు చేసి.. పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఏపీలో మిర్చి ధరలు, మిర్చి రైతుల సమస్యపై కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్ కి విన్నవించారు. మిర్చి ధర పెంపుతో పాటు ఎగుమతుల విషయంలోనూ సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. దీంతో శుక్రవారం నాడు శివరాజ్ సింగ్ మిర్చిపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మార్కెట్ ఇంటర్వర్షన్ స్కీమ్ కింద మిర్చి రైతులను ఆదుకునే విషయంపై నివేదిక ఇవ్వాలని అధికారులను కోరారు.. కేంద్ర వ్యవసాయ మంత్రి చౌహాన్. దీంతో పాటు.. కనీస మద్దతు ధరపై కీలక నిర్ణయం తీసుకున్నట్టుగా తెలుస్తోంది. ఏపీలో మిర్చి ధరల పతనంపై మాజీ సీఎం జగన్ కూటమి ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు చేశారు. తమ హయాంలో ఉన్న ధరలు.. ఈ ప్రభుత్వ హయాంలో ఉన్న ధరలకు తేడా వివరించారు. ప్రస్తుత ముఖ్యమంత్రి మిర్చి రైతులకు తగిన న్యాయం చేయడాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. గుంటూరు మిర్చియార్డులో జగన్ రైతులను పరామర్శించిన సంగతి తెలిసిందే. అంతే కాదు.. ఇటు సీఎం చంద్రబాబుకే కాదు అటు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కి లేఖ రాశారు. మిర్చి ధరల విషయమై.. ఏపీ సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి కి విన్నవించడంతో.. చౌహాన్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ దిశగా తక్షణ చర్యలు, పరిష్కార మార్గాలు కనుగొనాలని ఉన్నతాధికారులకు ఆదేశించారు. ఈ సమీక్షలో ఏపీ నుంచి కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. మిర్చికి 11 వేల 600 రూపాయలకు పైగా ధర ఇవ్వాలని కోరినట్టు చెప్పారు రామ్మోహన్ నాయుడు.

ధరల పెరుగుదల పైనే కాదు.. మిర్చి ఎగుమతులపైనా చర్చించామన్నారు కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు. ఎగుమతి దారులతో మాట్లాడి సరైన నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి తమకు భరోసా ఇచ్చారని అన్నారు రామ్మోహన్. ధరలు, ఎగుమతులే కాకుండా.. ఏపీ సీఎం చంద్రబాబు కేంద్రానికి మరికొన్ని ప్రతిపాదనలు కూడా చేశారు. మార్కెట్ ఇంటర్వర్షన్ స్కీమ్ కింద.. కేంద్ర ప్రభుత్వం 25 శాతం పంట కొనుగోలు సీలింగ్ తొలిగించి. సాధ్యమైనంత ఎక్కువ పంట కొనుగోలు చేయాలని సూచించారు. అంతే కాదు ఐసీఏఆర్ నిర్ణయించిన మిర్చి ధరలు ఏపీ రైతుల సాగు వ్యయాన్ని పరిగణలోకి తీసుకోకుండా నిర్ణయించినట్టు కనిపిస్తోంది కాబట్టి.. వాటిని సరిదిద్దాలని సూచించారు. మిర్చి కొనుగోలు వ్యయాన్ని కేంద్ర, రాష్ట్రాలు ఎలా పంచుకోవాలో తగిన ఆలోచన చేయాలని కూడా కోరారు. బాబు చేసిన ఈ ప్రతిపాదనలపై సమీక్ష చేసి.. రైతులకు మేలు చేసేలా నిర్ణయం తీసుకోవాలని అధికారులకు సూచించారు కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్.

# లగడపాటి దారిలో కేశినేని నాని, కాకపోతే చిన్న ట్విస్ట్

**విజయవాడ :** బెజవాడలో రాజకీయ నేతలు ఓడిపోతే రాజకీయాలకు దూరమైనట్టేనా? కాంగ్రెస్ మాజీ ఎంపీ లగడపాటి దారిలోనే కేశినేని నాని నడుస్తున్నారా? కేశినేని నాని కామెంట్స్ వెనుక అసలేం జరుగుతోంది? నాని చూపంతా కమలంపై పడిందా? పదవి లేకపోయినా.. ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎందుకన్నారు? ఇదే చర్చ ఏపీ రాజకీయాల్లో సాగుతోంది. విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని తిరిగి రాజకీయాల్లో యాక్టివ్ అవుతున్నట్లు కనిపిస్తోంది. విజయవాడ పార్లమెంట్ సెగ్మెంట్‌లో తిరువూరు, నందిగామ, మైలవరం ప్రాంతాల్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల కోసం ఇప్పటి నుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకున్నట్లు ఓ టాక్ నడుస్తోంది. తాను బరిలోకి దిగుతానని సన్నిహితుల వద్ద ఆయన చెప్పినట్టు ఓ ఫీలర్ బెడవాడ పొలిటికల్ సర్కిల్స్ లో హంగామా చేస్తోంది. ఆయన ఏ పార్టీ వైపు వెళ్తారు అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. చిరంజీవి పెట్టిన ప్రజారాజ్యం పార్టీతో రాజకీయాల్లోకి వచ్చారు కేశినేని నాని. కొద్దిరోజుల తర్వాత ఆ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. కొత్త పార్టీ కంటే పాత పార్టీలే బెటరని భావించారు. ఆ తర్వాత టీడీపీలోకి ఎంట్రీ ఇచ్చారు. 2014, 19 ఎన్నికల్లో టీడీపీ నుంచి ఎంపీగా గెలిచారు. తన జిల్లాకు చెయాల్సిన పనులు చేపట్టారు. కాకపోతే రెండుసార్లు ఎంపీగా గెలవడంతో తనకు తిరుగులేదని భావించారు. ఆ తర్వాత పార్టీకి వ్యతిరేకంగా గళం వినిపించారు. గత ఎన్నికల ముందు వైసీపీ తీర్థం పుచ్చుకున్న ఆయన, తన తమ్ముడు శివనాథ్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఆనాటి నుంచి రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. లేటెస్ట్‌గా నందిగామలో జరిగిన ఓ కార్యక్రమంలో మాజీ ఎంపీ కేశినేని నాని పాల్గొన్నారు. తాను రాజకీయాల నుంచి తప్పుకున్నానని, కాకపోతే ప్రజా సేవ మాత్రం వీడలేదన్నది ఆయన మాట. పదవిలో లేకపోయినా ప్రజలకు నిత్యం అందుబాటులోనే ఉంటానని తన మనసులోని మాట బయటపెట్టారు. గడిచిన పదేళ్లు ఎవరి దగ్గర కప్పు టీ కూడా తాగకుండా పని చేశానని తన గురించి కాసింత మంచి మాటలు చెప్పుకొచ్చారు. ప్రస్తుతం కేశినేని నాని చూపు బీజేపీపై పడింది. ఎంపీగా ఉన్న పదేళ్ల కాలంలో బీజేపీ నేతలతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. ఈ సంబంధాలను ఉపయోగించుకుని కాషాయం పార్టీలో చేరాలని భావిస్తున్నట్లు నాని అనుచరుల మాట. మరోవైపు ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరితో ఆయన ఇప్పటికే మంతనాలు చేసినట్టు తెలుస్తోంది. ఈ విషయమై పార్టీ హైకమాండ్ తో ఆయన చర్చలు జరుపుతున్నట్లు




తెలుస్తోంది. కూతురు శ్వేతకు రాజకీయ భవిష్యత్తు ఇవ్వడం కోసం ఆయన బీజేపీని ఎంచుకున్నట్లు వార్తలు లేకపోలేదు. కేశినేని నాని చేరికను టీడీపీ అంగీకరిస్తుందా? అనేది ఇక్కడ ఆసక్తికరమైన విషయం. ఒకవేళ కేశినేని నాని బీజేపీ తీర్థం పుచ్చుకుంటే విజయవాడ రాజకీయాలు మరింత ఆసక్తికరంగా మారే అవకాశాలున్నాయి. ఒక్కసారి విజయవాడ ఎంపీ నియోజకవర్గం విషయానికొస్తే.. విజయవాడలో కంటిన్యూగా రెండుసార్లు ఎంపీగా గెలిచినవారు ఆ తర్వాత రాజకీయాలకు దూరమైన సందర్భాలు ఉన్నాయి. గతంలో ఉపేంద్ర రెండుసార్లు (1996, 1998) కాంగ్రెస్ ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత రాజకీయాలకు దూరమయ్యారు. మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ కూడా అంతే. 2004, 2009 ఎన్నికల్లో ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత ఆయన గుడ్ బై చెప్పేశారు. ఇప్పుడు మాజీ ఎంపీ కేశినేని నాని వంతైంది. ఆయన కూడా 2014, 2019 ఎన్నికల్లో ఎంపీగా గెలిచి పార్లమెంటులో అడుగుపెట్టారు. ఈ క్రమంలో కేశినేని కూడా రాజకీయాలకు దూరమయ్యారు.

## గంజాయి రహిత రాష్ట్రంగా ఏపీని మారుస్తాం

-మొదటిపేజీ తరువాయి

చెప్పారు. ఏపీ నుంచి గంజాయి రవాణా జరుగుతుందని తెలిపారు. గంజాయి రవాణా చేస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాలను పట్టుకుంటున్నామని అన్నారు. గంజాయి రవాణా చేస్తున్న వాళ్ల ఆస్తులు సీజ్ చేస్తున్నామని చెప్పారు. డ్రగ్స్, గంజాయి రవాణా చేసే వాళ్లను ఈ సందర్భంగా హెచ్చరించారు. కాలేజ్‌ల వద్ద గంజాయి విక్రయిస్తున్న వారిని అరెస్టు చేస్తున్నామని అన్నారు. గంజాయి రవాణా, విక్రయించవద్దని విజ్ఞప్తి చేశారు. సెక్యూరిటీ అడిగిన వారికి ఇస్తున్నామని అన్నారు. గిరిజనులు గంజాయి సాగు చేపట్టవద్దని అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఇతర పంటల సాగుపై కూడా వారికి ట్రైనింగ్ ఇస్తున్నామని చెప్పారు. కాలేజ్‌ల్లో యువతకు అవగాహన కల్పిస్తున్నామని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా పేర్కొన్నారు.

## రేపటి గ్రూప్-2 పరీక్ష వాయిదా వేయలేం...

-మొదటిపేజీ తరువాయి

ప్రకారం... రోస్టర్ పాయింట్ల విధానంలో తప్పులున్నాయని, వాటిని సరిదిద్దాకే గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష నిర్వహించాలని గత కొన్ని రోజులుగా అభ్యర్థులు ఆందోళనలు చేపడుతున్నారు. గ్రూప్-2 అభ్యర్థుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని మెయిన్స్ పరీక్షను వాయిదా వేయాలని తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఏపీపీఎస్సీకి లేఖ రాసింది. అయితే, ఈ దశలో పరీక్షను వాయిదా వేయలేమని ఏపీపీఎస్సీ ప్రత్యుత్తరం ఇచ్చింది.

## గ్రూప్-2 అభ్యర్థుల ఆందోళన ఉధృతం..

**విశాఖపట్నం:** విశాఖలో గ్రూప్-2 అభ్యర్థుల ఆందోళన ఉధృతమైంది. ఇసుకతోట నేషనల్ హైవేపై బైఠాయించారు. రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా రాస్తారోకో చేస్తున్నారు. రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. సీఎం డౌన్ డౌన్ అంటూ గ్రూప్-2 అభ్యర్థులు నినాదాలు చేస్తున్నారు. వివిధ మార్గాల ద్వారా పోలీసులు ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నారు. రెండు కిలో మీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. ఆందోళన విరమించాలని పోలీసులు కోరుతున్నారు.

**కళ్లు తిరిగి పడిపోయిన గ్రూప్-2 అభ్యర్థి**

గ్రూప్-2 అభ్యర్థి శ్యామ్ కళ్లు తిరిగిపడిపోయాడు. శ్యామ్‌ను పోలీసులు ఆసుపత్రికి తరలించారు. మరో అభ్యర్థి చిరంజీవి కూడా సొమ్మసిల్లి పడిపోయాడు. రోస్టర్‌లో సవరణలు చేశాకే పరీక్షకు హాజరవుతామని.. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని.. ప్రభుత్వం మా గోడు పట్టించుకోవాలని గ్రూప్-2 అభ్యర్థులు చెబుతున్నారు. రేపు ఏపీపీఎస్సీ గ్రూప్ 2 ఎగ్జామ్స్ సంబంధించి స్పష్టత ఇంకా రాలేదు. ఏపీపీఎస్సీ కార్యాలయానికి గ్రూప్ 2 మెయిన్స్ అభ్యర్థులు ఒక్కొక్కరుగా చేరుకుంటున్నారు. మూడు రోజులుగా ధర్నాలోనే ఉన్నామని గ్రూప్ 2 మెయిన్స్ అభ్యర్థి నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం చేస్తామని.. వాయిదా పడుతుందంటూ లోకేష్ చంద్రబాబు చెప్పారు. ఆ నమ్మకంతోనే ఎక్కడ వాళ్లం అక్కడే ఆగిపోయాం. రోస్టర్ విధానంలో తప్పులు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. రోస్టర్ విధానాన్ని సరిచేసి ఎగ్జామ్ పెట్టాలి. రాష్ట్ర విధానాన్ని సరిచేసి ఎగ్జామ్ పెట్టకపోతే మళ్లీ జ్యూడిషల్ చుట్టూ తిరగాల్సి ఉంటుంది. ఇంకో రెండు, మూడు సంవత్సరాలు పడుతుంది. ఇప్పటికే గ్రూప్-2 ప్రిపరేషన్ కోసం ఇల్లు వదిలి కోచింగ్ సెంటర్ చుట్టూ తిరుగుతున్నాం. ఇటువంటి ఆందోళనకర పరిస్థితుల్లో పరీక్షలు ప్రశాంతంగా రాయలేమని నాయక్ అన్నారు

## 4 లక్షల ఎకరాల రిజిస్ట్రేషన్లు రద్దు

**విజయవాడ :** రాష్ట్రంలో ఫ్రీహోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లు రద్దు చేస్తామని.. రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పీ సిసోదియా తేల్చి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 13 లక్షల ఎకరాల్లో.. 4 లక్షల ఎకరాలను అక్రమంగా ఫ్రీహోల్డ్ చేసినట్లు గుర్తించినట్లు ఆర్పీ సిసోడియా స్పష్టం చేశారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించిన రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా వెంట జిల్లా కలెక్టర్ శ్రీధర్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అక్రమంగా చేసిన భూముల రిజిస్ట్రేషన్లను రద్దు చేస్తామని వెల్లడించారు. ఏపీలో దాదాపు 13 లక్షల ఎకరాలకు గానూ 4 లక్షల ఎకరాల భూములను అక్రమంగా ఫ్రీహోల్డ్ చేసినట్లు రెవెన్యూశాఖ గుర్తించినట్లు చెప్పారు. ఈ లక్షల ఎకరాల భూముల్లో 25 వేల ఎకరాల వరకు రిజిస్ట్రేషన్ చేసినట్లు వెల్లడించారు. ఆ భూముల్లో 8 వేల ఎకరాల వరకు అక్రమంగా రిజిస్ట్రేషన్లు జరిగినట్లు తేలినట్లు స్పష్టం చేశారు. ఇక నిషేధిత జాబితా నుంచి అక్రమంగా తొలగించిన 4 లక్షల ఎకరాల భూములతోపాటు ఈ 8 వేల ఎకరాల భూముల రిజిస్ట్రేషన్లను రద్దు చేసేందుకు తక్షణ చర్యలు తీసుకున్నట్లు ఆర్పీ సిసోడియా తేల్చి చెప్పారు. గతేడాది అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో దస్త్రాల కాలిపోవడంతో మొత్తం ఆఫీస్ దెబ్బతింది. ఈ క్రమంలోనే మదనపల్లె సబ్‌కలెక్టర్ ఆఫీస్‌ను పునరుద్ధరించగా.. ఆ కార్యాలయాన్ని ఆర్పీ సిసోడియా బుధవారం ప్రారంభించారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడిన ఆయన.. ఈ విషయాలు వెల్లడించారు. ఇక ఆఫీస్ దహనం అయిన 2400 దస్త్రాలను తిరిగి రికవరీ చేసినట్లు వెల్లడించారు. కలెక్టర్, తహసీల్దార్ల కార్యాలయాల్లో ఉన్న రికార్డుల లింకు దొరకడంతో ఈ దస్త్రాలను రికవరీ చేయడం సాధ్యమైనట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఆ దస్త్రాల రికవరీలో భాగంగానే ఫ్రీహోల్డ్ భూముల అక్రమాలు బయటికి వచ్చినట్లు వెల్లడించారు. మరోవైపు.. ఈ మదనపల్లె సబ్ కలెక్టర్ ఆఫీస్ దస్త్రాల దహనం కేసులో ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే కొందరిని అరెస్ట్ చేసి విచారణ జరుపుతున్నామని.. వేరే బయటి వ్యక్తులతో సంబంధాలు ఉండడంతో దర్యాప్తు పూర్తి అయ్యేందుకు కొంత సమయం పడుతోందని వివరించారు. తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్ల పోస్టులు ఖాళీగా ఉన్న విషయం వాస్తవమేనని అంగీకరించిన ఆర్పీ సిసోడియా.. ఉద్యోగ ప్రమోషన్ల విషయంలో తలెత్తిన న్యాయపరమైన వివాదాలతో ఈ పరిస్థితి తలెత్తిందని వివరించారు. కొత్త రిక్రూట్‌మెంట్లు కూడా త్వరలోనే చేపడతామని స్పష్టం చేశారు.

## తిరుపతి మేయర్ పై అవిశ్వాసం

**తిరుపతి :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో మార్పులు జరుగుతున్నాయి. తిరుపతిలో సైతం మార్పులు చోటు చేసుకుంటున్నాయి. త్వరలో మేయర్‌పై అవిశ్వాసానికి సిద్ధమవుతున్నట్లు కార్పొరేటర్లు చర్చించుకుంటున్నారు. తిరుపతి ఆధ్యాత్మిక నగరంలో 3 లక్షలపైగా ఓటర్లు ఉన్నారు. ఇక్కడ 50 డివిజన్లు ఉన్నాయి. 2020లో కొవిడ్ ప్రారంభ సమయంలో కార్పొరేషన్ ఎన్నికలు జరగ్గా అప్పట్లో అధికారంలో ఉన్న వైసీపీ ధన, ఆర్థిక, అంగ బలంతో 50 డివిజన్లలో 25శాతం మాత్రమే ఎన్నికలు జరిగేలా చేసింది. అప్పట్లో కనీసం నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన వారి డాక్యుమెంట్లు సైతం లాకెళ్లిన ఘటనలు చూశాం. ఆ సన్నివేశాలను పోలీసులు చూస్తు ఉన్నారు తప్ప ఏమి చేయలేని పరిస్థితి. నామినేషన్లు దాఖలు చేసిన వారివి సైతం పత్రాలు చింపేసి అధికారులను అడ్డం పెట్టుకుని మరీ ఏకగ్రీవాలు చేశారు. ఆ సమయంలో కొవిడ్ కారణంగా లాక్ డౌన్ రావడంతో ఆ ఎన్నికలు వాయిదా పడ్డాయి. కొవిడ్ పరిస్థితుల తరువాత జరిగిన ఎన్నికల్లో వైసీపీ కార్పొరేటర్లు 50గాను 48 సొంత చేసుకున్నారు. 1 మాత్రమే టీడీపీ కైవసం చేసుకోగ.. 1 డివిజన్ కార్పొరేటర్ కోర్టును ఆశ్రయించగా ఎన్నికలు లేకుండా పోయింది. 50 మంది కార్పొరేటర్లు మేయర్‌గా బీసీ (యాదవ) వర్గానికి చెందిన డాక్టర్ శిరీష ఎన్నికయ్యారు. డిప్యూటీ మేయర్‌గా కాపు సామాజిక వర్గానికి చెందిన ముద్ర నారాయణను నిలబెట్టారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం రెండో డిప్యూటీ మేయర్ కోసం జీవో విడుదల చేయగా రెండో డిప్యూటీ మేయర్‌గా అప్పటి తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కుమారుడు భూమన అభినయ్ రెడ్డిని ఎన్నుకున్నారు. గడిచిన నాలుగేళ్ల కాలంలో వైసీపీ తరపున కార్పొరేటర్లు నోరు సైతం మెదపకుండా వారికి కావాల్సింది చేసుకుంటూ కౌన్సిల్ సమావేశం మీడియా సైతం అనుమతి లేకుండా పాలన సాగించారు. 2024లో సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం తరపున తిరుపతిలో జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు 60వేల పైగా మెజారిటీతో గెలుపొందారు. వైసీపీ నుంచి టీడీపీలో చేరిన 4 కార్పొరేటర్లు ఈ విజయంలో కీలక పాత్ర పోషించారు. ఎన్నికల తరువాత కొంత మంది కార్పొరేటర్లు సైతం వైసీపీ వీడి కూటమి వైపు మొగ్గు చూపినా తీసుకోవడానికి ఆసక్తి చూపలేదు. అప్పటి వరకు బాగానే ఉన్నా మేయర్ తన పదవితో ఎమ్మెల్యే సహా ఎవర్నీ మాట్లాడనీయకుండా చేశారు. కూటమి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చే కార్పొరేటర్లను టార్గెట్ చేసినట్టు చెప్పుకుంటున్నారు. ఎన్నికల్లో ఓటమి కారణంగా రెండో డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డి రాజీనామా చేశారు. డిప్యూటీ మేయర్ పోస్టు ఖాళీ కావడంతో ఇటీవల డిప్యూటీ మేయర్ పోస్టుకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది.

## సంపాదకీయం

# విద్య, పరిశోధన రంగానికి చేయూత

భారత ప్రభుత్వం ప్రారంభించిన 'ఒన్ నేషన్– వన్ సబ్‌క్రిప్షన్' (ఒఎన్ఒఎస్) పథకం అనేది. విద్యా పరిశోధనా రంగాన్ని ప్రజాస్వామీకరణకు ఉపయోగపడే గొప్ప సాధనా సంపత్తి. ఇది దేశంలో జ్ఞాన సమగ్రతకు, నూతన పరిశోధనా ఆవిష్కరణల సంస్కృతిని పెంపొందించడానికి ఒక మైలురాయిగా చరిత్ర లో నిలిచిపోతుంది. ఈ పథకం ద్వారా దేశంలోని విద్యార్థులు, పరిశోధకులు, ఫ్యాకల్టీ సభ్యులు అంతర్జాతీయ స్థాయిలోని అకాడమిక్ జర్నల్స్‌ను ఇతర పరిశోధనా వనరులను ఏకీకృతంగా అందుకోవడానికి అవకాశం కల్పించబడింది. ఈ పథకం 2025 జనవరి 1న ప్రారంభించబడింది. ఇది భారతదేశ పరిశోధనా నేపథ్యాన్ని గణనీయంగా మార్చివేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఈ పథకం ప్రధాన లక్ష్యం ఏమిటంటే, అన్ని విద్యా సంస్థలకు, అలాగే పరిశోధనా కేంద్రాలకు అత్యధిక నాణ్యత గల పరిశోధనా వనరులను అందించడం. చిన్న నగరాలు, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న సంస్థలకు కూడా ప్రపంచస్థాయిలోని పరిశోధనా వనరుల లభ్యత కల్పించడం ద్వారా, జ్ఞాన సముపార్జనా అంతరాలను తొలగించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశం. ఇది ఒకేసారి అనేక సంస్థలకు సమాచార వితరణకు సమాన అవకాశాలను అందిస్తుంది. ఈ సంస్థ ద్వారా అతి తక్కువ ఖర్చుతో, అత్యధిక జ్ఞాన సముపార్జనా సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. అలాగే పరిశోధనా రంగంలో రీసర్చ్ స్కాలర్లకు అవసరమైన అనంత సమాచారం వివిధ వనరుల ద్వారా లభిస్తుంది. వివిధ శాఖల్లో పరిశోధనలు సమాంతరంగా జరుపుకోవచ్చు. వివిధ శాస్త్రాలలో జరిగే పరిశోధనలకు అవసరమైన సమాచారం ఒకే చోట లభించట వల్ల డేటా కలెక్షన్‌కు వెచ్చించవలసిన ఆర్థిక వనరులను పొదుపు చేసి, అవసరమైతే ఆ మిగులను ఇతర కీలక రంగాలకు మళ్లించడానికి అవకాశం లభిస్తుంది. అంతేకాకుండా, ఈ పథకం వివిధ అకాడమిక్ రంగాలకు అవసరమైన వనరుల లభ్యతను అందించడం ద్వారా, ఇంటర్ డిసిప్లీనరీ రంగాలలో అధ్యయనాలను ప్రోత్సహిస్తుంది. ఇది పరిశోధకులకు విస్తృత దృక్కోణాలలో సమాచారం అన్వేషించడానికి, వినూత్న పరిశోధనల ఫలితాలను ఆవిష్కరించటానికి నూతన మెథడాలజీ రూపాలను (మోడల్స్‌ను) రూపొందించడానికి అవకాశం కల్పిస్తుంది. ఈ పథకం అమలును వివిధ దశల్లో చేయటానికి ముందుగానే నిర్దిష్ట ప్రణాళికలు చేయాల్సి ఉంటుంది. మొదటి దశలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో నడుస్తున్న అన్ని ఉన్నత విద్యా సంస్థలను, అలాగే పరిశోధనా సంస్థలను, వాటి ప్రయోగశాలలకు వనరుల లభ్యత అందించబడుతుంది. రెండవ దశలో ప్రైవేట్ విద్యాసంస్థలకు, పబ్లిక్– ప్రైవేట్ పార్టనర్షిప్ మోడల్ ద్వారా ఈ పథకాన్ని విస్తరించడం కోసం ప్రణాళిక సిద్ధం చేయబడింది. చివరి దశలో ప్రజా గ్రంథాలయాల ద్వారా సాధారణ ప్రజలకు కూడా ఈ వనరులను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. తద్వారా స్వతంత్ర పరిశోధకులకు, స్వతహా జ్ఞానాన్వేషకులకు కూడా ప్రపంచ స్థాయిలోని అకాడమిక్ వనరులను సమర్థవంతంగా ఉచితంగా ఉపయోగించుకోవచ్చు. ఈ పథకం విస్తృతి, పరిధి చాలా ఆకర్షణీయంగా ఉంది. ఇది సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మెడిసిన్, మేనేజ్‌మెంట్, సోషల్ సైన్సెస్, హ్యూమానిటీస్ వంటి వివిధ రంగాలలో 13,000 కంటే ఎక్కువ అంతర్జాతీయ జర్నల్స్ కవరేజ్ కలిగి ఉంది.ఈ పథకం కీలక విజయాలలో ఒకటి ఏమిటంటే, ఎల్సెవియర్, స్ప్రింగర్ నేచర్, వైలీ, టేలర్ ఫ్రాన్సిస్, (ఐఇఇఇ) వంటి 30 ప్రముఖ అంతర్జాతీయ ప్రచురణ సంస్థలతో ఒప్పందాలు చేసుకోవడం. ఈ ఒప్పందాల ద్వారా, ఒక్కో సంస్థ ప్రత్యేకంగా జర్నల్ సబ్‌స్క్రిప్షన్లు కొనుగోలు చేయాల్సిన అవసరం లేకుండా, అన్ని సంస్థలకు సమాన ప్రాప్యత కల్పించబడుతుంది. ఈ పథకం ప్రయోజనాలు పరిశోధనా వనరులకు లభ్యత విలువ చాలా ఎక్కువ.ఈ సంస్థ విద్యార్థులకు, ఫ్యాకల్టీ సభ్యులకు తాజా అకాడమిక్ జ్ఞానాన్ని అందించడం ద్వారా భారతదేశ పరిశోధనా సామర్థ్యాలను బలోపేతం చేస్తుంది. అలాగే పరిశోధనా ఫలితాల నాణ్యతను మెరుగుపరుస్తుంది. ఇది ముఖ్యంగా ద్వితీయ, తృతీయ స్థాయి నగరాలలోని సంస్థలకు, ప్రజలకూ ప్రయోజనకరంగా ఉంటుంది. ఇక్కడ ఖరీదైన అరుదైన పరిశోధనా ఫలితాలను ప్రచురించే జర్నల్స్ దొరుకుతాయి. అంతేకాకుండా, ఈ పథకం నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఇపి) 2020లో పేర్కొన్న లక్ష్యాలకు మద్దతు ఇస్తుంది. ఇది పరిశోధనలకూ, వినూత్న ఆవిష్కరణకు జాతీయ అభివృద్ధికి దోహదపడే కీలక అంశాలు, అవకాశాలు విస్తృతంగా లభిస్తాయి. ఈ సంస్థ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎఎన్ఆర్ఎఫ్) లక్ష్యాలతో కూడా అను సంధానం చేయబడి వాటి కార్యక్రమాలను సమన్వయం చేస్తుంది. ఇది భారతదేశంలో బలమైన పరిశోధనా సంస్కృతిని ప్రోత్సహించడానికి లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం మరొక ముఖ్యమైన ప్రయోజనం ఏమిటంటే, ఇది ఖర్చు సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. కేంద్రీకృత సబ్‌స్క్రిప్షన్ల ద్వారా ప్రభుత్వం ప్రచురణ సంస్థలతో మెరుగైన ఒప్పందాలను చేసుకోగలుగుతుంది. తద్వారా విద్యా వ్యవస్థపై మొత్తం ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. ఈ పథకం ద్వారా సేవింగ్ చేసిన డబ్బును పరిశోధన, అభివృద్ధికి అవసరమైన ఇతర కీలక రంగాలకు మళ్లించవచ్చు. అంతర్జాతీయ సంస్థల సహాయ సహకారాలను కూడా తీసుకొని జ్ఞాన–భాగస్వామ్య సంస్కృతిని పెంపొందించడానికి దోహదం చేస్తుంది. ఈ పథకం అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రశంసలు అందుకుంది. పరిశోధనా లభ్యతను జాతీయ స్థాయిలో అందించడానికి భారతదేశం చేసిన కృషిని ప్రపంచవ్యాప్తంగా నిపుణులు, విధాన రూపకర్తలు ప్రశంసించారు. ఈ పథకం అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలకు కూడా ఒక మార్గదర్శకంగా నిలుస్తుంది, ప్రత్యేకించి ఖరీదైన జర్నల్ సబ్‌స్క్రిప్షన్ల వల్ల పరిశోధన ప్రగతి అడ్డుపడుతున్న దేశాలకు ఈ పథకం యొక్క భవిష్యత్ అవకాశాలు చాలా ఆశాజనకంగా ఉన్నాయి. కానీ దీని దీర్ఘకాలిక విజయం కోసం నిరంతర పర్యవేక్షణ అవసరం. పరిశోధకులు ఇతర సంస్థల నుండి సాధారణ అభిప్రాయాలు సేకరించడం ద్వారా, లభ్యమయ్యే సేవల విధానాలను మెరుగుపరచడం సాధ్యమవుతుంది. మెరుగైన సబ్‌స్క్రిప్షన్ల ఒప్పందాలను చేసుకోవడం సాధ్యమవుతుంది. టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న కొద్దీ కృత్రిమ మేధస్సు ఆధారిత పరిశోధనా సాధనాలు, అధునాతన డిజిటల్ లైబ్రరీలను ఈ పథకంలో ఏకీకృతం చేయడం ద్వారా దాని ప్రభావాన్ని మరింత పెంచవచ్చు. ఒక వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచ జ్ఞాన ఆర్థిక వ్యవస్థలో పరిశోధనకు సమాన ప్రాప్యత ఇప్పుడు ఒక విలాసవంతమైన అంశం కాదు, అవసరమైన అంశం.

# సంకీర్తనాచార్యులకు మార్గదర్శకుడు



దక్షిణా పథాన భజన సాంప్రదాయానికి, పద కవితా శైలికి ఆద్యుడు, ఆరాధ్యుడు, తెలుగు సాహితీ చరిత్రలో ప్రథమ వాగ్గేయ కారుడు అన్నమాచార్యుడు. త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు వంటి సంకీర్తనాచార్యులకు మార్గ దర్శకుడైన, భక్తి, సాహిత్యం, సంగీతం, శృంగారం భావలాలిత్యంతో నిండిఉన్న అన్నమయ్య పాటలు, పదాలు, పద్యాలు తెలుగు సంస్కృతికి ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయి. తెలుగు సంస్కృతితో విడదీయరాని బంధాన్ని ఏర్పరచుకున్నాయి. ఆధ్యాత్మిక పదాలు, శృంగార గీతాలు, తుమ్మెదల, గొబ్బిళ్ళ పాటలు, శతకాలు, అన్నమయ్య విరచిత, 32 వేల ఆశుకవితా రూపాలలో చాలా వరకు లభ్యాలై, ప్రజల నోళ్లలో నానుతునే ఉన్నాయి. కన్నడ వాగ్గేయకారుడు "పురందరదాసు" అన్నమయ్యను, ఏడుకొండల స్వామి అవతారంగా ప్రశంసిస్తే, మహావిష్ణువు ఖడ్గమైన నందకం అంశతో అన్నమయ్య జన్మించాడని, శ్రీ వైష్ణవ సాంప్రదాయ ఆచరణుల నమ్మకం. అన్నమయ్య మనుమడు తాళ్ళపాక చిన్నన్న రాసిన "అన్నమయ్య చరితం" ద్విపద కావ్యం ద్వారా ఆయన సమాచారం లభిస్తున్నది. క్రీస్తుశకం పదవ శతాబ్దిలో, నేటి కర్నూలు జిల్లాలోని ప్రాంతాలను నందుడనే రాజు పాలించగా, ఆ రాజు కాశీయాత్ర సమయాన, కాశీలో కొందరు వైదిక బ్రాహ్మణులు పరిచయం కాగా, కొన్ని బ్రాహ్మణ కుటుంబాలు ఆంధ్రదేశానికి తరలి వచ్చి స్థిరపడగా, తీసుకొని రాబడిన వారు వైదీకులు అయినందున, నంద వైదీకులుగా ప్రచారం పొందినట్లు, అన్నమయ్య అదే కోవకు చెందిన వారై, "తాళ్ళపాక గ్రామం" ఇంటి పేరుగా కలిగి ఉన్నారని ప్రచారం ఉంది. వైశాఖ మాసం విశాఖ నక్షత్రంలో శుభ లగ్నాన, మూడు గ్రహాలు ఉచ్చ స్థితిలో ఉండగా, నారాయణ సూరి – లక్కమాంబలకు "నందకం" అంశమున సర్వధారి సంవత్సర వైశాఖ శుక్ల పౌర్ణమి నాడు 1408 మే 9న అన్నమయ్య ఉదయించారు. నారాయణమూర్తి పరబ్రహ్మ వాచకంగా "అన్నమయ్య" అని నామకరణం గావించారు. "అన్నమయ్య", "అన్నమాచార్యులు", "అన్నయ గురు", "అన్నయ్య", "కోనేటి అన్నమయ్యం గారు" అనే నామాంతరం తాళ్లపాక సాహిత్యం శాసనాలలో చోటు చేసుకున్నాయి. శిశు ప్రాయం నుండి అన్నమయ్య వెంకట నాథుని మీద ధ్యాస ఉంచేవారు. ఉగ్గు పాలు తాగడంలో, నిద్రకు ఉపక్రమించడంలో, లక్కమాంబ గీతాలు, జోల పాటలు, నారాయణ మూర్తి కావ్య పఠనాలు, అన్నమయ్యపై శైశవ దశలోనే ప్రభావం చూపాయి. ఏకసంతాగ్రాహియై, ఉపనయన సంస్కారం అనంతరం చిరు ప్రాయం నుండే, కలియుగ దైవంపై వింత వింత సంకీర్తనలు నోటి నుండి జాలు వారగా, పదహారేళ్ల ప్రాయం నుండి రోజు కొక్క సంకీర్తనం తప్పక రాయడం మానలేదు. చెరువుగట్టు మీద, చెట్టుపై పిట్టలు, చిరుగాలి సవ్వడులలో, అలల కదలికలలో, మమేకమై సాగిన ఆయన జానపద నేపథ్యంలో, అన్నమయ్య పాటన్నా, మాటన్నా, గ్రామీణులకు సంబరాన్ని కలిగించేవి. ఉమ్మడి కుటుంబంలో, పనులు చేయడం నచ్చక, లౌకిక బంధాలతో, తమకు ఇక పనిలేదని తెలుసుకొని, వేదనలో విరక్తి కలిగి, భక్తి రగిలి, భక్తి రసావేశ భరితులై, తంబుర చేతబూని, తిరుమల దారి పట్టా డు. సనక సనందాదులే భక్తులై తోడురాగా తిరుపతి చేరారు. సకలాభరణ శోభితుడు, భూషితుడు అయిన శ్రీ మూర్తిని దర్శించుకున్నారు. తిరుమలలో "ఘన విష్ణువు" అనే మునితో శంఖ చక్రాదికములతో, పంచ సంస్కారాలను నిర్వహింప చేసుకున్నారు. వైష్ణవ తత్వాలను, ఆళ్వారుల దివ్య ప్రబంధాలను, అధ్యయనం చేస్తూ, వెంకన్నను కీర్తిస్తూ, తిరుమలలోనే జీవితం గడిపారు. గురువు ఆనతిపై, తాళ్ళపాక వెళ్లి తిమ్మక్క, అక్కమ్మలను వివాహం చేసుకున్నా, వారితో తిరిగి తిరుమల దర్శనం చేసుకున్నారు. 95 ఏళ్ళ పూర్ణ వయస్కుడై, అన్నమయ్య దుందుభి నామ సంవత్సర ఫాల్గుణ బహుళ ద్వాదశి 1503 ఫిబ్రవరి 23న పరమపదించారు. అన్నమయ్య సంకీర్తనా సేవ, సంగీత సాహిత్య భక్తి పరిపుష్టం. తెలుగు లోనే రాసినా పాడినా ఆయన సాహిత్యం సంస్కృత పద భూయిష్టం. అన్నమయ్య యోగ వైరాగ్య శృంగారం సరణి మొత్తం 32 వేల సంకీర్తనలు రచించారని అనుకొంటున్నా, ఆయన వారసులు రాగి రేకులపై వ్రాయించి, తిరుమలలో సంకీర్తనా భాండాగారం నందు పొందు పరిచినవి, ప్రస్తుతం 12 వేలు మాత్రమే. మంజరి ద్విపదలో "శృంగార మంజరి" అనే కావ్యాన్ని రచించారు. ఆయన రచనలని చెప్పబడే 12 శతకాలలో "వెంకటేశ్వర శతకము" మాత్రమే లభిస్తున్నది. "అదివో అల్లదివో, క్షీరాబ్ధి కన్యకకు, జో అచ్యుతానంద, ఉదయాద్రి తెలిపాయే, కొండలలో నెలకొన్న, మూసిన ముత్యాల, నిగమ నిగమాంత, లాంటి అన్నమయ్య కీర్తనలు, తెలుగు సంగీతాభిమానులకు, నిత్యం వీనులకు విందు చేస్తూనే ఉన్నాయి. "సంకీర్తనాచార్యుడు", "పదకవితా పితామహుడు", "పంచమాగమ సార్వభౌముడు", "ద్రావిడ ఆగమ సార్వభౌముడు"అని బిరుదాంకితుడు అయిన, అన్నమయ్య వాసిలో, రాశిలో, రచనలు ఆంధ్ర వ్మాయంలో సరిరానివి అనడంలో అతిశయోక్తి లేదు.

# నిబంధనల మేరకు చట్టబద్ధత శ్రేష్ఠం



అనాథలకు 'దత్తత' ఓ వరం. తెగిన గాలిపటంలా పయనిస్తున్న జీవితానికి ఆసరా దొరకడం పునర్జన్మగా భావించాలి. పెంచే తల్లిదండ్రులను పొందే అవకాశం కలగడం పిల్లలకు అంతకంటే కావల్సిందేముంటుంది. అలాగే పిల్లల కోసం తపించే తల్లిదండ్రులకు అదొక కల. సంవత్సరాలుగా వేధిస్తున్న సంతానలేమి, అమ్మ పిలుపుకోసం ఆరాటం వెరసి కుటుంబ సంరక్షణలో లేని అనాథలకు కొత్తజీవితం అందివస్తుంది. అయితే ఈ దత్తత పెద్ద ప్రహసనంగా మారింది. దత్తత ప్రక్రియకు కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ (సిఎఆర్ఎ కారా) పర్యవేక్షణలో నడుస్తోంది. వీటి నియమ నిబంధనలు చాలా మంది దంపతులకు ఆటంకంగా మారాయి. నిబంధనలు పాటించకుండా చిన్నారులను దత్తత పొందడం నేరం చేయడమవుతుంది. తల్లిదండ్రుల్లేని, సంరక్షణ కొరవడిన చిన్నారులను దత్తత ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల నిబంధనలు సులభతరం చేసింది. దత్తతకు ఎంపికకాని చిన్నారులను సంరక్షణ కేంద్రాలకు పరిమితమవుతున్నారు. దేశీయంగా గుర్తింపు పొందిన సంరక్షణ కేంద్రాల్లో సుమారు 66 వేల మంది పిల్లలు ఉన్నారు. అనాథ పిల్లలు, తప్పిపోయిన వారిని వెంటనే దత్తత ఇవ్వడానికి వీల్లేదు. ఆ పిల్లల అసలు తల్లిదండ్రుల కోసం వెతికి వారు దొరకనప్పుడు మాత్రమే దత్తతకు అర్హులవుతారు. దత్తత ప్రక్రియ నాలుగు నెలల్లో పూర్తి కావాలి. కానీ, అధికారుల అలసత్వం వల్ల తీవ్ర జాప్యం జరుగుతోంది. ఒక్కోసారి మూడు నాలుగేళ్ల కాలం పడుతోంది. గత ఆర్థిక సంవత్సరంలో 3,010 మంది పిల్లలను దేశీయంగా, 431 మందిని విదేశీయులకు దత్తత కల్పించారు. గత అక్టోబరు నాటికి, మన దేశంలో 2,146 మంది పిల్లల దత్తతకు అనుమతి ఉంది. మరో 30 వేల మందికి పైగా దత్తత కోసం ఎదురు చూస్తున్నారు.

దేశవ్యాప్తంగా చూస్తే తెలంగాణ నుంచి దత్తత సంఖ్య ఎక్కువగా ఉంటోంది. గడిచిన రెండేళ్లలో దేశీయ దత్తతలో తెలంగాణ రాష్ట్రం ఏడవ స్థానంలో ఉంది. తొలి రెండు స్థానాల్లో మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. అయితే విదేశీయులు తీసుకునే దత్తతలో రెండేళ్లుగా తెలంగాణ రెండవ స్థానంలో ఉంది. వివిధ రాష్ట్రాలు, విదేశాలకు చెందిన దంపతులు దత్తత తీసుకున్న చిన్నారుల యోగక్షేమాలను శిశు సంక్షేమ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షిస్తుంటారు. హిందూ దత్తత చట్టం 1956 ప్రకారం హిందువులు, బౌద్ధులు, జైనులు, సిక్కులు దత్తత తీసుకోవచ్చు. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా దత్తత ప్రక్రియ పూర్తిచేసి, అనంతరం కోర్టు ద్వారా ఆమోదం పొందవచ్చు. ఇలాంటి దత్తతలో ప్రభుత్వ నిఘా ఉండదు. సాధారణంగా బంధువులు లేదా స్నేహితుల పిల్లలను ఈ పద్ధతిలో దత్తత తీసుకుంటారు. జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ, భద్రత) చట్టం 2015 దత్తతకు సంబంధించిన విషయాలను మరింత వివరంగా తెలియజేసింది. అన్ని మతాలకు వర్తించేలా రూపొందించిన ఈ చట్టం ప్రకారం కేంద్రం ఏర్పాటు చేసిన కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ (కారా) నిబంధనలకు అనుగుణంగా ఉండాలి. తాజాగా సులభతరం చేసిన నిబంధనల ప్రకారం రాష్ట్రంలో తల్లిదండ్రుల్లేని, సంరక్షణ కొరవడిన ఆరేళ్లకు పైబడిన చిన్నారులను దత్తత ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం నిబంధనలు సులభతరం చేసింది. ఆరేళ్ల వయసులోపు చిన్నారులు సంరక్షణ కేంద్రాలకు పరిమితమవుతారు. ఆరేళ్ల వయసు దాటిన చిన్నారులు సంరక్షణ కేంద్రాల నుంచి బయటకువచ్చి కుటుంబ వాతావరణంలో పెరిగేందుకు వీలుగా నూతన మార్గదర్శకాలు అందుబాటులోకి వచ్చాయి. రెండేళ్ల పాటు తాత్కాలిక సంరక్షణ కల్పించిన కుటుంబాలు, దంపతులు ముందుకు వస్తే వారికే పిల్లలను దత్తతకు ఇచ్చేలా 'ఆదర్శ ఫాస్టర్‌కేర్ నిబంధనలు 2024'ను రూపొందించింది. ఫాస్టర్‌కేర్ కోసం ముందుకు వచ్చే దంపతులు, కుటుంబాలు శారీరకంగా, మానసికంగా, భావోద్వేగపరంగా, ఆర్థికంగా, ఆరోగ్యపరంగా అర్హులై ఉండాలి. ఆరేళ్ల నుంచి పన్నెండేళ్లలోపు చిన్నారులను సంరక్షణలోకి తీసుకోవాలనుకున్న దంపతులిద్దరి వయసు కలిపితే 70 ఏళ్ల నుంచి 110 ఏళ్ల మధ్య ఉండాలి.

సింగిల్ పేరెంట్ అయితే 35 నుంచి 55 ఏళ్ల మధ్య వయస్సు ఉండాలి. 12 నుంచి 18 ఏళ్లలోపు చిన్నారులను దత్తత తీసుకోవాలనుకున్నా ఇవే వయో నిబంధనలు వర్తిస్తాయి. సింగిల్ పేరెంట్ పురుషుడు ఉన్నట్లయితే ఆడపిల్లను తాత్కాలిక సంరక్షణకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వరు. తాత్కాలిక సంరక్షణ సమయంలో పిల్లలపై వివక్ష చూపినా, సంరక్షణ సరిగా లేకున్నా ఆ దత్తతను రద్దు చేస్తారు. ప్రతి ఏటా సమీక్షించి సంతృప్తికరంగా ఉంటే 18 ఏళ్ల వరకు పొడిగిస్తారు. తాత్కాలిక సంరక్షణ పూర్తయిన తర్వాత శాశ్వత దత్తత కోరుకుంటే నిబంధనల ప్రకారం అనుమతినిస్తారు. సంతాన లేమి సమస్య కారణంగా దత్తతకు డిమాండ్ పెరుగుతోంది. చిన్నారులు తక్కువగా ఉండడం, దత్తత కోసం దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య ఎక్కువగా ఉండడంతో రెండేళ్ల నుంచి ఐదేళ్ల వరకు ఎదురు చూడాల్సి వస్తోంది. ఇక దత్తత తీసుకుంటున్న దంపతుల్లో ఎక్కువ శాతం మంది ఆడపిల్లలను కోరుకుంటున్నారు. మగపిల్లల కన్నా ఆడపిల్లలే ముద్దు అని, వారు ఉంటే ఇల్లంతా పండగే అని, చివరి క్షణాల్లో ప్రేమగా చూసుకునేది ఆడపిల్లలేనని విశ్వసిస్తున్నారు. అందుకే రాష్ట్రం నుంచి జరుగుతున్న దత్తత ప్రక్రియలో ఆడపిల్లల సంఖ్యనే ఎక్కువగా ఉంటోంది. నాలుగేళ్లలో 798 మంది చిన్నారులు మన దేశంతో పాటు విదేశాలకు దత్తతకు వెళ్తే, అందులో 527 మంది ఆడపిల్లలే. ఎక్కువ కాలం వేచి ఉండలేని కొంతమంది అక్రమ మార్గాల్లో 'దత్తత' పేరుతో క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. కారా నిబంధనల మేరకు దత్తత పొందకుండా ఇతర మార్గాల్లో బిడ్డను దక్కించుకుంటే చిక్కులు తప్పవు. కొన్నేళ్లపాటు మమకారంతో పెంచుకున్న ఆ బిడ్డ వారికి కాకుండాపోతుంది. ఢిల్లీ, పుణెలతో పాటు పలు రాష్ట్రాల నుంచి చిన్న పిల్లలను తీసుకొచ్చి తెలుగు రాష్ట్రాల్లో అమ్మకాలు జరిపారు. ఇది తప్పా ఒప్పా అని ఆలోచించని ఎంతో మంది మధ్యతరగతికి చెందిన దంపతులు మమకారంతో బిడ్డలను కొనుగోలు చేశారు. కొందరైతే ఏళ్ల తరబడి సొంత బిడ్డకన్నా ఎక్కువగా పెంచుకుంటూ, వారిపైనే గంపెడు ఆశలు పెట్టుకున్నారు. స్టింగ్ ఆపరేషన్‌లో పిల్లల అక్రమ రవాణా గుట్టురట్టు కాగానే చట్టబద్ధంగా దత్తత పొందని పిల్లలను గుర్తించారు. ఆ బిడ్డలను అదుపులోకి తీసుకొని శిశుసంక్షేమ గృహాలకు తరలించిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. దత్తత ప్రక్రియలో సంక్లిష్టతలు ఉన్నప్పటికీ, వీటిని అధిగమించి నిబంధనల మేరకు పిల్లలను దత్తత తీసుకోవడం ఉత్తమమైన మార్గం. పిల్లలను అమ్మడం, కొనడం చట్టరీత్యా నేరం. పిల్లలను కొనుగోలు చేసిన దంపతులపై కూడా సిఆర్‌పిసి, జువెనైల్ జస్టిస్ చట్టాల కింద కేసులు నమోదు చేస్తారు. పిల్లలను అంగట్లో సరుకుల్లా అమ్ముతున్న ముఠాలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలి.

# శ్రీ లక్ష్మీనారాయణ స్వామి 448 వ రోజు నిత్య అన్న ప్రసాద వితరణ







**దోసలుడికి గ్రామ శాంతి కోసం ధర్మకార్యం భక్తుల చింతకే భగవంతుడు. కార్యక్రమం**

**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** కసాపురం శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థానంలో స్వామి అమ్మవార్లకు తలారి పరుశురాముడు శకుంతలమ్మ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది అనంతరం పరశురాముడు మాట్లాడుతూ శ్రీలక్ష్మీనారాయణ స్వామి విగ్రహ ప్రతిష్ట జరిగి 2 సం.లో అడుగుడిగా శుభ సందర్భంగా సంవత్సర కాలంలో ఎంతోమంది భక్తిశ్రద్ధలతో వేడుకున్న భక్తులకు కోరిన కోరికలు ఫలించి కొంగుబంగారమై స్వామి అమ్మవారిని ఆశీస్సులు పొందాలని ఈరోజు వరకు జరిగిన పూజా కార్యక్రమాలు ఎంతో విశేషంగా జరిగినవి అలాగే శ్రీ లక్ష్మీనారాయణ స్వామి నిత్య అన్న ప్రసాద వితరణ 448 వ రోజులు అయినది అని తెలపడానికి సంతోషిస్తూ ప్రతిరోజు వందలాది మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించడం వారందరిని స్వామి అమ్మవార్ల గానే పరిగణిస్తామని తెలుపుతూ భక్తుల చెంతకే భగవంతుడు గ్రామాల శాంతి కోసం ధర్మకార్యం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవము మరియు రథోత్సవం ప్రతి గ్రామాల్లో నిర్వహించాలని ఆలయ కమిటీ నిర్ణయించడం జరిగినది అందులో భాగంగా మద్దికేర శ్రీ మద్దమాంబ దేవస్థానంలో ప్రజలు భక్తుల సమక్షంలో మహా అద్భుతంగా జరిగిన విషయం తెలిసిందే గుంతకల్లు మండలం దోసలోడికి గ్రామంలో భక్తులచెంతకే భగవంతుడు గ్రామా శాంతి కోసం ధర్మకార్యాన్ని 24.2.25 సోమవారం రామదాసు మఠంలో మ. 3 గంటల నుండి దోసలోడికి గ్రామంలో మహా మహా వైభవంగా కనల పండుగగా జరుగును కావున ప్రక్కనున్న గ్రామ ప్రజలందరూ పాల్గొనాలని స్వామి అమ్మవారు ఆశీస్సులు పొందాలని ఆహ్వానించువారు గ్రామ పెద్దలు యువత భజన బృందాల కమిటీ మహిళలు ప్రతి గ్రామానికి లక్ష్మీనారాయణ స్వామి ధర్మరథం వస్తుందని ఎవరైనా మీ గ్రామానికి శ్రీలక్ష్మీనారాయణ స్వామి రావాలని కావాలనుకున్నవారు ఆలయ కాంట్రాక్ట్ నెంబర్7995235239 ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ కమిటీ నిత్యాన్న ప్రసాద కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బొత్సకు తగదు

**రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

**వైకాపా నాయకులు అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సమస్యలను విస్మరించారు**

**ప్రజా నాయకులపై అవాకులు చవాకులు పేలితే రాజకీయంగా పుట్టగతులు ఉండవు**

**వైకాపా ప్రభుత్వంలో రైతు అభివృద్ధి సంక్షేమ పథకాలకు పాతరేశారు**




**విజయనగరం: 22 ఫిబ్రవరి 2025:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రైతాంగ అభివృద్ధి సంక్షేమం కోసం అమలులో ఉన్న పథకాలను తాము అధికారంలో ఉన్నప్పుడు రద్దుచేయటమేకాక, రైతుల ధాన్యానికి సకాలంలో బకాయిలు చెల్లించలేని వై యస్ ఆర్ సి పి నాయకులు రైతు సంక్షేమం గురించి మాట్లాడుతుంటే హస్యాస్పదంగా ఉందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం (అశోక్ బంగ్లా)లో స్థానిక యంపి, ఎంఎల్ఏతో కలిసి మంత్రి మీడియాతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని ఉద్దేశించి మాట్లాడిన మాటలు హస్యాస్పదంగా ఉన్నాయని, సీనియర్ నాయకుడైన బొత్స లాంటి వ్యక్తి ముఖ్యమంత్రి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆయనకు తగదు అని హితవు పలికారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో రైతుల నుంచి కొన్న ధాన్యానికి సకాలంలో నగదు చెల్లించలేదనీ, చంద్రబాబు నాయకత్వంలో నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత 2024 జూన్, జూలై మాసాలలో పాత బకాయిలు చెల్లించామని మంత్రి చెప్పారు. గతంలో 2014 - 19 మధ్య తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేశారని, ప్రధానంగా రైతులకు సబ్సిడీతో వ్యవసాయ యాంత్రిక పరికరాలు, తుంపర, బిందు సేద్య పరికరాలు తక్కువ ధరలో అందించామని చెప్పారు. రైతులకు సాగునీటి బోర్లకు సోలార్ పంపుసెట్లను తక్కువ ధరకే ఇచ్చే ఏర్పాటు అప్పట్లో ఉండేదని, ఇలాంటి పథకాలు ఎన్నో ఉండగా వాటన్నింటిని జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రద్దు చేశారని ఆయన అన్నారు. ధరల స్థిరీకరణ నిధి కోసం కొంత మొత్తాన్ని కేటాయించి, రిజర్వ్ చేసి ఉంచగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ధరల స్థిరీకరణ నిధి లోని నిధులను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దారి మళ్ళించారని మంత్రి శ్రీనివాస్ చెప్పారు. ఓవైపు ప్రస్తుత ముఖ్యమంత్రి సానుకూల దృక్పథంతో ముందుకు సాగుతూ రైతు సంక్షేమం కోసం పాటు పడుతుంటే, వైకాపా నాయకులు రాజకీయ లబ్ధి కోసం అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని తెలిపారు. ఈ రకమైన పద్ధతులు వారికి తగవని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూల దృక్పథంతో అన్ని వర్గాలను అభివృద్ధిలోకి తీసుకొచ్చే విధంగా నూతన పథకాలకు రూపకల్పన చేస్తున్నారని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు దృష్ట్యా ఆచితూచి అడుగులు వేయాల్సిన పరిస్థితి నేడు ఉందని అన్నారు. అందుకు అనుగుణంగా ఒక్కొక్కటిగా ప్రజా సమస్యలకు పరిష్కారం చూపుతూ, పాలనను గాడిలో పెట్టే పనిలో తమ ప్రభుత్వం ఉందని మంత్రి తెలియజేశారు. ఇంకోవైపు రాష్ట్రంలో ఉన్న మంత్రులు, ఎంపీలు, ఎంఎల్ఏల తోపాటు ముఖ్య నాయకుల ద్వారా పబ్లిక్ గ్రీవెన్స్ సెల్ ద్వారా పిర్యాదులు స్వీకరించి ప్రజా సమస్యలను తీర్చే ప్రయత్నం చేస్తుంటే, తమకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోకుండా అధికారం కోల్పోయిన వైకాపా నాయకులు హస్యాస్పదమైన వ్యాఖ్యలు చేస్తున్నారని చెప్పారు. ప్రజావ్యతిరేక కార్యక్రమాలకు పూనుకుంటున్నారని మంత్రి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం సానుకూలమైన దృక్పథంలో మంచి సూచనలు చేసే అవకాశం వారికి ఉన్నా, ఆ అవకాశాన్ని వినియోగించుకోవడంలో విఫలమవుతున్నారని చెప్పారు. ఏది ఏమైనా సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ లాంటి వారు చంద్రబాబు నాయుడు గురించి అనుచిత వ్యాఖ్యలు చేయటం, రైతు ద్రోహి అని మాట్లాడడం తగదని, ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే రాబోయే రోజుల్లో రాజకీయంగా పుట్టగతులు ఉండవని మంత్రి శ్రీనివాస్ హెచ్చరించారు. లోక్ సభ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేంద్రస్థాయిలో నిధుల సేకరణ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని, 24 గంటలు రాష్ట్ర అభివృద్ధి కోసమే పాటు పడుతున్నారని అన్నారు. ముఖ్యమంత్రి దూర దృష్టితో విలువైన సూచనలు ఇస్తున్నారని, కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులు చంద్రబాబును మెచ్చుకుంటున్నారని చెప్పారు. స్థానిక శాసనసభ్యురాలు పూసపాటి అధితి విజయలక్ష్మి గజపతి రాజు మాట్లాడుతూ చట్టసభలో ప్రజా సమస్యలపై చర్చించమని వైకాపా నుంచి 11 మంది ఎంఎల్ఏలను అసెంబ్లీకి పంపితే, వారు తమ బాధ్యతను విస్మరించి, అసెంబ్లీకి రాకుండా దుమ్మా కొట్టి ప్రజా ప్రభుత్వంలోని నాయకులపై అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని, ఇలాంటి మాటలు మాట్లాడితే రాబోయే రోజుల్లో వారు చట్టసభలో ప్రవేశానికి అర్హులా? కాదా? అన్న విషయాన్ని ప్రజలే నిర్ణయిస్తారని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ ఆలోచించాలని ఆమె సూచించారు.

# చైర్మన్ కుర్ర స్వామి నానాజీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుపబడును..



**ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** శ్రీ శ్రీ శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం లో కమిటీ సభ్యుల్లో ముఖ్యమైన చైర్మన్ అయిన కొర్ర. స్వామి, అదే విధంగా కొత్త పల్లి.నానాజీ, ప్రోత్సాహం తో తగిన సభ్యులు అందరూ కూడ సపోర్ట్ గా నిలుస్తున్నారు. అదే విధంగా గుమ్మకోట గ్రామము ఉన్నటువంటి పెద్దలు, కుల యాజనమాని కొర్ర. సాంబమూర్తి మరియు శోభ. తిరుపతి రాజు సహకారం తో గుమ్మకోట లో ఉన్నటువంటి యువత అందరి సహకారంతో గుడి అభివృద్ధి ని చెయ్యాలి అన్నదే చైర్మన్ యొక్క లక్ష్యం ఇతని తో పాటు నానాజీ కూడ గుడి అభివృద్ధి నిమిత్తం గా పాటుపడతానని తెలియజేయడం జరిగింది. పురాతన క్షేత్రం... మల్లేశ్వర స్వామి ఆలయం... స్వయంభుగా వెలసిన శివలింగం.... ప్రకృతి అందాల కొండల నడుమ జాలువారే జలపాతాలు..... అభివృద్ధి లేక ఆదరణ కరువు.... గ్రామ యువకుల ప్రోత్బలంతో మహా శివరాత్రికి ముస్తాబు.... అల్లూరి సీతారామరాజు జిల్లా, గుమ్మకోటలో గల ఈ అరుదైన శివాలయం ఆకాశాన్ని తాకే అరుదైన విధంగా కొండల నడుమ అర్భురపరిచే సెలయేటి దారుల మధ్య పురాతన చరిత్ర కలిగిన మల్లన్న స్వామి దేవాలయం ఉంది ప్రాచీన కాలంలో ప్రకృతి సిద్ధంగా ఏర్పడి కొండ గుహలలో కొలువుదీరి ఉన్న మల్లేశ్వర స్వామి కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా ఈ పరిసర ప్రాంత ప్రజలు విశ్వసిస్తూ ఉంటారు. ప్రకృతి అందాల నడుమ కొలువుదీరిన మల్లన్న స్వామి ఆలయ ప్రదేశం చూస్తే ఆనందం కలగక మానదనే చెప్పాలి. మహాశివరాత్రికి గ్రామ యువకుల ఏర్పాట్లు... మహాశివరాత్రి సందర్భముగా గుమ్మకోట యువకులు అభివృద్ధి కమిటీగా ఏర్పడి ఆలయ పరిసర ప్రాంతాలను శు భ్రపరిచి చెట్లు తుప్పలను తొలగించి బార్కెట్లను ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి పర్వదినం రోజున మల్లేశ్వర స్వామి ఆలయ దర్శనానికి వచ్చే భక్తులకు మజ్జిగ, పులిహోర, మరియు మధ్యాహ్నం అన్న ప్రసాదం ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు.

ఈ ఆలయానికి వెళ్లాలంటే.... అల్లూరి సీతారామరాజు జిల్లా, అనంతగిరి మండలం, గుమ్మకోటకు ఆనుకుని ఉన్న ఎత్తైన పర్వతాల నడుమ గుమ్మ కోటకు మూడు కిలోమీటర్ల కొండలపై గుమ్మకోట నుండి బూర్జవలస, పాచిపెంటకు వెళ్లేందుకు నూతనంగా నిర్మిస్తున్న రహదారిలో కొండల మార్గంలో సెలయేర్ల మధ్య ఈ ఆలయం ఉంది ఈ ఆలయంలో గల మల్లేశ్వర స్వామిని దర్శించుకునేందుకు విజయనగరం, విశాఖపట్నం నుండి వచ్చేవారు ఎస్ కోట నుండి కాశీపట్నం మీదుగా తుమ్మానవలస వద్ద గుమ్మకోటకు వెళ్లే రహదారిలో ప్రయాణించి గుమ్మకోటకు చేరుకోవాలి. అక్కడ నుంచి నూతనంగా నిర్మిస్తున్న ఘాట్ రోడ్డు మూడు కిలోమీటర్ల ప్రయాణిస్తే ఈ మల్లేశ్వర స్వామి ఆలయ దర్శనం లభిస్తుంది.కమిటీ సభ్యులు, కే. స్వామి చైర్మన్, జి. కృష్ణ ఉపచైర్మన్, కే.నానాజీ సెక్రెటరీ, పి. రమేష్ ఖజానా, ఏ. శ్రీనివాస్ రావు జాయింట్ సెక్రెటరీ, కమిటీ నెంబర్లు జి.రవి, వి. జ్యోతి, జి. రమేష్, బి.జననే, జే. చిన్న, కే భాస్కరరావు, కమిటీ సభ్యులు..

## బద్వేల్ పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**- మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి**



**బద్వేల్. ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి న్యూస్ )** బద్వేల్ పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ నరసింహా రెడ్డి పేర్కొన్నారు. శనివారం బద్వేల్ పురపాలక సంఘంలోని బస్ డిపో వెనుక, లోపల భాగం లో డిపో మేనేజర్ నిరంజన్ తో కలిసి పారిశుధ్య పనులు చేయించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ డిపో వద్ద మురుగునీరు పారేందుకు తక్షణమే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకొని పరిష్కారం చూపి వీలైనంత త్వరగా శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. ప్రజలు చెత్తను చెత్త సేకరించే వాహనాలలోనే వేయాలని సూచించారు.ప్రజలు చెత్తను మురుగు కాలువలలో,రోడ్లమీద వేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ మహేష్, ప్రజారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో పాల్గొన్న మినిస్టర్ కొండపల్లి..



**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము :** ఎంపీ కలిశెట్టి,ఎమ్మెల్యే అదిత విజయలక్ష్మి గజపతిరాజు విజయనగరం టిడిపి పార్టీ కార్యాలయం, అశోక్ గారి బంగ్లా,ల వైఎస్సార్సీపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి , వారు పార్టీ నాయకులు ప్రభుత్వంపై చేసిన అనుచిత వాక్యాలు గాను, గుంటూరు మిర్చి యార్డులో వారు చేసిన హాస్యాస్పదమైన నటనకు గాను వివరణగా విజయనగరం జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రికా సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ , విజయనగరం పార్లమెంట్ సభ్యుల కలిశెట్టి అప్పలనాయుడు , శాసనసభ్యులు అదితి విజయలక్ష్మి గజపతిరాజు . ఈ పత్రిక సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ప్రతిపక్ష హోదా లేనటువంటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంతమంది వ్యక్తులు చేస్తున్నటువంటి దుష్ప్రచారం పై మాట్లాడారు, గత ఐదేళ్లలో ఈ వైసీపీ ప్రభుత్వం ఈ రాష్ట్రాన్ని అన్ని రకాలుగా నాశనం చేసిందని ప్రస్తుత ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు,రైతులు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పుకొచ్చారు, మిర్చి రైతుల కోసం చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధి ఉందని తెలిపారు , ఇదే సందర్భంలో పోలవరం ప్రాజెక్టు యొక్క స్థితిని వివరిస్తూ చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టు కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు,అర్థవంతం లేని ఆరోపణలు చేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇంకా అధికారం ఉందనే భ్రమలోనే ఉన్నారని కూడా చురకలు అంటించారు. ఇంకా ఈ సమావేశంలో ప్రముఖ కూటమి నాయకులు కూడా పాల్గొన్నారు.

## దళిత మహాసభ నూతన కమిటీ ఏకగ్రీవంగా



గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి: ఆంధ్రప్రదేశ్ దళిత మహా సభ గుంతకల్ పట్టణంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి అధ్యక్షులుగా జింకల జగన్నాథ్ వ్యవహరించారు ఈ సమావేశంలో 2025 -2027 సంవత్సరం గాను సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేస్తూ పట్టణ శాఖ కార్యనిర్వాహక కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది పై కమిటీ నీ దళిత మహాసభ కత్తి నాగయ్య మరియు జింగల్ జగన్నాథ్ చికెన్ జగన్ వారి ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు చేసినారు గౌరవ అధ్యక్షుడిగా కృష్ణమూర్తి , రంగన్న , చికెన్ జగన్ నియమితులయ్యారు మరియు గుంటకల్ పట్టణ అధ్యక్షుడుగా :-నగర డోన్ వీరేష్ ని ఎన్నుకోవడం జరిగినది ఉప అధ్యక్షుడిగా:- నరసింహులు, చింతకుంట శ్రీనివాసులు ని ఎన్నుకోవడం జరిగినది కార్యదర్శిగా :- ఎల్లప్ప, సహాయ కార్యదర్శిగా తలారి మస్తాన్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది

## ప్రాథమిక స్కూలును హై స్కూల్ గా మార్చాలి: టిఎన్ఎస్ఎఫ్



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** గుంతకల్లు నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు బండారి పురుషోత్తం అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి డీఈవో ని తన కార్యాలయం లో కలిసి విన్నతు పత్రం ఇవ్వడం ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం గుంతకల్లు మండలం దోసలుడికి ప్రస్తుతం మా గ్రామంలో 6,7, 8 తరగతిలో 53 మంది పిల్లలు ఉన్నారని కాబట్టి హైస్కూల్ గా మార్చేందుకు అవకాశం ఉన్నందున తమని అభ్యర్థిస్తున్నామని ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఆరు ఏడు ఎనిమిది తరగతులలో 29 నుంచి 53 మంది పిల్లలు ఉంటే ఆ ప్రాథమికోన్నత పాఠశాలను హైస్కూల్ గా అభివృద్ధి చేయవచ్చు అని ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారిని కోరడమైనది.

# స్వతంత్రం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహా గొప్ప వ్యక్తి





**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈరోజు స్వాతంత్ర సమర యోధుడు భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ గారి వర్ధంతి సందర్భంగా గుంతకల్ పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లా సర్కిల్లో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘననివాళులు అర్పించిన గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆజాద్ పూర్తి జీవితం దేశం కోసం, దేశ ప్రజల కోసం, స్వాతంత్ర కోసం త్యాగం చేశారు. హిందూ ముస్లిం ఐక్యత మరియు లౌకికవాదం సోషలిజాన్ని సమర్థించారు. అల్ హిలాల్ అనే దినపత్రికను స్థాపించి ప్రజలను ఉద్యమకారులుగా ప్రేరేపించారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు అనేక అత్యున్నత విద్య విధానాలను ప్రవేశపెట్టారు. ఆయన పుట్టినరోజును జాతీయ విద్య దినోత్సవం గా జరుపుకోవాలని జరుగుతుంది. ఇలాంటి మహనీయుల గురించి రేపటి భావి తరాల భవిష్యత్తు అయిన పిల్లలకు, యువత కు తెలిసేలా చేయడం ద్వారా వారి జీవితాలు ప్రేరేపించబడి ఉన్నత స్థాయికి ఎదుగుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ ,తలారి మస్తానప్ప, లాయర్ కృష్ణారెడ్డి , అంజి , హనుమంతు , కౌన్సిలర్లు, ఇన్చార్జిలు గుంతకల్ మండలం కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు, మైనారిటీ నాయకులు గుజిరి కాజా ఫ్రూట్ మస్తాన్, రంజాన్ మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రాజరాజేశ్వరీ అమ్మవారి యాత్రా





అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్న భక్తులు

అన్ని రకాల ఏర్పాట్లు చేసిన యాత్రా కమిటీ సభ్యులు

బందోబస్తు ఏర్పాటు చేసిన ఎస్. ఐ సత్యన్నారాయణ

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండలం దళ్ళవలస గ్రామంలో రాజరాజేశ్వరీ అమ్మవారి జాతర మహోత్సవాలు గ్రామ సర్పంచ్ కిలాన జ్యోతి ,తిరుమల రావు,రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కిలాన సూర్యారావు తో పాటు గ్రామ పెద్దల పర్యవేక్షణ లో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి . ప్రతీ రెండేళ్లకు ఒకసారి జాతర మహోత్సవాలను వైభవంగా నిర్వహించడం ఇక్కడ ప్రజల ఆనవాయితీ. శ్రీకాకుళం , విజయనగరం , విశాఖపట్నం జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి రాజులమ్మ దర్శనం చేసుకుంటారు. వేలాది మంది యాత్రకు విచ్చేయడంతో యాత్రా కమిటీ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చేశారు.పొందూరు



పట్టణ 4 వ ఎంపీటీసీ బాడాన హారిక , బాడాన శేషగిరి దంపతులు యాత్రా వేడుకల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దళ్లవలస సర్పంచ్ కిలాన జ్యోతి తిరుమల రావు , మాజీ తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కిలాన సూర్యారావు మాట్లాడుతూ గత 56 సంవత్సరాలుగా ఫిబ్రవరి నెలలో రాజరాజేశ్వరీ అమ్మవారి యాత్రా మహోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ ఒక్కరూ రాజులమ్మ తల్లిని తమ ఇంటి కుల దైవంగా భావిస్తారన్నారు.రెండవ వత్సవలసగా దళ్లవలస గ్రామంలో జరిగే యాత్రకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ,తల్లిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. ఆ తల్లిని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసమన్నారు. .యాత్ర వేడుకలో భాగంగా ఎటువంటి అల్లర్లు జరగకుండా పొందూరు ఎస్. ఐ సత్యన్నారాయణ పటిష్ఠమైన బందోబస్తూ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాత్ర మహిస్తవలలో ఎటువంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడరాదని తెలిపారు. అల్లర్లు , గొడవలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా ఈ యాత్ర సమయంలో శ్రీకాకుళం వెళ్ళే ప్రయాణీకులు రాపాక కింతలి రహదారి మార్గం గుండా కాకుండా రాపాక జంక్షన్ నుండి చిలకాపాలెం మీదుగా వెళ్ళాలని సూచించారు.

## సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** మండల కేంద్రంలో 2023 -24 ఆర్థిక సంవత్సరంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో జరిగిన పనులపై ఎంపిడిఓ మన్మథ రావు ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి శ్రీకాకుళం జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయం నుండి జిల్లా నిఘా అధికారి స్వరూప రాణి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం నిధులతో ఇంజనీరింగ్ విభాగం అధికారులు సమన్వయంతో జరిగిన బిల్డింగ్ పనులు తో పాటు వేతనదారులు ఉపాధి కల్పించేందుకు గ్రామాలలో చేసిన చెరువులు ,కాలువ పనులపై ,వేతన చెల్లింపుల తీరుపై సోషల్ ఆడిట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్వరూప రాణి మాట్లాడుతూ అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో ఎన్నికల నిబంధనలను పాటిస్తూ విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.పి నాయుడు , ఏ.పి. ఓ పైల శ్రీనివాస రావు , డి.ఆర్.పి.లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వైసిపి కౌన్సిలర్ పై కమీషనర్ గరం గరం



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు అత్యవసర సమావేశం జరిగింది ఈ సమావేశంలో పలు పనులు చేయాలని కౌన్సిలర్లు కమిషనర్ కు చైర్మన్ భవాని విన్నవించుకున్నారు ఈ సందర్భంగా శనివారం కౌన్సిల్ సమావేశంలో 14వ వార్డ్ కౌన్సిలర్ స్థానిక తిలక్ నగర్ లో సరస్వతి విద్యా మందిరం దగ్గర రైల్వే బ్రిడ్జి గుండా కసాపురం దేవస్థానం వెళ్లేవారు అలాగే తిలక్ నగర్ రాజేంద్రనగర్ సత్యనారాయణపేట ఆ కాలనీలోఎవరైనా చనిపోతే ఈ స్మశాన వాటిక కు ఈ దారి వెంబడి పోవాల్సిందే మురికి కాలువ నిండి చెత్త పేరుక పోయి మురుగమయంగా ఈ రహదారి ఉన్నది దుర్వాసనతో ప్రజలు ముక్కు మూసు కొని పోయే పరిస్థితి ఉంది అలాగే శవాలు కింద పడిపోయే పరిస్థితి కూడా ఉన్నది ఈ విషయాన్ని 14 వ వార్డు కౌన్సిలర్ కమిషనర్ ను అడగగా కమిషనర్ ఆ కౌన్సిలర్ కు అది రైల్వే స్థలము మనమేం చేయలేము అని గరం గరంగా చిందులు తొక్కారు చైర్మన్ కలగజేసుకొని రేపు ఉదయమే నిలిచి ఉన్న మురికి నీరును బురదను తొలగించాలని కమిషనర్ కి చెప్పడం జరిగింది. దాంతో సద్దుమణిగిన కమిషనర్

## చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పునరుద్ధరిస్తున్నాం

పంచాయతీ కార్యదర్శి బి శివరామకృష్ణ.

సంపూర్ణ పారిశుధ్యం దిశగా చింతపర్రు గ్రామం గ్రామస్తులు సహకరించాలి.



**పాలకొల్లు, ఫిబ్రవరి 22, ప్రజాజ్యోతి న్యూస్ :** సంపూర్ణ పారిశుధ్యం దిశగా చింతపర్రు గ్రామాన్ని తయారు చేయడానికి కృషి చేస్తున్నామని, అందువల్ల గ్రామస్తులంతా సహకరించాలని ఆ గ్రామ కార్యదర్శి బి శివరామకృష్ణ కోరారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. దీనికోసం తడి చెత్త,పొడి చెత్త వేరువేరుగా సేకరిస్తున్నామని అందువలన గ్రామస్తులంతా ఆయా ప్లాస్టిక్ తొట్టిల్లో వేసి సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ గణేష్, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## బాపట్ల భావనారాయణ స్వామి పుణ్యక్షేత్రాన్ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రోటోకాల్ రిజిస్టర్..

( ఐ వి రంగస్వామి )



**బాపట్ల జిల్లా,ఫిబ్రవరి 21:- (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** సుమారు 300 సంవత్సరాలు పైబడిన బాపట్ల భావనారాయణ స్వామి పుణ్యక్షేత్రమును శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రోటోకాల్ రిజిస్టర్ ఐ వి రంగస్వామి సందర్శించారు అనంతరం ఆలయ ప్రధాన అర్చకులతో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రోటోకాల్ రిజిస్టర్ వేదమంత్రాల పూజలలో పాల్గొన్నారు

## విజయగౌరి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం..



**వేపాడ మండలం, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి , ఉద్యమ నేత అయిన విజయగౌరి కోసం ఇంటింటి ప్రచార లో యుటిఎఫ్ నాయకుడు ఇమంది జగదీష్ సీఐటీయూ నాయకుడు చల్లా జగన్ ఈరోజు వేపాడ మండలంలోని అతవ, సింగరాయి పాటూరు, ఒబాలయ్యపాలెం గ్రామాల్లోని ఉపాధ్యాయ ఓటర్లను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకోవటం జరిగింది. విజయగౌరి విద్యార్థి దశ నుండే ఎస్ఎఫ్ఐ ఉద్యమాల్లో కీలకంగా పనిచేసారని. ఉపాధ్యాయ వృత్తి ప్రారంభ రోజుల నుండి నేటి వరకు యూటీఎఫ్ సంఘంలో కీలకంగా పని చేశారు, యూటీఎఫ్ చేసే ఉధ్యమాల్ల,ఫ్యాప్టో మరియు జేఏసీ చేపట్టే ఐక్య ఉద్యమాల్లో ముందు వరుసలో ఉండి సమస్యలపై గలమెత్తారు,ఉన్నత పాఠశాలలో చదివే బాలికలు “న్యాప్ కిన్స్” సాధించడానికి మహిళా ఉపాధ్యాయుల్ని ఏకం చేసి ఉద్యమాలు ద్వారా సరపరా జరిగేటట్లు చేశారు,కేజీబీవీ మరియు ఏపీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలపై,ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయుల సమస్యలపై జరిగే ఉద్యమాలికి నాయకత్వం వహించారని.. పెద్దల సభను రాజకీయ సభగా మార్చొద్దు అని, పెద్దల సభకు పోరాటపటిమ కలిగి, విద్యారంగ సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తి ని పంపాలని కోరారు. వారందరూ విజయగౌరీ వెన్నంటే నడుస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. వేపాడ మండల ప్రధాన కార్యదర్శి ఇమంది.జగదీశ్వర రావు, సి ఐ టీ యూ జిల్లా నాయకులు చల్లా .జగన్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాకలపాటి రఘువర్మ విజయానికి కృషి చేయాలి అంటున్న టిడిపి నాయకులు..



**విజయనగరం జిల్లా, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** ఉత్తరాంధ్ర ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పార్టీ కార్యాలయం అశోక్ బంగ్లాలో పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు, రాష్ట్ర మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ పార్లమెంట్ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు మరియు విజయనగరం నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు ఇందుకూరి సుబ్బలక్ష్మి , పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి ఐ.వి.పి. రాజు మరియు పార్టీ ముఖ్యనాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో ఎన్నికల ప్రచారం జరుగుతున్న తీరుని సమీక్షించారు, అదేవిధంగా ఓటర్లు అందరినీ కలిసి కూటమి ప్రభుత్వం మద్దతు తెలుపుతున్న ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ విజయానికి కృషి చేసేలా శ్రేణులు అందరు పని చేయాలని కోరారు.

## శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానం నందు వెండి రథోత్సవం



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈరోజు కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం కసాపురంలో శనివారం సందర్భంగా వెండి రథోత్సవం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, వేద పండితులు, అర్చకులు, గ్రామ ప్రజలు , భక్తులు పాల్గొన్నారు.

## దేశ ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహా గొప్ప వ్యక్తి: గుమ్మనూరు నారాయణస్వామి



**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** ఈరోజు స్వాతంత్ర సమర యోధుడు భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ గారి వర్ధంతి సందర్భంగా గుంతకల్ పట్టణంలోని ట్రావెల్స్ బంగ్లా సర్కిల్లో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘననివాళులు అర్పించిన గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి ఆయన మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆజాద్ పూర్తి జీవితం దేశం కోసం, దేశ ప్రజల కోసం, స్వాతంత్ర కోసం త్యాగం చేశారు. హిందూ ముస్లిం ఐక్యత మరియు లౌకికవాదం సోషలిజాన్ని సమర్థించారు. అల్ హిలాల్ అనే దినపత్రికను స్థాపించి ప్రజలను ఉద్యమకారులుగా ప్రేరేపించారు. విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు అనేక అత్యున్నత విద్య విధానాలను ప్రవేశపెట్టారు. ఆయన పుట్టినరోజును జాతీయ విద్య దినోత్సవం గా జరుపుకోవాలని జరుగుతుంది. ఇలాంటి మహనీయుల గురించి రేపటి భావి తరాల భవిష్యత్తు అయిన పిల్లలకు, యువత కు తెలిసేలా చేయడం ద్వారా వారి జీవితాలు ప్రేరేపించబడి ఉన్నత స్థాయికి ఎదుగుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ ,తలారి మస్తానప్ప, లాయర్ కృష్ణారెడ్డి , అంజి , హనుమంతు , కౌన్సిలర్లు, ఇన్చార్జిలు గుంతకల్ మండలం కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు, మైనారిటీ నాయకులు గుజిరి కాజా ఫ్రూట్ మస్తాన్, రంజాన్ మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు తవ్వించాలి..

జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశాలు..
జల వనరులు సంరక్షణకు ప్రత్యేక దృష్టి..
ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలి..
అధికారులకు కలెక్టర్ దిశ నిర్దేశం..



**బాపట్ల, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** భూగర్భ జలాల పెరుగుదలకు అంగన్వాడి కేంద్రాల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. భూగర్భ జలాల పెరుగుదలపై సంబంధిత శాఖల అధికారులతో శనివారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్ లో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.జలవనరులను సంరక్షించడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ చెప్పారు. వర్షపునీటిని ఒడిసిపట్టేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వ భవనాలపై కురిసే వర్షపు నీరు నేరుగా భూమిలోకి వెళ్లేలా ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. ప్రజా ప్రయోజనం కోసం కోసం ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు చేరుకోవాలన్నారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రతి అంగన్వాడి కేంద్రం వద్ద ఇంకుడు గుంతల నిర్మాణాలపై ఆయన ఆరా తీశారు. 261 ఇంకుడు గుంతలు నిర్మాణానికి ప్రభుత్వం లక్ష్యంగా ఇచ్చిందని, అందులో 112 పూర్తకాగ, 129 నిర్మాణంలో ఉన్నాయన్నారు. మిగిలిన 18 ఇంకుడు గుంతల నిర్మాణాలకు భూసేకరణ చేపడుతున్నామని కలెక్టర్ కు, పంచాయతీరాజ్ ఎస్ ఈ వివరించారు. నిర్దేశిత లక్ష్యాలను యుద్ధ ప్రాతిపదికన ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఎస్. ఈ ని ఆయన ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల్లో 190 మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రభుత్వం లక్ష్యాలను ఇచ్చిందన్నారు. అందులో లక్ష్యాలను పూర్తి చేయడమైనదని గ్రామీణ నీటి సరఫరా అధికారులు జిల్లా కలెక్టర్ వివరించారు , అదేవిధంగా మంచినీటి సరఫరా లో ఇచ్చిన లక్ష్యాలను కూడా పూర్తి చేసామని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పెండింగ్ పనులు ఉంటే వాటిని ఈ నెలాఖరుకు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. 73 అంగన్వాడీ కేంద్రాలలో విద్యుత్ కనెక్షన్లను ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. అందులో 46 కనెక్షన్లకు సర్వీస్ వైర్ ఏర్పాటు చేయగా, మిగిలిన 27 కనెక్షన్లను ఈనెలాఖరికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను ఈ నెలాఖరులోపు పూర్తి చేసి నివేదిక అందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పిడి ఉమా, పంచాయతీరాజ్ ఇంచార్జి ఎస్ఈ జి రతన్ బాబు, ఆర్.డబ్ల్యూ.ఎస్ డీ.ఈ మాధవి, ఏపీ సీపీడీసీఎల్ డి. ఈ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వద్దనండి పర్యావరణని కాపాడండి...

ర్యాలీలోవక్తల పిలుపు..
మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ, మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ర్యాలీ..









**బాపట్ల, ఫిబ్రవరి 23 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్లాస్టిక్ రహిత సమాజం స్థాపన కోసం ప్రజల్లో అవగాహన కు బాపట్ల మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మరియు మహిళా సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో"ప్లాస్టిక్ వద్దనండి, పర్యావరణాన్ని కాపాడండి అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని బాపట్ల పట్నంలోని సరస్వతీ మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల వద్ద బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ పురుషోత్తం జండా ఊపి ప్రారంభించారు. మానవ జీవితాన్ని ప్లాస్టిక్ ఎలా ఆక్రమించిందో, కూరగాయలు పూలు పళ్ళు ఉప్పులు పప్పులు పెరుగు పాలు బట్టలు మందులు అన్ని ప్లాస్టిక్ లో వస్తున్నాయి అని, మన ఇంటి ముందు రోడ్డు మీద చెత్త పారని మురుగుకాలువ అంతా ప్లాస్టిక్ మయం. ఇది మనకు తేలికగా కనిపిస్తున్న కనిపించని ఆక్రమణ చాలా ఉంది. అందువలన ప్రతి ఒక్కరూ గుడ్డ సంచులను ఉపయోగించి ప్లాస్టిక్ సంచులను (అనగా కవర్లను) ఉపయోగించవద్దని ర్యాలీలో వక్తలు పిలుపునిచ్చినారు. ఈ సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ డాక్టర్ శరత్ బోస్ మాట్లాడుతూ,మనం పారేసిన ప్లాస్టిక్ నుండి సూర్య రశ్మి మూలన మరియు ఇతర రసాయనిక ప్రక్రియల వల్ల బిస్ఫెనాల్స్, థాలేట్స్ వంటి రసాయనాలు బయటికి వచ్చి మనుషులు జంతువుల శరీరాల్లో చేరి హార్మోన్ల సమతుల్యత ని దెబ్బ తీస్తుందన్నారు. దీంతో పిల్లలు పుట్టక పోవటం ,ఊబకాయం, మెటబాలిక్ జబ్బులు అంటే మధుమేహం, రక్తపోటు మరియు క్యాన్సర్ల కు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. ప్లాస్టిక్స్ క్రమేణా వృద్ధి చెంది కంటికి కనపడని సైజ్ లో అంటే మైక్రోప్లాస్టిక్స్ గా మన రక్తం లోకి ప్రవేశించి రక రకాల జబ్బులకు కారణమవుతున్నాయి అని అన్నారు. ప్రతి ఒక్కరూ అవగాహనతో ప్లాస్టిక్ ను వినియోగించుకోకుండా ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపన కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ మనం చెత్తతో మూట కట్టి పారవేసిన ప్లాస్టిక్ సంచులను ఆహారమనుకొని తిని ఆవులు, గేదెలు వంటి మూగ జీవిలు వాటి ప్రేగులకు అడ్డుపడటం మూలాన జబ్బులబారిన పడి చనిపోతున్నాయి అని అన్నారు. మురుగు కాలువలు నిండి పోయి నీటి ప్రవాహాన్ని తగ్గించి దోమలు ఈగలు మరియు దుర్గంధం వ్యాప్తికి దోహద పడుతున్నాయి, కాలువల నుంచి సముద్రం లోకి ప్రవేశించి సముద్ర జీవుల్ని నాశనం చేస్తున్నాయి, పారవేసిన ప్లాస్టిక్ తాళ్ళ వలల్లో ఇరుక్కుని తిమింగలాలు వంటి పెద్ద పెద్ద జంతువులు సహితం నాశనమవుతున్నాయి అని ఆవేదన చెందారు. పరిస్థితి చివరికి జీవ జాతి మనుగడను దెబ్బ కొట్టేంతగా పరిణమించింది, మనం చేజేతులా తెచ్చుకున్న సమస్యను పరిస్థితి చేజారే లోపల మనమే పరిష్కరించుకోవాలి అని గమనించి ప్రతి ఒక్కరూ గుడ్డ సంచులను ఉపయోగించాలని కోరారు. మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మరియు మానవతా జాయింట్ సెక్రెటరీ కోలా పద్మజ మాట్లాడుతూప్లాస్టిక్ వద్దనండి పర్యావరణను కాపాడండి ,జీవకోటిని రక్షించండి, విద్యార్థులు తల్లిదండ్రులు మంచి అవగాహనతో ప్లాస్టిక్ వస్తువులను ముఖ్యంగా వాటర్ గ్లాస్ లను టీ కప్పులను భోజనాలు చేసే విస్తర్ల సైతం విస్మరించి గుడ్డ సంచులను కాగితపు గ్లాసులను కప్పులను ఉపయోగించుకోవాలని విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కోరారు.ర్యాలీ ప్రధాన వీధుల గుండా ఆంజనేయ స్వామి గుడి, స్టేట్ బ్యాంకు రోడ్డు,గడియార స్తంభం, జి బి సి రోడ్డు మీదగా ఎమ్మార్వో కార్యాలయం వద్ద ముగించారు కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ ఉపాధ్యక్షులు ఎం. సుబ్బారావు,సంస్థ సెక్రటరీ ఎం ప్రసన్నాంజనేయులు, సభ్యులు గురజాల శ్రీనివాసరావు డాక్టర్ విజయ్ కుమార్ డాక్టర్ జి శాంతారామ్, హరిప్రసాద్, రఘురాం బి. అనంత కుమారి, మహిళా సమాఖ్య సెక్రెటరీ ప్రసన్న లక్ష్మి, మంజులత, కన్యాకుమారి, ట్రెజరర్ కేశవులు, వాసుదేవరావు, సూరిబాబు, జి వెంకటేశ్వర్లు బి. వంశీ దీపక్, ఏ .రవికుమార్,కే రవీంద్ర,
పట్టణంలోని అగ్రికల్చర్ కాలేజీ, సరస్వతీ మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాల, ఏవివి ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాల, ఫుడ్స్ ఫుడ్ అండ్ సైన్స్ టెక్నాలజీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎన్సిసి ,ఎన్ఎస్ఎస్, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్లు సిహెచ్ కరుణ శ్రీనివాసరావు పట్టణ పోలీసులు తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల దర్యాప్తు త్వరితగతిన పూర్తి చేయాలి..

కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్..
ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలి..
పోలీస్ స్టేషన్ వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదగా ఉండాలి..
ప్రతి ఫిర్యాదుదారుడికి రసీదు ఇవ్వాలి..
నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ ఆదేశాలు..





**కాకినాడ, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** జిల్లాలోని పోలీస్ స్టేషన్ లలో పెండింగ్ కేసులను త్వరితగతిన దర్యాప్తు పూర్తిచేయాలని కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జిల్లా పోలీస్ అధికారులతో, ఎస్పీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కేసులు దర్యాప్తులో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారులకు ఇచ్చిన కంప్లైంట్ కు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. మహిళల రక్షణ కు ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నంబర్లను బహిరంగ ప్రదేశాలలో ప్రదర్శించాలని చెప్పారు.కాకినాడ జిల్లా లో కాకినాడ, పెద్దాపురం డివిజన్ పరిధిలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలు, ఇతర కేసుల నమోదు, దర్యాప్తులపై పోలీస్ స్టేషన్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసు అధికారులు గ్రామాల సందర్శన తప్పనిసరిగా చేయాలి అన్నారు.మహిళా హాస్టల్స్ చుట్టుపక్కల సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పగలు,రాత్రి గస్తీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వారి సమస్యలపై ఎప్పటికప్పుడు ఫోకస్ చేయాలన్నారు. పోలీస్ ఆఫీసర్స్ మరియు న్యాయ వ్యవస్థ అధికారులతో సమన్వయంతో ఉండి మార్చి ఎనిమిదో తేదీన జరగబోయే లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ పడేటట్లు చూడాలన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి పోలీస్ స్టేషన్ కు ఒక డ్రోన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.
మహిళ రక్షణ కు స్కూల్స్ వద్ద, ఓపెన్ డ్రింకింగ్ ,ట్రాఫిక్ నియంత్రణ కోసం డ్రోన్ సాంకేతిని ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. రహదారి ప్రమాదాలు నియంత్రించడం కోసం ముఖ్య కూడళ్లలో ప్రమాదకర మలుపులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఏపీపీఎస్సీ గ్రూప్ 2 ఎగ్జామ్స్ బందోబస్తు, మహాశివరాత్రి అలాగే ఎమ్మెల్సీ ఎలక్షన్స్ బందోబస్తు కోసం పోలీస్ అధికారుల కు ఎస్పీ పలు సూచనలు చేశారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ పరిపాలన ఎం.జె.వి భాస్కరరావు, ట్రైనీ ఏ ఎస్ పి కుమారి సుస్మిత, కాకినాడ ఎస్.డి.పి.ఓ మనీష్ దేవరాజ్ పాటిల్ , పెద్దాపురం ఎస్.డి.పి.ఓ శ్రీ హరి రాజు సర్కిల్ ఇన్స్పెక్టర్లు, స్టేషన్ హౌస్ అధికారులు, డిసిఆర్బి, డి టి ఆర్ బి, ఐటి కోర్, జిల్లా లోని సిఐలు మరియు ఎస్సై లు పాల్గొన్నారు.

## కాకినాడ పట్టణంలో
## డ్రైవింగ్ రూల్స్ పాటించని వారిపై కేసులు..

మైనర్ డ్రైవింగ్, సెల్ఫోన్ డ్రైవింగ్ పై డ్రోన్లతో స్పెషల్ డ్రైవ్ ..
92 వాహనాలు సీజ్..





**కాకినాడ, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** కాకినాడ పట్టణం లోని ట్రాఫిక్ అడ్డంకులు అవరోధాలు నివారించాలనే ఉద్దేశంతో డ్రోన్ కెమెరా ద్వారా ట్రాఫిక్ పర్యవేక్షణ చేస్తున్నట్లు కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో కాకినాడ ఎస్ డి పి ఓ, ఏ ఎస్ పి దేవరాజ్ మనిష్ పాటిల్ పర్యవేక్షణ లో, కాకినాడ ట్రాఫిక్ వన్ టౌన్,టూ టౌన్ ఇన్స్పెక్టర్లు ఎన్ రమేష్, డి రామారావు మరియు ట్రాఫిక్ యస్.ఐ లు కాకినాడ మెయిన్ రోడ్ లో ట్రాఫిక్ రూల్స్ పాటించని వాహనాదారులపైనా,రాంగ్ పార్కింగ్ చేసిన వాహనాలపైనా "డ్రోన్ కెమెరా" ను ఉపయోగించి శనివారం వినూత్నంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మొత్తం 92 కేసులను నమోదు చేశారు. వీటిలో నాలుగు మైనర్ డ్రైవింగ్, 5 మాడిఫైడ్ సైలెన్సర్స్, ఆరు రాంగ్ పార్కింగ్, ఆరు నో డ్రైవింగ్ లైసెన్స్, 31 సెల్ ఫోన్ డ్రైవింగ్, 40 ట్రిపుల్ రైడ్ కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. "డ్రోన్ కెమెరా" ద్వారా రాంగ్ పార్కింగ్ చేసిన వాహనాలను గుర్తించి, వాటిని టోయింగ్ వెహికల్ సహాయమంతో ట్రాఫిక్ రెండవ పోలీస్ స్టేషన్కు తరలించారు. అదేవిధంగా డ్రోన్ కెమెరా ఉపయోగించి సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తున్న వాహనదారులను, ట్రిపుల్ డ్రైవింగ్ చేసిన వాహనదారులను గుర్తించి వాహనాలను స్టేషన్కు తరలించి, వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చి జరిమానాలు విధించారు. ఇకనుంచి పట్టణంలో ట్రాఫిక్కు ఎటువంటి ఇబ్బందులు కలగజేసిన ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ హెచ్చరించారు.

## నన్నయ వర్సిటీ అభివృద్ధికి పూర్తి సహకారం.

అన్ని విధాలుగా సహకరిస్తాం వీసీతో కలెక్టర్ ప్రశాంతి..
పరస్పర సహకారం తో పని చేద్దాం వీసీ ప్రసన్న శ్రీ..



**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని పి ప్రశాంతి పేర్కొన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కి నూతన వీసీగా నియమితులైన ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ కి తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి శుభాకాంక్షలు తెలిపారు.శనివారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ను విసి కలిసి పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ జిల్లాకు ప్రతిష్టాత్మక మైన ఆదికవి నన్నయ యూనివర్సిటీకి డైనమిక్ ఉమెన్ వీసీగా రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. విశ్వవిద్యాలయంలో ఉన్న సమస్యలు పరిష్కరించి విశ్వ విద్యాలయాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. దానికి కావలసిన సహాయ సహకారాలు జిల్లా యంత్రాంగం నుండి అందిస్తామని తెలిపారు.విశ్వవిద్యాలయంలో మహిళలకు ప్రయోజనకరమైన , ఆర్థిక స్వావలంబన కోసం నూతన కోర్సులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ కోరారు. మహిళా సాధికారత కు సంబంధించిన అంశాలపై కలిసి పని చేద్దామని వీసీ ప్రసన్న శ్రీ ఈ సందర్భంగా అన్నారు.

## టి నరసాపురంలో
## అభయ రక్షక దళం అవగాహన కార్యక్రమం..




**టీ నర్సాపురం,ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఏలూరు జిల్లా లో అభయ రక్షక దళం ముమ్మర గస్తీ నిర్వహిస్తోంది.ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల పై మహిళలు, బాలికలు, వృద్ధుల రక్షణ కోసం అభయ రక్షక దళం జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది.అభయ రక్షక దళ సభ్యులు శనివారం టీ నర్సాపురం మండలంలో గస్తీ నిర్వహిస్తూ, సైబర్ నేరాలు, మహిళలపై వేధింపులు, ఇతర భద్రతా సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అభయ వాహనం ద్వారా సైబర్ నేరాలు, సోషల్ మీడియా మోసాలు, మహిళా భద్రత, ఆత్మరక్షణ పద్ధతులపై దృశ్యరూపక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సమాజంలో మహిళలపై నేరాలు తగ్గించడం, భద్రతా, చైతన్యం పెంపొందించడం కోసం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు టీ నర్సాపురం ఎస్సై జయ బాబు తెలిపారు. సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్లు112 (అత్యవసర పరిస్థితుల్లో) 1930 (సైబర్ నేరాలు) 1098 (బాల్య వివాహాలు) ఏలూరు జిల్లా వాట్సాప్ నెంబర్ 9550351100 (అసాంఘిక కార్యకలాపాలు) నిర్మూలన కోసం అత్యవసర సమయాలలో బాలికలు మహిళలు వృద్ధులు సంరక్షణ కోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అవగాహన కార్యక్రమాన్ని టీ నర్సాపురం, బొర్రంపాలెం గ్రామాల్లో జడ్పీ హైస్కూల్,బిసి వెల్ఫేర్ హాస్టల్లో,ఓపెనింగ్ ఏరియాస్ లో రక్షక దళం, మహిళల సంరక్షణ కోసం అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో టి. నరసాపురం ఎస్ఐ జయ బాబు సిబ్బంది పాల్గొన్నారు.

# మహా శివరాత్రికి గోష్పాద క్షేత్రంలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు..

కొవ్వూరు ఆర్డిఓ రాణి సుస్మిత..
భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు..
అధికారులకు ఆర్డీవో ఆదేశాలు..



**కొవ్వూరు, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** మహా శివరాత్రి పర్వదినం రోజున భక్తులు పుణ్య స్నానాలు ఆచరించే విధంగా కొవ్వూరు గోష్పాద క్షేత్రం లో అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని
కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత పేర్కొన్నారు. శనివారం ఉదయం ఆర్టీవో కార్యాలయంలో వివిధ సమన్వయ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం గోష్పాద క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ ఈనెల 26 మహాశివరాత్రి సందర్భంగా పుణ్య స్నానాలకు వొచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానంలో కొవ్వూరు పట్టణంలో నది తీర ప్రాంతంలో 10 పడవలు, 10 మంది గజాతగాళ్ళను ఏర్పాటు చేయాలని మత్స్య శాఖ అధికారులను ఆదేశించారు. మహాశివరాత్రి ఉత్సవాలు ప్రణాళికాబద్ధంగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను సన్నద్ధం చేస్తున్నట్లు ఆమె తెలిపారు. సోమవారం నుంచి బుధవారం వరకు ఎక్కువ మంది భక్తులు కొవ్వూరు చేరుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈనెల 24వ తేదీ సోమవారం శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత సుందరేశ్వరుల కళ్యాణ మహోత్సవం ప్రారంభమవు తుందన్నారు. 25వ తేదీ మంగళవారం నిత్యా ఔపోసన, బలిహారణం, సాంస్కృతిక కార్యక్రమా లు ఉంటాయన్నారు. 26 వ తేదీ బుధవారం మహాశివరాత్రి పర్వదినం రోజున పుణ్య స్నానాలు, రుద్రాభిషేకాలు, అర్థ రాత్రి లింగో ద్భవ కాలంలో అభిషేకాలు ఉంటాయని తెలిపారు. గోష్పాద క్షేత్రంలో పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ దీపాలు, త్రాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్, టీ నాగేంద్ర కుమార్ ను ఆర్డీవో రాణి సుస్మిత ఆదేశించారు. పార్కింగ్, బందోబస్తు పగడ్బందీగా నిర్వహించాలని పోలీసు అధికారు లు ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం స్నాన ఘట్టలలో బారి కెట్లు ఏర్పాటు చేయాలని, విద్యుత్ శాఖ ఏ ఈ, జి. మణికంఠ రాజును ఆదేశించారు. గోదావరి ఘాట్లను ఎటువంటి అగ్ని ప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ఘాట్లను శుభ్రపరిచే విధంగా చర్య లు తీసుకోవాలని అగ్ని మాపక శాఖ అధికారులను ఆదేశించారు. ఘాట్ల ను శుభ్రపరిచే విధంగా మునిసిపల్ అధికారులతో కలిసి చర్యలు తీసుకోవాలని అగ్ని మాపక శాఖ అధికారులను కోరారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఏటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా మహా శివరాత్రిఉత్సవాలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి, జి. దేవ కుమార్ మాట్లాడుతూ కొవ్వూరులో ఈనెల 25వ తేదీ అర్ధరాత్రి నుండి ట్రాఫిక్ కు అంతరాయం రాకుండా డైవర్షన్ చేసినట్లు చెప్పారు. కొవ్వూరు బైపాస్ నుండి ఏ ఎస్ ఆర్ లాడ్జి దగ్గర నుం డి డీఎస్పీ కా ర్యాలయం మీదుగా రైల్వే స్టేషన్ నుండి కాటన్ విగ్రహం వరకు ట్రాఫిక్ ను మళ్ళించామని అన్నారు. రాజమండ్రి నుంచి వచ్చే వాహనాలు కూడా కాటన్ విగ్రహం నుండి ఎ ఎస్ ఆర్ లాడ్జి వద్దకు ట్రాఫిక్ ను మళ్ళిం చడం జరిగిందన్నారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి సహకరించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమి షనర్ టి రాజేంద్రకుమార్, ఆర్ %డ%బి డి ఈ, బివి రమణ, ఏ ఈ,ఏజీ ఆ ర్ బి,జి. మణి కంఠ రాజు, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ, జే.సంధ్య, ఇన్స్పె క్టర్ ఆఫ్ ఫెసరీస్, పి కృష్ణవేణి, ఆలయ అర్చకులు యం. శ్రీనివాస మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లెలో డా బి ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో...
# మంత్రి డోలా ఆకస్మిక తనిఖీ..





పేద విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుంది..
డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో మంత్రి డోలా ఆకస్మిక తనిఖీ
ు విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలి..

**బాపట్ల జిల్లా ఫిబ్రవరి 21:- (ప్రజాజ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** పేద విద్యార్థుల కోసం కూటమి ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుందని, విద్యార్థులు కష్టపడి చదివి తమ తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు బాపట్ల జిల్లా రేపల్లెలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలను మంత్రి ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగది మరుగుదొడ్ల పరిసరాలు పరిశీలించారు పాఠశాల ఆవరణలో అపరిశు భ్రతపై ప్రిన్సిపల్ పై మంత్రి డోలా అసహనం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులతో నేరుగా వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు అనంతరం విద్యార్థులతో నేలపై కూర్చొని తో కలిసి భోజనం చేశారు ఈ సందర్భంగా మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం ఎంత ఖర్చునైనా భరిస్తుందన్నారు మీ తల్లిదండ్రులు పడుతున్న కష్టాలు గమనించాలని కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలు నెరవేర్చాలని విద్యార్థులకు మంత్రి సూచించారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పి-4 మోడల్ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

-: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,
-: క్షేత్రస్థాయిలో నగరంలోని 41వ వార్డు సచివాలయం పరిధిలో ఉన్న వెంకటేశ్వర నగర్ లో పి-4 మోడల్ సర్వేను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**అనంతపురం, ఫిబ్రవరి 22 :** పి-4 మోడల్ సర్వే పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని 41వ వార్డు సచివాలయం పరిధిలో ఉన్న వెంకటేశ్వర నగర్ లో పి-4 మోడల్ సర్వేను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఇందులో భాగంగా సర్వేలో ఏదైనా సందేహం ఉందా, ఎందుకోసం ఈ సర్వే చేశారు అనేది అర్థమైందా, ఈ సర్వే ఎందుకు ఉపయోగపడుతుందని అనుకుంటున్నారు, తదితర పూర్తి వివరాలను జిల్లా కలెక్టర్ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. - ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి-4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) మోడల్ సర్వేను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతోందని, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను గుర్తించేందుకు ఈ సర్వే చేపట్టడం జరుగుతోందన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పథకాలను అందించేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని, పి-4 మోడల్ సర్వే గురించి ఇతరులకు కూడా తెలియజేయాలని, వారికి కూడా ఇది ఉపయోగపడుతుందని సూచించారు. గడువులోపు సర్వేని పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బందితో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ సర్వే వేగంగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించి సచివాలయ సిబ్బంది చేయాల్సిన పారామీటర్లను సరైన పద్ధతిలో చేస్తూ పురోగతిలోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
- ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ బాలరాజు, ఎంహెచ్ఓ విష్ణుమూర్తి, వార్డు అడ్మిన్ సెక్రటరీ సరోజ, వార్డు రెవెన్యూ సెక్రెటరీ రోజ, తదితరులు పాల్గొన్నారు.

## మిరియం వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న దారపనేని



**కనిగిరి ఫిబ్రవరి 22 :** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు పంచాయతి పరిధిలోని పోతవరం గ్రామ వాస్తవ్యులు మిరియం సుబ్బరాయుడు శ్రీమతి వైదేహి దంపతుల కుమారుడు చిరంజీవి వెంకటేష్, కడప జిల్లా పోరుమామిళ్ల మండలం కమ్మవారిపల్లె గ్రామ వాస్తవ్యులు చెరుకూరి చెన్నకేశవులు శ్రీమతి లక్ష్మీదేవి దంపతుల కుమార్తె చరిత ల వివాహ వేడుకలు శనివారం రాత్రి గుంటూరు పట్టణంలోని కొమ్మినేని గార్డెన్స్ నందు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్దన్ రావు అండ్ బ్రదర్స్, మిరియం, గురువయ్య, నాగినేని రమేష్ బాబు, మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, మిరియం వారి కుటుంబ సభ్యులు, చావ వారి కుటుంబ సభ్యులు, చెరుకూరి వారి కుటుంబ సభ్యులు , బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ మద్ది స్వామికి వైభవంగా పంచామృతాభిషేకం..





**జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** జంగారెడ్డిగూడెం మండలం గురవాయి గూడెం గ్రామంలో తెల్ల మద్ది చెట్టు క్రింద స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయం వద్ద శనివారం స్వామివారి అభిషేకసేవ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ముఖమండపంపై స్వామివారి ఉత్సవమూర్తికి అర్చక స్వాములు శాస్త్రోక్తంగా పంచామృత అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ సిబ్బంది భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఆలయం వద్ద ఉన్న అన్నదాన సత్రంలో అధిక సంఖ్యలో భక్తులు స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారు. శ్రీస్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి. చందన తెలిపారు.

## చందక నానిబాబు కి పరామర్శించిన మురళీరాజు..



**ిబ్రవరి 21:- (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** వేములపాలెం గ్రామానికి చెందిన చందక ానిబాబు కి తండ్రి చందక కృష్ణ ఇటీవల మరణించారు. నానిబాబు ని వారి కుటుంబంని పరామర్శించిన ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లొండా బాబు మేక చంటిబాబు దేవ లక్ష్మణ్ ఎంపీటీసీ నానిపల్లి చంటి కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు జువ్వల దొరబాబు తుపాటి బాబ్జి, కోలా సూరిబాబు నల్లా వెంకటేష్ యాళ్ల యేసు ముడదా యేసు తదితరులు పాల్గొన్నారు

## అన్నవరం దేవస్థానంలో అన్నదానానికి లక్ష రూపాయ విరాళం..

గేదెల వరలక్ష్మి వెంకన్న బాబు దంపతులు..



**అన్నవరం (ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్)** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం అన్నదానాము జరిపించుటకు దేవస్థానం ట్రస్ట్ కి విశాఖపట్నం కి చెందిన గేదెల వరలక్ష్మి వెంకన్న బాబు దంపతులు ఏప్రిల్ 9వ తారీఖున జరిగే అన్నదానానికి లక్ష రూపాయలు బాండ్ను దేవస్థానం గార్డెన్ కృష్ణ కి అందజేయడం జరిగింది

## గుమ్మరేగుల గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం..



**అన్నవరం (ప్రజా జ్యోతి రిపోర్టర్) బి ఎస్ వి ప్రసాద్..** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాల మేరకు శనివారం రౌతులపూడి మండలం గుమ్మరేగుల గ్రామంలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్స్ సందర్భంగా ఎలక్షన్ కోఆర్డినేటర్ రమణ ఆధ్వర్యంలో ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్సీ పరిశీలకులు గంట నూకరాజు రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ పైల సాంబశివ మాజీ ఎంపీపీ భాస్కరబాబు ఎంపీపీ గంటిమల్ల రాజలక్ష్మి సర్పంచ్ నందమూరి రాజా మాజీ సర్పంచ్ జట్ల రాజా బొంగు నాని గుమ్మరేగుల గ్రామ టీడీపీ నాయకులు కార్యకర్తలు మరియు కూటమి శ్రేణులు మండల నాయకులు మరియు మండల ఎన్డీయే కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# సైబర్ మోసాలపై అవగాహన తీసుకురావడమే మా లక్ష్యం







- జిల్లా ఎస్పీ పి.జగదీష్
- ప్రజల్లో అవగాహన తేవడానికి ఆటోలకు పోస్టర్లు అతికింపు... ఈ ఆటోల ర్యాలీని ప్రారంభించిన జిల్లా ఎస్పీ
- సైబర్ సురక్ష ( మన భద్రత- మన బాధ్యత) లో భాగంగా వివిధ మార్గాల ద్వారా ప్రజల్ని అప్రమత్తం చేస్తున్న జిల్లా పోలీస్
- డిజిటల్ వాహనాల ద్వారా 90 వేల మందికి చేరువయ్యాం
- టాంటాం ఆటోల ద్వారా 450 గ్రామాలకు వెళ్లి ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాం
- కేబుల్ ప్రసారాలు, హోర్డింగులు ద్వారా సైబర్ నేరాలపై ప్రజల్లో చైతన్యం

**అనంతపురం ఫిబ్రవరి 22:** అనంతపురం జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లోప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు అధికంగా చోటు చేసుకుంటున్న తరుణంలో జిల్లా ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకోకుండా అవగాహన తీసుకురావడమే మా లక్ష్యమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ స్పష్టం చేశారు. "సైబర్ సురక్ష" (మన భద్రత- మన బాధ్యత) కార్యక్రమంలో భాగంగా పోస్టర్లు అతికించిన ఆటోల ర్యాలీని ఆయన శనివారం స్థానిక ఆర్ట్స్ కళాశాల ముందున్న మైదానంలో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. 200 పైగా ఆటోలు పాల్గొన్న ఈ ర్యాలీ నగరంలోని ప్రధాన రహదారులపై కొనసాగింది. ఈసందర్భంగా ఎస్పీ గారు మాట్లాడారు. గత 10 రోజుల నుండీ సైబర్ సేఫ్ అనంతపురము కోసం "సైబర్ సురక్ష ( మన భద్రత- మన బాధ్యత)" కార్యక్రమాన్ని జిల్లాలో చేపట్టామన్నారు. నిరక్షరాస్యుల నుండీ ఉన్నత చదువులు చదివిన వారి వరకు సైబర్ నేరాల పట్ల అవగాహన చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమం ఆరంభం రోజు నుండీ 3 డిజిటల్ వాహనాలను రంగంలోకి దింపి సైబర్ నేరాలు నిరోధించడానికి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై విద్యార్థులు, ఉద్యోగులు... ఇలా అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తెస్తున్నామన్నారు. దీని వల్ల జిల్లాలో 90 వేల మంది ప్రజలకు చేరువయ్యామన్నారు. అంతేకాకుండా... జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధుల్లో టాంటాం ఆటోలను తిప్పి ఆడియో ద్వారా అవగాహన చేస్తున్నామని... ఇప్పటి వరకు 450 గ్రామాలు కవర్ చేయడం జరిగిందన్నారు. హోర్డింగులు, కేబుల్ ప్రసారాలు ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు.

**- అనంతపురంలో 40 హోర్డింగులు ఏర్పాటు... హోర్డింగుల ద్వారా ప్రజల్లో అవగాహనకు కృషి**

పోలీస్ కాంప్లెక్స్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆర్టీసీ బస్టాండు, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, శ్రీకంఠం కూడళి, జెఎన్టీయు ఫస్ట్ స్టేజ్ , జెఎన్టీయు లోపల, జెఎన్టీయు అడ్మిన్ బిల్డింగ్, పాతవూరు ఫ్లవర్ మార్కెట్, ఆర్టీఓ ఆఫీస్, శారదానగర్ మిల్క్ డైరీ, రాప్తాడు జంక్షన్, ముసలమ్మకట్ట, తెలుగు తల్లి విగ్రహం కూడళి... ఇలా నగరంలోని 40 ప్రదేశాలలో హోర్డింగ్ లు ఏర్పాటు చేసి సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, దీనికోసం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచిస్తూ హోర్డింగులు నెలకొల్పారు.

**ట్రాఫిక్ పోలీస్ అంబ్రెల్లాస్ కు స్టిక్కర్లు అతికించి అవగాహన....**

అనంతపురం నగరంలో నిత్యం జన సమ్మర్ధం కల్గిన కూడళ్లలో ఉంటున్న ట్రాఫిక్ పోలీస్ అంబ్రెల్లాస్ కు సైబర్ మోసాలపై అవగాహన చేస్తూ తయారు చేయించిన స్టిక్కర్లు అతికించి ప్రజల్ని అప్రమత్తం చేయడానికి నడుం బిగించారు. అనంతపురంలోని క్లాక్ టవర్ ఆపోజిట్, సప్తగిరి సర్కిల్ , నందిని హోటల్ ఆపోజిట్, ఆఫీసర్స్ క్లబ్ ఆపోజిట్, జడ్పీ ఆఫీస్, తెలుగు తల్లి కూడళి, విద్యుత్ నగర్ సర్కిల్, కలెక్టర్ ఆఫీస్, పాతవూరు ఫ్రూట్స్ మార్కెట్, ఎన్టీఆర్ మార్గ్, గుత్తి రోడ్డు, ఎన్టీఆర్ సర్కిల్, రాంనగర్ బ్రిడ్జి, రుద్రంపేట, బళ్లారి బైపాస్, కళ్యాణదుర్గం బైపాస్, ఆర్ట్స్ కళాశాల, సూర్యనగర్ సర్కిల్, శ్రీకంఠం సర్కిల్, తదితర ప్రాంతాలలో పోలీసులు సదరు స్టిక్కర్లు అతికించారు. కేబుల్ ప్రసారాలలో సైబర్ మోసాలపై అవగాహన చేసేందుకు రూపొందించిన జిల్లా ఎస్పీ జగదీష్ వీడియో ద్వారా సందేశం.. జిల్లాలో గత కొన్ని సంవత్సరాల నుండి సాధారణ దొంగతనాల కంటే సైబర్ నేరాలు అధికంగా చోటు చేసుకుంటున్నాయి. సైబర్ నేరగాళు కొత్త కొత్త నేరమయ పద్ధతుల్లో ప్రజలను మోసగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల్ని అప్రమత్తం చేసేందుకు అనంతపురం జిల్లా పోలీసు కొన్ని సలహాలు సూచనలు చేస్తున్నారు. ప్రజలందరూ కూడా దీన్ని పాటించి ఆఫ్లైన్లో ఎలా అయితే జాగ్రత్తగా ఉంటామో ఆన్లైన్లో కూడా అంతకంటే అధికంగా జాగ్రత్తలు తీసుకోవాలి. డిజిటల్ అరెస్టుకు సంబంధించి పోలీస్ అధికారులు లేదా ఇతర ఏ డిపార్ట్మెంట్ అధికారులు అయినా గాని వీడియో కాల్ ద్వారా వాట్సాప్ కావచ్చు స్కైప్ కావచ్చు వివిధ వీడియో కాల్స్ మాధ్యమాలు ఉండొచ్చు సైబర్ డిజిటల్ అరెస్ట్ చేస్తున్నామని బెదిరించినప్పుడు భయపడాల్సిన అవసరం లేదు. దగ్గరున్న పోలీస్ స్టేషన్లో సంప్రదించండి. డిజిటల్ అరెస్ట్ అనేది ఏ చట్టంలో కూడా లేదని తెలుసుకోవాలి. స్టాక్ మార్కెట్లో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయి మా యాప్ ద్వారా ఇన్వెస్ట్మెంట్ చేసినట్లయితే మాకు ముందే ఏ స్టాక్ లో ఎంత ఎక్కువ రిటర్న్ వస్తాయని మాకు ముందే తెలుస్తుందని చెప్పి సామాజిక మాధ్యమాల ద్వారా వల వేసే దానికి ప్లాన్ వేస్తారు. వర్క్ ఫ్రం హోం లేదా పార్ట్ టైం జాబ్ ద్వారా వచ్చే ప్రకటనలను నమ్మవద్దండి. మీరు సైబర్ మోసగాళ్ళ బారిన పడ్డార వెంటనే మౌనం వీడి సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సైబర్ క్రైమ్ పోర్టల్ www.cybercrime.gov.in ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ గారు సార్ వీడియోలో విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సి.ఐ లు షేక్ జాకీర్, కనుమూరి సాయినాథ్, శ్రీకాంత్ యాదవ్, రఘుప్రసాద్, విద్యార్థులు, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం పటిష్ట బందోబస్తు :: సీఐ భీమా నాయక్



**కనిగిరి ఫిబ్రవరి 22 :**ప్రకాశం జిల్లాలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం, పర్యాటక క్షేత్రం కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలం భైరవకోన క్షేత్రంలో మహాశివరాత్రి ఉత్సవాలు ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సుదీర్ఘ దూర ప్రాంతాల నుండి భక్తులు భారీగా భైరవకోన కు వస్తుంటారు. భైరవకోనలో జరుగుతున్న మహాశివరాత్రి ఏర్పాట్లను పామూరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ భీమా నాయక్ పరిశీలించారు. వసతులు, వాహనాల పార్కింగ్, తదితర అంశాలపై ఆలయం అధికారులతో సీఐ చర్చించారు. శివరాత్రి ఉత్సవాలకు భైరవకోనలో పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ భీమా నాయక్ తెలిపారు. సమన్వయంతో పనిచేసి ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తున్నామని సీఐ భీమా నాయక్ తెలిపారు.

## రాగి చెట్టు కి వేపచెట్టు కి జరిగిన పెళ్లి కి హాజరైన మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులు





**తూర్పుగోదావరి జిల్లా ఫిబ్రవరి 22:** అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలంలోని బలభద్రపురం గ్రామంలో మల్లిడి నారాయణ రెడ్డి మరియు శ్రీమతి రామలక్ష్మి దంపతులచే శ్రీ లక్ష్మి నారాయణ కళ్యాణ మహోత్సవం జరిగింది.
ఈ ప్రత్యేకమైన సందర్భంలో రావిచెట్టు (శ్రీ లక్ష్మి నారాయణ) మరియు వేప చెట్టు (లక్ష్మి దేవి) లకు కళ్యాణం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొన్నారు. వీరితో పాటు మండల కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి(బుజ్జి), వైసిపి మాజీ గ్రామ అధ్యక్షులు నల్లమిల్లి వెంకటరెడ్డి, నల్లమిల్లి వెంకటరెడ్డి(బుల్లిరాజు), లాజర్ బాబు, గొర్రిపూడి శ్రీను, నల్లమిల్లి వెంకటకృష్ణారెడ్డి( పూసరెడ్డి), కోనాల రామకృష్ణారెడ్డి, నల్లమిల్లి రత్నారెడ్డి, బేరా సతీష్, దోకుబుర్ర సత్యానందం అండ్ సర్కిల్, ద్వారంపూడి చైతన్య బుల్లి స్వామిరెడ్డి, కోనాల సత్యనారాయణ రెడ్డి తదితరులు వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మాజీ ఎమ్మెల్యే సత్తి



**తూర్పుగోదావరి జిల్లా ఫిబ్రవరి 22:** అనపర్తి మండలం ఇందిరానగర్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో ఇళ్ళు కాలి వడిశల సింహాచలం నిరాశ్రయులయ్యారు. వారిని అనపర్తి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి పరామర్శించి వైయస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు సమకూర్చిన ఆర్థిక మొత్తాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. వడిశల సింహాచలం కి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అందచేశారు.

## .శ్రీ కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలపై పుస్తకాన్ని ఆవిష్కరించిన టిటిడి జేఈవో



**తిరుపతి ఫిబ్రవరి 22:** శ్రీ కపిలేశ్వర స్వామి వారి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో డా. ఆకెళ్ల విభీషణ శర్మ రచించిన శ్రీ కపిలేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అనే పుస్తకాన్ని శనివారం టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం ఆవిష్కరించారు. టిటిడి పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో బ్రహ్మోత్సవాలలోని వాహన సేవల విశిష్టతను వివరించారు. వాహన సేవలతోపాటు ఆలయంలో జరిగే వివిధ బ్రహ్మోత్సవ విశేష పూజలను అందులో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో సీఈ సత్యనారాయణ, డిపిపి కార్యదర్శి శ్రీరామ్ రఘునాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి చంద్రబాబు అండ.

నడవలేని వృద్ధురాలు మహమ్మదాబి కి ఇంటికి స్వయంగా వెళ్లి ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా లక్ష రూపాయల చెక్ ను అందజేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.





**పుట్టపర్తి ఫిబ్రవరి 22:** నిరుపేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటి పెద్ద దిక్కుగా ఉంటారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మున్సిపల్ పరిధిలోని జానకీ కళ్యాణ మండపం వెనుకవైపు ఉన్న ఉప్పు కాజా హుస్సేన్ సతీమణి మహమ్మదాబి అనారోగ్యంతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉన్న వృద్ధురాలి ఇంటికి శనివారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి స్వయంగా వెళ్ళారు. ప్రభుత్వం ఆరోగ్యశ్రీ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లక్ష రూపాయల చెక్కును ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్స పొందిన నిరుపేదలకు ఆసుపత్రిలో అయినా ఖర్చులను ప్రభుత్వం కొంత ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆ కుటుంబాలకు కొంత ఆర్థిక సహాయాన్ని అందిస్తోందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అండగా ఉంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు అబ్దుల్ హుస్సేన్ పుట్టపర్తి టిడిపి నాయకులు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయానికి విరాళం అందజేసిన బిజెపి నాయకుడు డోలా రాజారెడ్డి.



**ధర్మవరం ఫిబ్రవరి 22:** పట్టణములోని రేగాటి పల్లి రోడ్డు వద్దగల కాలభైరవ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు ఈనెల 23వ తేదీ 24వ తేదీ 2 రోజులపాటు భక్తాదులు, దాతల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా బిజెపి నాయకుడు డోల రాజారెడ్డి తన వద్దకు వచ్చిన కాలభైరవ స్వామి ఆలయ కమిటీ వారికి తనవంతుగా రూ.5,016 లను విరాళంగా అందజేశారు. ఇప్పటికే డోలా రాజారెడ్డి ఆలయము, మాలాధారణ వేసిన స్వాములకు, పేద కుటుంబాలకు, మృతి చెందిన కుటుంబాలకు తన వంతుగా ఆర్థిక సహాయాలను అందిస్తూ పట్టణ ప్రజల హృదయాలలో చోటు చేసుకున్నారు. డోలా రాజారెడ్డి అనంతరం కాలభైరవ కమిటీ వారు డోలా రాజారెడ్డి కు కృతజ్ఞతలను తెలియజేశారు.

## విద్యార్థులు కంటి జాగ్రత్త జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి



**ధర్మవరం ఫిబ్రవరి 22:** విద్యార్థులు అందరూ కంటిపట్ల జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సెల్వియా సాల్మాన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని కొత్తపేట పరిధిలోని ఆదర్శ పాఠశాల యందు విద్యార్థులకు ధర్మవరం ప్రభుత్వ నేత్ర వైద్యులు ఉరుకుందప్ప వైద్య చికిత్సలను అందించారు ఇందులో భాగంగా కంటి లోపం ఉన్నవారు అందరికీ కంటి అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం కంటి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి విద్యార్థులకు వివరించడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల చదువుకు కంటి భాగం ఎంతో ముఖ్యమని, ఆ కంటి చూపు సరిగా లేకున్నప్పుడు కంటి డాక్టర్ వద్ద వైద్య చికిత్సలు అందించుకోవడం ఉత్తమమైన పని అని వారు తెలిపారు. అందుకే ప్రభుత్వం ఉచితంగా కంటి వైద్య చికిత్సలను విద్యార్థులకు అందజేస్తూ, కంటి లోపం ఉన్నవారికి ఉచితంగా అద్దాలను పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, పాఠశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ, సచివాలయ ఆరోగ్య కార్యకర్త మెహతాజ్, సి ఓ. మారుతి కుమార్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీట్‌రూట్ అతిగా తింటే అంతే సంగతి!



బీట్‌రూట్ ఆరోగ్యానికి మంచిది. అందుకే చాలా మంది దీనిని జ్యూస్ గా లేదా సలాడ్లలో కలిపి తీసుకుంటారు. కానీ, బీట్‌రూట్‌ను అతిగా తినడం వల్ల చాలా రకాల అనారోగ్య సమస్యలు వస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.. కొంతమందికి బీట్‌రూట్ విషంలా పనిచేస్తుందని అంటున్నారు.. ఎక్కువగా బీట్‌రూట్ తినటం వల్ల శరీరంలోని ఈ అవయవం దెబ్బతినే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అవును, మీరు చదువుతుంది నిజమే. బీట్‌రూట్ జ్యూస్ ఎక్కువగా తాగడం వల్ల కలిగే దుష్ప్రభావాలు మీరు తప్పక తెలుసుకోవాల్సి ఉంది. అధ్యయనాల ప్రకారం, బీట్‌రూట్‌లో ఆక్సలేట్ పుష్కలంగా ఉంటుంది. ఇది కిడ్నీలో రాళ్ల ఏర్పడేందుకు దోహదం చేస్తుంది. ఇది మూత్ర ఆక్సలేట్ విసర్జనను పెంచుతుంది. కాల్షియం ఆక్సలేట్ రాళ్ల అభివృద్ధికి దారితీస్తుంది. అందుకే బీట్‌రూట్ జ్యూస్‌ను మితంగా తాగాలని సూచిస్తున్నారు. అలాగే కిడ్నీలో రాళ్లు ఉంటే బీట్‌రూట్ జ్యూస్‌లకు పూర్తిగా దూరంగా ఉండాలని చెబుతున్నారు. అనాఫిలాక్సిస్ అనేది ఒక అలెర్జీ కారకానికి తీవ్రమైన అలెర్జీ ప్రతిచర్య. దీని వలన శరీరం తీవ్ర సున్నితత్వం చెందుతుంది. బీట్‌రూట్‌ను అధికంగా తీసుకోవడం వల్ల, అలెర్జీకి దారితీస్తుంది. దాని ఫలితంగా గొంతు బిగుతుగా మారటం, బ్రోంకోస్పాస్మ్ ఏర్పడవచ్చు. బీట్‌రూట్ లేదా ఎరుపు రంగు కలిగిన ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల బీటూరియా లక్షణాలను అభివృద్ధి చేస్తుంది. బీట్‌రూట్ జ్యూస్ ఎక్కువగా తీసుకోవడం వల్ల మూత్రం లేదా మలం ఎర్రగా మారడాన్ని బీటూరియా అంటారు. బీట్‌రూట్‌లో నైట్రేట్‌లు ఉంటాయి. వీటిని ఎక్కువగా తీసుకుంటే పొత్తికడుపులో తిమ్మిర్లు వస్తాయి. అలాగే, మహిళలకు గర్భధారణ సమయంలో బీట్‌రూట్ జ్యూస్ అంత సురక్షితం కాదని అంటున్నారు. ఇందులో ఎక్కువ నైట్రేట్ తీసుకునే గర్భిణీ స్త్రీలకు శక్తి లోపించడం, తలనొప్పి, కళ్లు తిరగడం, కళ్లు, నోరు, పెదవులు, చేతులు, కాళ్ల చుట్టూ నీలి-బూడిద చర్మం ఏర్పడే అవకాశం ఉంటుంది.

# రోజంతా ఏసీలోనే ఉంటున్నారా..



గత కొన్ని రోజులుగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు వాతావరణాన్ని ఒక్కసారిగా మార్చేశాయి. ఈ కారణంగా ఎయిర్ కండిషనర్ల వాడకం చాలా పెరిగింది. ఇప్పటికే ఏసీల వాడకం అలవాటు ఉన్నవారు ఇవి లేకుండా ఒక్క క్షణం ఉండలేని పరిస్థితి. ఇంట్లో ఉన్నా కారులో ప్రయాణించినా కొందరికీ ఏసీ కచ్చితంగా ఉండాల్సిందే. ఇక అప్పుడే పుట్టిన పిల్లలు కూడా ఏసీ వాతావరణానికి అలవాటు పడితే ఆ తరవాత అది లేకుండా ఉండలేరు. ఇలా ప్రతి ఒకప్పుడు ఉన్నత వర్గాలు మాత్రమే దీనిని వాడేవారు. ఇప్పుడు ప్రతి ఒక్కరి ఇంట్లో కూలర్ల కన్నా ఏసీలే దర్శనమిస్తున్నాయి. అయితే, ఎంత ఎండాకాలమైనా ఏసీలను లిమిట్ వరకే వాడాలంటున్నారు నిపుణులు. లేదంటే వీటి కారణంగా తీవ్రమైన అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదముందని అంటున్నారు. ఏసీ గాలిని నిరంతరం పీల్చడం మీ ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమని కొన్ని సర్వేల్లో వెల్లడైంది. ఇవి తీవ్రమైన ప్రాణాంతక వ్యాధుల బారిన పడేలా చేస్తాయంటున్నారు. ఏసీని మితంగా వాడితేనే మంచిదని హెచ్చరిస్తున్నారు. వీటి కారణంగా ఈ వ్యాధులు రాకుండా చూసుకోవాలంటున్నారు. ఏసీ ఆన్ చేసినప్పుడు గదిలోని తలుపులు, కిటికీలతో పాటు మిగిలిన అన్ని ఓపెనింగ్‌లను పూర్తిగా మూసివేయాలి. ఏసీ మెరుగ్గా పనిచేయడానికి, మీ గది వేగంగా చల్లబడటానికి, ఫిల్టర్‌లను తరచూ శుభ్రం చేయాలి. గది తగినంతగా చల్లబడటం లేదని మీరు భావిస్తే, వెంటనే ఫిల్టర్లను శుభ్రం చేయాలి. ఫ్యాన్‌ని కూడా లోస్పీడ్ లో ఉంచడం మంచిది. కూలింగ్ గది మొత్తం త్వరగా విస్తరించడానికి ఇది సాయంపడుతుంది. ఏసీ గది చల్లగా ఉండటానికి లైట్లను ఆఫ్ చేయాలి. ఎగ్జాస్ట్ ఫ్యాన్ వంటివి ఉన్నా వెంటనే వాటిని కూడా ఆఫ్ చేయాలి. పెద్ద గదిలో తక్కువ సామర్థ్యం ఉన్న ఏసీలను ఉంచితే కూడా కూలింగ్ అంత మెరుగ్గా ఉండదు. ఎయిర్ కండిషనర్ వాడటం వల్ల మీ ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా మీ చర్మం కూడా దెబ్బతింటుంది. కాబట్టి, మీ ఇంటిని చల్లగా ఉంచుకోవడానికి ఏసీ కి బదులుగా సహజ పద్ధతులను ఉపయోగించాలి. ఏసీ వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి తెలుసుకుంటే వెంటనే మీరు దీని వాడకాన్ని తగ్గించేస్తారు. ఏసీ కారణంగా, ఆస్తమా వంటి తీవ్రమైన ప్రాణాంతక వ్యాధి వచ్చే అవకాశం చాలా వరకు పెరుగుతుంది. మీరు ఆస్తమా బాధితులైతే ఎక్కువసేపు ఏసీలో ఉండకుండా ఉండాలి. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఎక్కువసేపు ఏసీలో కూర్చోవడం వల్ల కూడా డీహైడ్రేషన్ వస్తుంది. వేసవిలో ఈ సమస్య నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోవడం చాలా ముఖ్యం.

## వేడి నీళ్ళతో నిమ్మకాయ, పసుపు డ్రింక్.. అదరగొట్టే లాభాలు..!



చాలా మంది తమ రోజును టీ, కాఫీ వంటి పానీయాలతో ప్రారంభిస్తారు. అయితే ఇవి కొంతకాలానికి జీవక్రియపై ప్రతికూల ప్రభావాన్ని చూపవచ్చు. నిమ్మకాయ పసుపు నీరు సహజమైన ఉపాయంగా జీవక్రియను బలపరచడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే పోషకాలు శరీరాన్ని శక్తివంతంగా, ఆరోగ్యంగా ఉంచేందుకు ఉపయోగపడతాయి. నిమ్మకాయ, పసుపు రెండూ సహజమైన నిర్విషీకరణ లక్షణాలతో నిండిపోతాయి. నిమ్మరసం మూత్రవిసర్జన చర్యను ప్రేరేపించి, శరీరంలోని టాక్సిన్స్‌ను తొలగించడంలో సహాయపడుతుంది. ఇక పసుపులోని కర్కుమిన్ కాలేయాన్ని డిటాక్స్ చేయడంలో అద్భుతంగా పనిచేస్తుంది. శరీరంలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడానికి ఈ పానీయం చాలా సహాయపడుతుంది. నిమ్మకాయలో విటమిన్ జ అధికంగా ఉంటుంది. ఇది శరీర రోగనిరోధక వ్యవస్థను బలపరచడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. తెల్ల రక్త కణాల ఉత్పత్తిని పెంచడం ద్వారా శరీరాన్ని వైరస్‌లు, బాక్టీరియాల నుంచి రక్షిస్తుంది. పసుపులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కూడా వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. జీర్ణ వ్యవస్థ: నిమ్మకాయ పైత్యరసం ఉత్పత్తిని పెంచి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. దీని సహజ ఆమ్లత్వం కడుపు జూం స్థాయిని సమతుల్యం చేస్తుంది. పసుపులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలు పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరిచి, కడుపులో ఏర్పడే అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. చర్మ ఆరోగ్యం: నిమ్మకాయలోని విటమిన్ జ కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఇది చర్మాన్ని సాగేలా ఉంచి ముడతలను నివారిస్తుంది. పసుపు దాని యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలతో మొటిమలు, చర్మ చికాకులను తగ్గిస్తుంది. ఈ డ్రింక్‌ను రోజువారీ తీసుకోవడం వల్ల చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. మెదడు ఆరోగ్యం: ఈ పానీయంలో విటమిన్ దీ6, ఐరన్, మాంగనీస్ తక్కువ మొత్తంలో ఉంటాయి.

# ఖర్జూరం గింజలతో కాఫీ.. ఖతర్నాక్ బెనిఫిట్స్!



ఖర్జూరం శక్తిని తక్కువగా అంచనా వేసి పొరపాటు చేయకండి. ఎందుకంటే..ఈ ఆహారం అనేక పోషకాలకు నిలయం. రక్తహీనతతో బాధపడుతున్న వారికి ఇదోక వరంలా పనిచేస్తుంది. మెదడు శక్తి పెరుగుతుంది. గర్భిణీలకు ప్రసవవేధనను తగ్గిస్తుంది. ఇది ఆరోగ్యకరమైన స్వీటెనర్, దీనిని చక్కెరకు బదులుగా తీసుకోవచ్చు. ఖర్జూరాలతో పాటు, ఖర్జూర విత్తనాలు కూడా ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని ఆయుర్వేద ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. కానీ మనలో చాలామందికి దీని గురించి తెలియదు. కాబట్టి ఖర్జూరం తిన్న తర్వాత దాని విత్తనాలను పారవేస్తారు. ఖర్జూరం కంటే దాని విత్తనాలు రెట్టింపు లాభాలను అందిస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఖర్జూరం విత్తనాలు గుండెకు ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. ఖర్జూర గింజలు సిరల్లో పేరుకుపోయే కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. ఇది హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. గుండెపోటు, గుండె వైఫల్యం, అరిథ్మియా మొదలైన వాటిని నివారిస్తుంది. ఇది శరీరానికి చాలా ప్రమాదకరమైన ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఖర్జూర గింజల్లో ఒలీక్ ఆమ్లం, ఫైబర్, పాలీఫెనాల్స్ ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఇవి అవసరం. ఖర్జూర గింజల్లో పొటాషియం, మెగ్నీషియం, భాస్వరం ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఖర్జూర గింజలు తినడం వల్ల బరువు తగ్గుతారు. ఇందులో ఉండే ఫైబర్ కంటెంట్ వల్ల, కడుపు ఎక్కువసేపు నిండుగా ఉండి, ఆకలి తగ్గుతుంది. ఖర్జూర గింజలు కాల్షియం, భాస్వరంకు మంచి మూలం. ఇవి ఎముకలను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. మూత్రపిండాలకు కూడా మేలు చేస్తాయి. ఎందుకంటే అవి శరీరం నుండి విషాన్ని బయటకు పంపడంలో సహాయపడతాయి. జిమ్ వ్యాయామాలు చేసే వారు ఖచ్చితంగా ఈ ఖర్జూర విత్తనాలను తినాలి. ఇవి పనితీరును మెరుగుపరుస్తాయి. కండరాలలో వాపును తగ్గిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి నుండి హానిని నివారిస్తాయి. ఖర్జూర విత్తనాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. దీంతో కడుపు సులభంగా శుభ్రం అవుతుంది. జీర్ణక్రియ బాగుంటుంది. బరువు కూడా తగ్గుతారు.

# చనుపాలు అమృతం కాదు.. అంతకంటే ఎక్కువ..



తల్లి పాలు బిడ్డకు అమృతం లాంటివంటారు. అందులోనూ తల్లి ప్రసవించిన వెంటనే బిడ్డకు పట్టే పాలలో ఉండే ప్రయోజనాలు వెలకట్టలేనివి. ఇందులో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇది బలవర్ధకమైన ఆహారం. మెదడు, రోగనిరోధక శక్తి, జీర్ణ వ్యవస్థల పెరుగుదలలో తల్లి పాలు ఎంతోగానో సహకరిస్తుంది. పిల్లలకు తొలి పోషణ, రక్షణ ఇచ్చేది తల్లి పాలే. బిడ్డ సంపూర్ణ ఆరోగ్యం కోసం తల్లి పాలు ఇవ్వడం మంచిదంటున్నారు ఆరోగ్య నిపుణులు. తల్లిపాల ప్రాధాన్యతను తెలిపేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతి ఏటా త్లిపాల వారోత్సవాలు జరుపుతోంది. దీనిపై అవగాహన కల్పించేలా ప్రతి సంవత్సరం కొత్త నినాదంతో ఈ వారోత్సవాలను జరుపుతూ వస్తోంది. ఈ ఏడాది క్లోజింగ్ ది గ్యాప్ బ్రెస్ట్ ఫీడింగ్ సపోర్ట్ ఫర్ ఆల్ అనే నినాదంతో ముందుకొచ్చింది. బిడ్డ పుట్టిన తర్వాత తొలిసారి తల్లి నుంచే వచ్చే పాలని ముర్రుపాలు అంటారు. ఇవి తల్లి బిడ్డ ఎదుగుదలకు ఎంతగానో ఉయోగపడతాయి. బిడ్డ పుట్టిన గంటలోపు శిశువుకు అందే ఈ పాలు జీవితాంతం వారు ఆరోగ్యంగా ఉండటంలో కీలక పాత్ర పోషిస్తాయి. వ్యాధుల్ని సమర్థవంతంగా ఎదుర్కొనే యాంటీ బాడీలు, పోషకాలు తల్లిపాలలో ఉంటాయి. పాలివ్వడం బిడ్డ ఆరోగ్యానికి మాత్రమే కాదు.. తల్లికి కూడా ఎంతో మంచిది అంటున్నారు వైద్యులు. సరైన పోషకాహారం.. నవజాత శిశువులకు తల్లి పాలు ప్రకృతి అందించే పరిపూర్ణ ఆహారం. ఇది శిశువు అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా ప్రోటీన్లు, కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, ఖనిజాలతో సహా పోషకాల సమతుల్యతను కలిగి ఉంటుంది. ఇది సులభంగా జీర్ణమవుతుంది. సరైన పెరుగుదల, అభివృద్ధికి అవసరమైన అన్ని పోషకాలను అందిస్తుంది.దరోగనిరోధక వ్యవస్థకు.. తల్లి పాలలో యాంటీబాడీస్, ఎంజైమ్‌లు, తెల్ల రక్త కణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శిశువు రోగనిరోధక శక్తిని బలపరుస్తాయి. జీవితంలోని క్లిష్టమైన ప్రారంభ దశల్లో చెవి ఇన్‌ఫెక్షన్‌లు, తామర, అలెర్జీలు, అనారోగ్యాలతో సహా అనేక రకాల ఇన్‌ఫెక్షన్‌లకు వ్యతిరేకంగా ఇది రక్షణ కవచంగా పనిచేస్తుంది. దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా.. స్థూలకాయం, మధుమేహం, కొన్ని రకాల క్యాన్సర్ వంటివి భవిష్యత్తులో దీర్ఘకాలిక వ్యాధులను ఎదుర్కొనే ప్రమాదాన్ని తల్లిపాలు తగ్గించాయి. తల్లి పాలలో ఉండే బయోయాక్టివ్ భాగాలు శిశువు జీవక్రియ, రోగనిరోధక వ్యవస్థను ప్రోగ్రామింగ్ చేయడానికి దోహదం చేస్తాయి. జీర్ణ ఆరోగ్యం.. తల్లి పాలలో ప్రీబయోటిక్స్, ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవి శిశువు జీర్ణవ్యవస్థలో ప్రయోజనకరమైన గట్ బ్యాక్టీరియా పెరుగుదలను ప్రోత్సహిస్తాయి. ఇది జీర్ణశయాంతర సమస్యలను నివారించడానికి, పోషకాల శోషణను మెరుగుపరుస్తుంది.




## భవనంలో ఒంటరిగా యువతి..
### హారర్ సినిమాను మించి సస్పెన్స్

ప్రస్తుతం హారర్, సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాలకు మంచి రెస్పాన్స్ వస్తుంది. భాషతో సంబంధం లేకుండా ఇలాంటి జానర్ చిత్రాలు చూసేందుకు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తి చూపిస్తున్నారు. అనుక్షణం థ్రిల్లర్ విజువల్స్.. ఊహించని ట్విస్టులు.. సస్పెన్స్ ఉండే చిత్రాలకు ఫాలోయింగ్ రోజు రోజుకీ పెరుగుతుంది. ఈ క్రమంలోనే అటు ఓటీటీల్లో ఇలాంటి సినిమాలకు ఆదరణ కనిపిస్తుంది. అందుకే ఇప్పుడు మిమ్మల్ని ఆశ్చర్యపరిచే అలాంటి ఓ సినిమా కథ గురించి తెలుసుకుందాం. ఈ సినిమా దక్షిణాది నుంచి అత్యుత్తమ చిత్రాలలో ఒకటి. ఒక యువతి ఒంటరిగా భవనంలో నగ్నంగా చిక్కుపోతుంది. ఆమె అక్కడి నుంచి బయటపడాలని ఎన్నో ప్రయత్నాలు చేస్తుంది. కానీ ఆమె ఎలా బయటపడుతుంది.. ? అదే ఆమె ముందున్న పెద్ద ప్రశ్న. అసలు ఆమె ఎవరు ? ఆ భవనంలోకి ఎలా వెళ్లింది.. ? ఊహించని పరిస్థితిలో ఎందుకు ఉండిపోయింది.. ? అనేది తెలియాలంటే ఈ సినిమాను చూడాల్సిందే. ఈ సౌత్ యాక్షన్ థ్రిల్లర్ సినిమా పేరు ఆడై. ఈ సినిమా స్త్రీ స్వాతంత్ర్యం తిరుగుబాటు ధోరణి, దానితో వచ్చే బాధ్యతలను తెలియజేస్తుంది. ఈ సినిమా కథ మొత్తం కామిని అనే అమ్మాయి చుట్టూ తిరుగుతుంది. ఆమె జీవితంలో ఎప్పుడూ భిన్నమైన మార్గాన్ని ఎంచుకుంటుంది. రాజీపడని, స్వార్థపరురాలైన అమ్మాయి. ఆమె తన తండ్రితో నివసిస్తుంది . చిన్న వయసులోనే తల్లి మరణిస్తుంది. కామిని ఒక టీవీ ఛానల్‌లో పనిచేస్తుంది. అక్కడ ఆమె సాహసోపేతమైన , సామాజిక సమస్యల ఆధారంగా కార్యక్రమాలను నిర్మిస్తుంది. ఆమె ప్రవర్తన, నిర్భయ స్వభావం చాలా మందిని బాధపెడుతుంది. స్నేహితులతో కలిసి రాత్రి పార్టీ చేసుకున్న తర్వాత, ఆమె ఉదయం భవనంలో ఒంటరిగా ఉంటుంది. ఆమె అక్కడికి ఎలా చేరుకుందో ఆమెకు ఏమీ గుర్తు ఉండదు. అనుక్షణం ఊహించని ట్విస్టులు.. థ్రిల్లింగ్ సస్పెన్స్ తో సాగే ఈ సినిమా ఇప్పుడు ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ అవుతుంది. ఇందులో అమలా పాల్ కథానాయికగా నటించింది. ఇందులో ఆమె పాత్రకు విమర్శలు ఎదుర్కొంది. కానీ తన నటనతో ప్రశంసలు సైతం అందుకుంది.



## ఆకట్టుకుంటున్న ఆటిట్యూడ్ స్టార్ ‘రెడ్డి మామ’ సాంగ్

ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ నటిస్తున్న కొత్త సినిమా ‘బరాబర్ ప్రేమిస్తా’. ఈ చిత్రానికి సంపత్ రుద్ర దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను కాకర్ల సత్యనారాయణ సమర్పణలో సిసి క్రియేషన్స్, ఎవిఆర్ మూవీ వండర్స్ బ్యానర్లపై గెడా చందు, గాయత్రి చిన్ని, ఎవిఆర్ నిర్మిస్తున్నారు. మిస్ ఇండియా ఫైనలిస్ట్ మేఘనా ముఖర్జీ హీరోయిన్ గా నటిస్తోంది. అర్జున్ మహీ (“ఇష్టంగా” ఫేమ్) ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఇది వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, టీజర్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో అంచనాల్ని పెంచేశాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ మాస్ బీట్ సాంగ్‌ను ప్రముఖ నిర్మాత దిల్ రాజు రిలీజ్ చేశారు. ‘రెడ్డి మామ’ అంటూ హుషారుగా సాగే ఈ పాటను సురేష్ గంగుల రచించారు. నకాష్ అజీజ్, సాహితి చాగంటి ఆలపించగా.. ఆర్ఆర్ ధృవణ్ మంచి ఊపున్న బీట్‌ను అందించారు. ఇన్ స్టంట్ చార్ట్ బస్టర్‌గా ఈ పాట ఉందని దిల్ రాజు మెచ్చుకున్నారు. చిత్రయూనిట్‌కు ఆయన ఆల్ ది బెస్ట్ తెలిపారు. త్వరలోనే రిలీజ్ కాబోతోన్న ఈ చిత్రానికి వైఆర్ శేఖర్ కెమెరామెన్‌గా, బొంతల నాగేశ్వర్ రెడ్డి ఎడిటర్‌గా పని చేశారు.

## అదిరిపోయే డ్యాన్స్ సాంగ్



విరాట్ కర్ణ హీరోగా అభిషేక్ నామా దర్శకత్వంలో కిషోర్ అన్నపురెడ్డి నిర్మాతగా ఎన్ఐకె స్టూడియోస్ ఇన్ అసోసియేషన్ విత్ అభిషేక్ పిక్చర్స్ పాన్ ఇండియా ఫిల్మ్ ‘నాగబంధం’. ఈ సినిమా భారీ సెట్‌లో హీరో విరాట్ కర్ణ, హీరోయిన్స్ నభా నటేష్, ఐశ్వర్యమీనన్‌పై గణేష్ ఆచార్య మాస్టర్ కొరియోగ్రఫీలో అదిరిపోయే డ్యాన్స్ సాంగ్ షూటింగ్ జరుగుతోంది. ప్యాషనేట్ ఫిల్మ్ మేకర్ అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ నానక్ రామ్ గూడ రామానాయుడు స్టూడియోలో జరుగుతోంది. హీరో విరాట్ కర్ణ, హీరోయిన్స్ నభా నష్, ఐశ్వర్య మీనన్‌పై ఓ గ్రాండ్ సాంగ్‌ని షూట్ చేస్తున్నారు. ఈ సాంగ్ కోసం ఓ భారీ సెట్ నిర్మించారు. మ్యూజిక్ డైరెక్టర్ అభే ఓ బ్లాక్ బస్టర్ నెంబర్‌ను కంపోజ్ చేశారు. కాలభైరవ, అనురాగ్ కులకర్ణి, మంగ్లీ ఆలపించిన ఈ సాంగ్‌కి కాసర్ల శ్యామ్ అద్భుతమైన లిరిక్స్‌ని రాశారు. కొరియోగ్రాఫర్ గణేశ్ ఆచార్య మాస్టర్ డ్యాన్స్ మూమెంట్స్ ఇందులో ప్రత్యేక ఆకర్షణగా ఉండబోతున్నాయి. నాగబంధం సినిమా 2025లో తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో ఏకకాలంలో పాన్ ఇండియా లెవెల్‌లో విడుదల కానుంది.



## లుక్స్‌తోనే భయపెట్టిన తమన్నా.. ఉత్కంఠంగా ‘ఓదెల 2’ టీజర్

‘ఓదెల రైల్వేస్టేషన్’ (2021)కి సీక్వెల్‌గా ‘ఓదెల 2’తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో తమన్నా ప్రధాన పాత్రలో నటించగా, హెబ్బా పటేల్, వశిష్ట కీలక పాత్రలు పోషిస్తున్నారు. తొలి భాగాన్ని తెరకెక్కించిన అశోక్ తేజయే రెండో భాగానికి కూడా దర్శకత్వం వహిస్తున్నారు. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్ వర్క్స్‌పై డి. మధు నిర్మిస్తున్న ఈ చిత్రంలో తమన్నా..నాగసాధు పాత్రలో నటిస్తోంది. తాజాగా ఈ సినిమా టీజర్ ని మహాకుంబమేళాలో విడుదల చేశారు మేకర్స్. నాగసాధు పాత్రలో తమన్నా నటన అదిరిపోయింది. ఉత్కంఠ రేకెత్తించే సీన్లలో టీజర్‌ని కట్ చేశారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పోస్టర్స్‌కి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ఇక ఇప్పుడు విడుదలైన టీజర్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచేసింది.



## ‘భైరవం’ థీమ్ సాంగ్ రిలీజ్

అద్భుతమైన ఫస్ట్ లుక్ పోస్టర్స్, చార్ట్ బస్టర్ ఫస్ట్ సింగిల్, టీజర్‌కి వచ్చిన ట్రెమండస్ రెస్పాన్స్‌తో ‘భైరవం’మూవీపై హ్యూజ్ బజ్ నెలకొంది అని మేకర్స్ తెలిపారు. విజరు కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ పై కెకె రాధామోహన్ నిర్మించారు. పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. శుక్రవారం మేకర్స్ ‘భైరవం’ థీమ్ సాంగ్‌ను విడుదల చేశారు. మహా శివరాత్రి శుభ సందర్భంగా విడుదలైన ఈ పాట ఆధ్యాత్మిక శక్తి, డైనమిక్ ఫోర్స్ బ్లెండ్‌తో అదిరిపోయింది. శ్రీచరణ్ పాకాల వండర్, భక్తి రెండింటి కలయికతో సాంగ్ రూపొందించారు. చైతన్య ప్రసాద్ రాసిన సాహిత్యం, శివుని దైవిక సారాన్ని అందంగా ప్రజెంట్ చేసి, లోతుగా ప్రతిధ్వనించే ఎమోషన్స్‌ని అందించింది. ఈ పాటకు శంకర్ మహదేవన్ అద్భుతమైన వోకల్స్ గొప్ప శక్తిని నింపింది. బెల్లంకొండ శ్రీనివాస్ అద్భుతమైన పెర్ఫార్మెన్స్ ఇస్సూ, ఫియర్, స్ట్రెంత్ రెండింటినీ కనబరిచారు. తన పాత్ర శివ తాండవం ప్రేరణ స్ఫూర్తితో మెస్మరైజ్ చేస్తోంది. ఆలయం ముందు చిత్రీకరించిన విజువల్స్ అద్భుతంగా ఉన్నాయి. మహా శివరాత్రి ఉత్సవాలు ఇప్పటికే ప్రారంభమవుతున్నందున, ఈ పాట ‘భైరవం’ పై అంచనాలను మరింత పెంచింది. సమ్మర్ స్పెషల్‌గా ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# సజ్జనార్ సార్... సారీ... ఇంకెప్పుడు చేయను

**హైదరాబాద్ :** నాని సారీ చెప్పాడు. ఇకపై అలాంటి పనులు చేయనంటూ ప్రామిస్ కూడా చేశాడు. అంతేకాదు తన ఫాలోవర్స్ తో పాటు, తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కు సైతం తనను క్షమించాలని వేడుకున్నాడు. అసలేం జరిగిందంటే..సీనియర్ ఐపీఎస్ అధికారి, తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తన ట్విట్టర్ ఖాతా ద్వారా బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న వారి భరతం పడుతున్న విషయం తెలిసిందే. తక్కువ కాలంలో డబ్బులు సంపాదించవచ్చని పలువురు సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్న నేపథ్యంలో, అమాయకులైన ప్రజలను అప్రమత్తం చేసేందుకు సజ్జనార్ పలు వీడియోలను పోస్ట్ చేస్తున్నారు. ఎందరో ఆన్లైన్ బెట్టింగ్ యాప్ ల దారుణాలకు బలైన ఘటనలు సైతం ఉన్నాయి. అటువంటి వారిని అప్రమత్తం చేసేందుకు సజ్జనార్ బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న వారిని పలుమార్లు హెచ్చరించారు. ఈ నేపథ్యంలోనే బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేస్తున్న ఇన్ఫ్లూయెన్సర్ల వీడియోలను పోస్ట్ చేస్తూ ఇటువంటి ప్రకటనల పట్ల తస్మాత్ జాగ్రత్త అంటూ సజ్జనార్ ప్రజలను చైతన్య పరుస్తున్నారు. తాజాగా వైజాగ్ కు చెందిన మత్స్యకారుడు నాని విడుదల చేసిన ఓ బెట్టింగ్ ప్రమోషన్ కు చెందిన వీడియోను ఆయన ఎక్స్ ఖాతా ద్వారా ట్వీట్ చేశారు.



ఇలాంటి మోసాల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దీనితో వైజాగ్ నానికి పలువురు బ్యాడ్ కామెంట్స్ చేయడంతో పాటు, ఇటువంటి వాటిని ప్రచారం చేసి యువతను దెబ్బతీయొద్దంటూ కోరారు.సజ్జనార్ లాంటి పోలీసు అధికారి వీడియో పోస్ట్ చేయడంతో నానిపై నెటిజన్ల నుండి విమర్శల వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో నాని ఓ వీడియోని విడుదల చేశాడు. బెట్టింగ్ యాప్ లను ప్రమోషన్ చేసి తాను తప్పు చేశానని నాని ఒప్పుకున్నాడు. తాను చదువుకోలేదని, ఉన్నత చదువులు చదివిన వారు కూడా ప్రమోట్ చేసే విధానం చూసి మోస పోయానన్నాడు. ఇలాంటి ప్రమోషన్స్ చేయడాన్ని తాను తప్పుగా భావిస్తున్నట్లు వీడియో విడుదల చేశాడు. ఇకనుండి బెట్టింగ్ యాప్ లను ప్రమోట్ చేయనని చెప్పుకొచ్చాడు.తనను ఫాలో అవుతున్న ఫాలోవర్స్ ను మోసం చేయడం తప్పుగా భావించానని, సరైన సమయంలో పోలీస్ అధికారి సజ్జనార్, తనను అప్రమత్తం చేశారని నాని అన్నాడు. ఎంతో మంది అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటున్న ఆన్లైన్ బెట్టింగ్ యాప్లను ఇక నుండి తాను ప్రమోట్ చేయనని ప్రకటించాడు. అంతేకాకుండా సోషల్ మీడియా ఫాలోవర్స్ కు సారీ చెబుతూ నాని ఆవేదనకు గురయ్యాడు. నాని విడుదల చేసిన వీడియోను సజ్జనార్ పోస్ట్ చేసి బెట్టింగ్ యాప్ ల ప్రమోషన్ చేయనంటూ ప్రకటించడంపై అభినందిస్తూ.. మిగిలిన సోషల్ మీడియా ఇన్ఫ్లూయెన్సర్లు మారకుంటే చట్ట ప్రకారం చర్యలు తప్పవని సజ్జనార్ హెచ్చరించారు. ఎందరో అమాయకులు బెట్టింగ్ యాప్ లకు బలవుతున్న పరిస్థితులలో, సజ్జనార్ స్పందిస్తూ.. యువతను చైతన్య పరచడంపై నెటిజన్స్ అభినందనలు తెలుపుతున్నారు.

## పాలించే రాష్ట్రాన్ని అవమానించుకుంటారా

**హైదరాబాద్ :** కాళేశ్వరం వల్ల రాష్ట్రంలో వ్యవసాయ విస్తరణ పెరిగిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్ లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.గత 15 నెలలుగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ నాయకులు మాట్లాడిందే మాట్లాడుతున్నారు. రాష్ట్రం దివాళ తీసిందని మాట్లాడే ఇలాంటి సీఎం ఎక్కడా లేరు. ఫిబ్రవరి 17న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలంగాణ స్టేట్ స్టాటిస్టకల్ అబ్‌స్ట్రాక్ట్ రిలీజ్ చేశారు. ఇందులో కొన్ని వాస్తవాలు చెప్పారు. ఇన్ని రోజులు సీఎం మాట్లాడిన అబద్దాలను తిప్పకొడుతూ ఈ అట్లాస్ లో వాస్తవాలు తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మీ సహచరుడు భట్టి విక్రమార్క విడుదల చేసిన అట్లాస్ చదువుకోండి' అంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు.'డిప్యూట సీఎం భట్ట విక్రమార్క విడుదల చేసిన అబ్ స్ట్రాక్ట్ లో 2014లో తలసరి ఆదాయంలో తెలంగాణ పదో స్థానంలో ఉండగా.. 2022-23 నాటికి నెంబర్ వన్ స్థానంలో ఉందని పేర్కొంది. 2014లో రాష్ట్ర తలసరి ఆదాయం 1,24,00 ఉండగా.. ఇప్పుడు రాష్ట్ర తలసరి ఆదాయం 3,56,00 ఉంది. దేశ జీడీపీలో 5.1 శాతం తెలంగాణ నుంచే వస్తోంది. 2014లో రాష్ట్ర జీస్‌డీపీ రూ.5లక్షల కోట్లు ఉండగా.. ప్రస్తుతం రూ.15లక్షల కోట్లకు పెరిగింది. కాళేశ్వరం ప్రాజెక్ట్, రైతుబంధు స్కీం వల్ల రైతులకు మేలు జరిగింది' అని రిపోర్టులో ఉందని కేటీఆర్ పేర్కొన్నారుకురుమ సోదరులు, యాదవ సోదరులకు గొర్రెల పంపిణీ స్కీం ప్రారంభించి దేశంలోనే గొర్రెల సంఖ్యలో ప్రథమ స్థానం సాధించాం. 2014 నుంచి 2023 వరకు విద్యుత్ సామర్థ్యం పెరిగింది. పదేళ్ల కింద ధాన్యం ఉత్పత్తి 68లక్షల టన్నులు ఉంటే ప్రస్తుతం







## హైదరాబాద్‌లో రోజు రోజుకీ కొత్త మోసాలు

**హైదరాబాద్ :** హైదరాబాద్ లో రోజు రోజుకీ కొత్త మోసాలు బయటపడుతున్నాయి. ఎవరూ అమాయకంగా కనిపిస్తారో వారిని ఇట్టే మోసం చేస్తారు. భాగ్యనగరంలో రకరకాల మోసాలు చూస్తుంటాం. ఆన్ లైన్ లో మోసాలు, ఫ్లిప్ కార్ట్, అమెజాన్ పేరు వాడుకుని చాలా రకాలుగా ప్రజలను మోసం చేస్తుంటారు. తాజాగా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్న వారిని మై ఫ్రూట్ బాక్స్ పేరుతో మోసం చేసిన ఘటన హైదరాబాద్, బోరబండలో చోటుచేసుకుందిమార్నింగ్ బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం లంచ్, రాత్రి డిన్నర్ కు వివిధ పండ్లను సప్లై చేస్తామని ఆన్ లైన్ లో ప్రమోషన్ కూడా చేయించారు. ఫ్రూట్ బౌల్ కు రూ.3000, మినీ ఫ్రూట్ బౌల్ కు రూ.1500 వరకు ఛార్జ్ చేస్తున్నారు. డబ్బులచెల్లించిన తర్వాత ఫ్రూట్ డెలివరీ చేయకుండా ముఖం చాటేస్తున్నారు. ఇప్పటికే ఇలా చాలా మంది మోసపోయారు.కాల్ చేస్తే లిఫ్ట్ చేయడం లేదన్న కస్టమర్స్ లబోదిబోమంటున్నారు. ఆఫీస్ కు వెళ్లి అడిగితే కేసు పెడుతున్నారని కస్టమర్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మై ఫ్రూట్ బాక్స్ వల్ల 1600 మందికి పైనే మోసపోయారని తెలుస్తోంది. మై ఫ్రూట్ బాక్స్ నడిపే వారిని కఠినంగా శిక్షించాలని కస్టమర్స్ అధికారులను వేడుకుంటున్నారు.బోరబండ, శ్రీనగర్ కాలనీలో ఓ కస్టమర్ మోసపోయాడు. ఫేస్ బుక్, ఇన్ స్టాగ్రామ్, యూట్యూబ్ లల్లో చూసి తాము ఆర్డర్ పెట్టామని వాపోయాడు. ఆర్డర్ పెట్టి వారం రోజులు అవుతుందని.. డబ్బులు చెల్లించే వరకు స్పందించారని.. చెల్లించాక వాళ్లు అందుబాటులో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్ స్టాగ్రామ్ చూసి రూ.3000 డబ్బులు పే చేశానని మరో బాధితుడు వాపోయాడు. ఆ తర్వాత డబ్బులే చెల్లించలేదని.. కనీసం అందుబాటులో లేరని బాధిత వ్యక్తి ఆవేదన వ్యక్తం చేశాడు. వారికి వందల సార్లు ఫోన్ చేశామని అయినప్పటికీ స్పందించలేదని వాపోయారు.

## లిఫ్ట్‌లో ఇరుక్కున్న చిన్నారి మృతి

**హైదరాబాద్ :** రెండున్నర గంటల రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించి ఆ బాలుడిని లిఫ్ట్ లో నుండి బయటకు తీశారు. కానీ మృతువు మాత్రం బాలుడిని వెంటాడి దరికి చేరింది. అభం శుభం తెలియని ఆ బాలుడు.. చికిత్స పొందుతూ శనివారం తుది శ్వాస విడిచాడు. ఈ ఘటన హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ శాంతినగర్ లో జరిగింది.హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ శాంతినగర్ లో ఆరేళ్ల బాలుడు లిఫ్ట్ లో ఇరుక్కున్న విషయం తెలిసిందే. ఆ బాలుడిని అగ్నిమాపక సిబ్బంది సుమారు రెండున్నర గంటలకు పైగా శ్రమించి, వైద్యశాలకు తరలించారు. అనంతరం వైద్యుల సలహా మేరకు కుటుంబ సభ్యులు నీలోఫర్ వైద్యశాలకు బాలుడిని తరలించి చికిత్స అందించారు.చికిత్స పొందుతున్న బాలుడు శనివారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఆక్సిజన్ అందక బాలుడి అవయవాలు దెబ్బతినడంతో ఆరోగ్యం మరింతగా క్షీణించి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. బాలుడు మృతి పై స్థానిక కార్పొరేటర్ ఖాసిం మాట్లాడుతూ.. బాలుడు లిఫ్ట్ లో చిక్కుకున్నట్లు సమాచారం అందుకున్న వెంటనే జీహెచ్ఎంసీ అధికారులను స్పాట్ కు పిలిపించామన్నారు. ఆ తర్వాత బాబును అతి కష్టం మీద బయటకు తీయడం జరిగిందన్నారు. అనంతరం వైద్యశాలకు తరలించగా, బాబును కాపాడే ప్రయత్నం చేశారని అయినప్పటికీ మృతి చెందడం, దురదృష్టకరమైన ఘటనగా కార్పొరేటర్ విచారం వ్యక్తం చేశారు. కాగా బాలుడు తన తాతతో కలిసి లిఫ్ట్ లో పైకి వస్తున్న క్రమంలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. బాలుడి మృతి పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మీ ఇంట్లో పిల్లలు ఉన్నారా.. అలాగే లిఫ్ట్ సౌకర్యం కూడా ఉందా? అయితే తస్మాత్ జాగ్రత్త అంటున్నారు అధికారులు. లిఫ్ట్ సౌకర్యం ఉన్న గృహాలలో చిన్నారుల కదలికలపై పెద్దల దృష్టి ఉండాల్సిన అవసరం ఉంది. చిన్నారులను లిఫ్ట్ లో తీసుకు వెళుతున్న క్రమంలో వారికి లిఫ్ట్ వైపుకు రాకూడదని సూచించాలి. అదే మాటలు అర్థం చేసుకొనే పిల్లలతో లిఫ్ట్ ఉపయోగించే విధానాన్ని వివరించాలి. ఇష్టారీతిన లిఫ్ట్ లో గల బటన్స్ ప్రెస్ చేయరాదని హెచ్చరించాలి. అంతేకాకుండా చిన్నారులు లిఫ్ట్ వైపు వెళ్లిన సమయంలో జరిగే అనర్థాల గురించి వారి మాటల్లోనే వివరించాలి.కొన్ని సార్లు లిఫ్ట్ లో ఉండి బయటకు వచ్చే తీరు తెలియక కూడా చిన్నారులు ఇబ్బంది పడతారు. అందుకు అర్థం చేసుకొనే వయస్సుకు చిన్నారులు వచ్చేంత వరకు వారిని లిఫ్ట్ వైపు పంపించరాదు. మనతో పాటు లిఫ్ట్ లో చిన్నారులు ఉన్నప్పుడు తప్పనిసరిగా ఒక చేతితో వారిని పట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేనియెడల లిఫ్ట్ లో ఏదైనా లోపం తలెత్తితే చిన్నారికి తీవ్ర గాయాలయ్యే అవకాశాలు ఉంటాయి.చాలా వరకు లిఫ్ట్ సౌకర్యం ఉన్న గృహాలలో పదే పదే చిన్నారుల ఆనందం కోసం లిఫ్ట్ లో రాకపోకలు సాగిస్తుంటాం. అలాంటి అలవాటుతో పెద్దల పర్యవేక్షణ లేని సమయంలో చిన్నారులు లిఫ్ట్ లోకి వెళ్లే ప్రమాదం పొంచి ఉంది. ఆటో మేటిక్ లిఫ్ట్ సౌకర్యం ఉన్న సమయంలో చిన్నారులు లిఫ్ట్ లో చిక్కుకున్నా అవి ఎక్కడో ఒక చోట ఆగిపోయే పరిస్థితి ఉంటుంది. కానీ ఆటోమేటిక్ లిఫ్ట్ లేని పరిస్థితుల్లో చిన్నారులపై ఓ కన్ను ఉంచాల్సిందే. శాంతినగర్ లో జరిగిన ఘటనలో ఆరేళ్ల బాలుడు మృతి చెందడం విషాదకరం. ముమ్ముందు ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండాలని అందరం కోరుకుందాం

## రంజాన్ మాసం సందర్భంగా
## అన్ని సౌకర్యాలు కల్పించాలి
**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ :** వచ్చే నెల 2 నుండి రంజాన్ మాసం ప్రారంభమవుతున్న దృశ్య జిల్లాలోని మసీదులు ఈద్గాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసం ఏర్పాట్లపై ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారులతో కలెక్టర్ శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ముస్లిములు సామూహిక నమాజ్ చేసే ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మసీదులో టెంట్ల ఏర్పాటు, తాగునీరు తదితర మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ సూచించారు. మసీదుల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, దోమల సమస్య రాకుండా ఫాగింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. పారిశుధ్య నిర్వహణకు ఒక నోడల్ అధికారిని నియమించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. రంజాన్ పర్వదినం నేపథ్యంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని, వీధిలైట్లు మరమ్మతులు ఉన్నచోట కొత్తవి అమర్చాలని మున్సిపల్ కమిషనర్లకు కలెక్టర్ సూచించారు. ప్రార్థన ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు. నగరంలో రద్దీ ఎక్కువగా ఉండే చోట ఉన్న ప్రార్థనా మందిరాల వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని ఏసీపీకి సూచించారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి మాట్లాడుతూ అన్ని మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్యం నిర్వహణకు జవాన్లను నియమిస్తామని తెలిపారు. రంజాన్ మాసంలో తాత్కాలిక స్టాళ్లు, దుకాణాలు ఏర్పాటు చేస్తే మున్సిపల్ అనుమతి తీసుకోవాలని కోరారు. తద్వారా అక్కడ సౌకర్యాలు కల్పించేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్, మున్సిపల్, ట్రాఫిక్, పోలీస్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com